నేటి నిజం

తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com2 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ గురువారం 11-4-2024 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93· Postal No. HQ/SD/258/2024-2026 సంపుటి :30 సంచిక:190 పేజీలు:6 వెల: రూ.1/-

నమ్మలేని నిజాలు

రూపం మారింది
సవ్యతలేని మార్గం
రాజు లేడంతే.

ప్రజా దీవెన
ఆస్తుల రక్షణకు
భస్మాసురులు.

దొంగ ఓదార్పు
పులిచెంతన జింక
లౌకిక లోకం

తాట మార్పిడి
అందాలకు లక్షలు
విత్త విజ్ఞానం.

మౌనముద్రలు
యోగ జనతయోగ్యం
రుజకు బై బై

- రేడియమ్
సెల్: 9291527757

శ్రీనిజాయి

కింద చూస్తే ఏమున్నది
నీల్లే బంగారమాయె ?
మీద చూస్తె ఏమున్నది
నింగే అంగారమాయె ?.

ఇపుడే అయిపోలేదోయ్
ముందుంది ఎండ పండగ !
తాగేందుకు నీరు లేక
మనం బతకటం దండగ !

- కందుకూరి శ్రీరాములు
సెల్:9440119245

ముగిసిన రాజీవ్ రతన్ అంత్యక్రియలు

- నివాళులర్పించిన సిఎం రేవంత్
-అధికార లాంచనాలతో జూబ్లీ హిల్స్ మహా ప్రస్థానంలో
-బౌతిక కాయానికి అంత్యక్రియలు

హైదరాబాద్, ఏప్రిల్ 10:గుండె పోటుతో హఠాన్మరణం పొందిన సీనియర్ ఐపీఎస్ అధికారి రాజీవ్ రతన్ బౌతికకాయానికి అంత్యక్రియలు ముగిశాయి. జూబ్లీ హిల్స్‌లోని మహాప్రస్థానంలో ప్రభుత్వ అధికార లాంఛనాలతో ఆయన అంత్యక్రియలను నేడు నిర్వహించారు. అంతిమ సంస్కారాలకు సీఎం రేవంత్ రెడ్డి సహా పలువురు మంత్రులు హాజరై నివాళులు అర్పించారు. రాజీవ్ రతన్ కుటుంబసభ్యులను ముఖ్యమంత్రి ఓదార్చారు.

రాజీవ్ రతన్ గుండెపోటుతో మంగళవారం కన్నుమూశారు. రాజీవ్ రతన్ ప్రస్తుతం విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డీజీగా కొన సాగుతున్నారు. ఉదయం ఛాతినొప్పి రావడంతో కుటుంబ సభ్యులు ఏఐజీ హాస్పిటల్‌కు తరలించారు. చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందారు. 1991 ఐపీఎస్ బ్యాచ్‌కు చెందిన రాజీవ్ రతన్ సమర్థవంతమైన అధికారిగా పేరు తెచ్చుకున్నారు. ఇటీవల మేడిగడ్డ ప్రాజెక్టుపై ప్రభుత్వం నియమించిన విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్?మెంట్? విచారణకు ఆయనే సారధ్యం వహించారు. గతంలో ఆయన కరీంనగర్ ఎస్పీగా, ఫైర్ సర్వీసెస్ డీజీగా పని చేశారు. హైదరాబాద్ రీజియన్ ఐజీగా, పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఎండీగా వివిధ హోదాల్లో పని చేశారు. ఆయన ఆకస్మిక మరణం పోలీస్ శాఖనుగ్రాంతికి గురి చేసింది.

పులకించిన పుడమి తల్లి

ఆదిలాబాద్, ఏప్రిల్ 10: నిప్పుల కొలిమిలా మండుతున్న ఎండలతో అల్లాడుతున్న జనాలకు ఊరట లభించింది.

అల్పపీడన ద్రోణి ఆవర్తనం మహారాష్ట్రలో కేంద్రీకృతం కావడంతో మంగళవారం రాత్రి, బుధవారం వేకువజామున ఉరుములు మెరుపులతో ఆదిలాబాద్ జిల్లాలో వర్షాలు కురిశాయి. వేసవి తాపానికి ఉక్కిరి బిక్కిరి అవుతున్న జిల్లా ప్రజలు ఊరట చెందారు.

ఆదిలాబాద్, మంచిర్యాల సింగరేణి కోల్‌బెల్ట్, ఉట్నూరు ఏజెన్సీ ప్రాంతాల్లో వాతావర ణం ఒక్కసారిగా చల్లబడింది.

నిన్న మొన్నటి దాకా ఆదిలాబాద్ జిల్లాలో 44.2 డిగ్రీల పగటి ఉష్ణోగ్రతలు నమోదు కాగా, బుధవారం కురిసిన వర్షానికి ఒకేసారి ఏడు నుంచి ఎనిమిది డిగ్రీలు తగ్గి వాతావరణం చల్లబడింది.

ఆదిలాబాద్ రూరల్, నార్నూర్, గాదిగూడ మండలాల్లో మోస్తరు వర్షాలు కురిసాయి. మొక్కజొన్న, జొన్న పంటలు గాలివానతో నేలవాలాయి.

భువనగిరి లోక్ సభ స్థానంపై రేవంత్ సమీక్ష..

-ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఇంటిలో సమావేశం
-అక్కడికి వెళ్లిన సిఎం రేవంత్
-భువనగిరి నేతలతో సుదీర్ఘ చర్చలు
-అనుసరించాల్సిన వ్యూహంపై దిశ నిర్దేశం

హైదరాబాద్, ఏప్రిల్ 10:లోక్ సభ ఎన్నికలు దగ్గర పడుతుండడంతో తెలంగాణలో అధికార కాంగ్రెస్ పార్టీ ప్రచారానికి సిద్ధమవుతోంది. ఇందులో భాగంగా పలు పార్లమెంట్ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశమై చర్చిస్తున్నారు. తాజాగా భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గంపై సీఎం రేవంత్ నేడు సమీక్ష నిర్వహించారు. హైదరాబాద్ లో ఉంటున్న మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నివాసానికి సీఎం రేవంత్ రెడ్డి చేరుకున్నారు. ఈ నివాసంలో రాజ గోపాల్ తో పాటు భువనగిరి లోక్ సభ పరిధిలోని ముఖ్యనేతలు, కార్యకర్తలు హాజరయ్యారు..

వారితో రేవంత్ సుదీర్ఘంగా చర్చించారు.. అక్కడ గెలుపుకోసం అనుసరించాల్సిన వ్యూహాలపై అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు.. అనంతరం వారికి ఎన్నికల వ్యూహంపై దిశ నిర్దేశం చేశారు.

ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌ను పరామర్శించిన కేసీఆర్..

కరీంనగర్, ఏప్రిల్ 10:జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌ను బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పరామర్శించారు. ఇటీవల ఎమ్మెల్యే సంజయ్ తండ్రి న్యాయవాది హనుమంతరావు మరణించగా బుధవారం దశదినకర్మకు హాజరై హనుమంతరావు చిత్రపటం వద్ద శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా సంజయ్ కుటుంబ సభ్యులను ఓదార్చారు. కేసీఆర్ వెంట మాజీ మంత్రులు హరీశ్‌రావు, వేముల ప్రశాంత్ రెడ్డితో పాటు పలువురు నాయకులు ఉన్నారు.

వెన్నుపోటు రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్ డీకే అరుణ.. చల్లా వంశీచంద్ రెడ్డి

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 10:వెన్నుపోటు రాజకీయాలకు బీజేపీ నాయకురాలు డీకే అరుణ కేరాఫ్ అడ్రస్ అని కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి అన్నారు. డీకే అరుణ ఏ పార్టీలో ఉన్నా ఆ పార్టీకి వెన్నుపోటు పొడవడం ఆమె నైజం అని అన్నారు. ఇవాళ మధ్యాహ్నం మక్తల్ పట్టణంలోని ద్వారకా గార్డెన్ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన మక్తల్ మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశానికి స్థానిక ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ ఎంపీ ఏపీ జితేందర్ రెడ్డితో కలిసి పాల్గొని మాట్లాడారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో మక్తల్ అసెంబ్లీ స్థానంలో సొంత పార్టీ అభ్యర్థికి వెన్నుపోటు పొడిచి తన తమ్ముడు బీఆర్ఎస్ అభ్యర్థి చిట్టెం రామ్మోహన్ రెడ్డి గెలుపునకు మద్దతు ఇచ్చారని ఆయన ఆరోపించారు. అదేవిధంగా గద్వాలలో బీసీ ముద్దుబిడ్డ కాంగ్రెస్ అభ్యర్థి సరితమ్మ ఓటమిని జీర్ణించుకోలేక సొంత పార్టీ అభ్యర్థి వాల్మీకి బోయ శివారెడ్డికి వెన్నుపోటు పొడిచి తన అల్లుడు బిఆర్ఎస్ అభ్యర్థి కృష్ణ మోహన్ రెడ్డికి మద్దతు ఇచ్చారని అన్నారు.

అలాంటి వ్యక్తికి ఈ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. పార్లమెంటు ఎన్నికల్లో తనను తాను లోకల్ అభ్యర్థిగా ప్రకటించుకుంటున్న డీకే అరుణ పానగల్ జడ్పిటిసిగా పోటీ చేసిన సమయంలో ఆమె ఎక్కడి లోకల్ అని ప్రశ్నించారు. ఆనాడు గుర్తుకురాని లోకల్ ఈరోజు ఎలా గుర్తుకొస్తుందని ఆయన నిలదీశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై డీకే అరుణ చేసిన ఆరోపణలను ఆయన ఖండించారు. గద్వాల నియోజకవర్గంలో ఎవరిని అడిగినా డీకే అరుణను దొరసాని అంటారని తాను కూడా దొరసాని అంటానని ఆయన అన్నారు. పచ్చి రాక్షస రాజకీయాలు నడుపుతున్న డీకే అరుణకు ఈ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని, అందుకు కాంగ్రెస్ కార్యకర్తలు కష్టపడి పనిచేసి మక్తల్ నియోజకవర్గంలో భారీ మెజారిటీతో తనను ఎంపిగా గెలిపించాలని వంశీచంద్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పి చైర్పర్సన్ కే.వనజ ఆంజనేయులు గౌడ్, మాజీ జెడ్పిటిసి జి. లక్ష్మారెడ్డి, నాయకులు గడ్డంపల్లి హనుమంతు, బోయ రవికుమార్, బి.గణేష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

వరంగల్ జిల్లాలో రోడ్డు ప్రమాదం-ఇద్దరు మృతి..

వరంగల్, ఏప్రిల్ 10:వరంగల్ జిల్లాలో రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. వడ్డేపల్లి క్రాస్ రోడ్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు మృతి చెందారు. బుధవారం తెల్లవారుజామున ఈ ప్రమాదం చోటుచేసుకుంది. వివరాలలోకి వెళితే. కాజీపేట నుంచి హనుమకొండ వైపు బైక్ పై వస్తున్న ఇద్దరు వ్యక్తులు రెవెన్యూ కాలనీ నుండి వడ్డేపల్లి వైపు వెళుతున్న కారును ఢీకొని కింద పడిపోయారు. ఈ ప్రమాదంలో ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందగా మరో వ్యక్తి ఆస్పత్రికి తరలిస్తుండగా మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. కాజీపేటకు చెందిన సయ్యద్ వహీద్, అశ్రఫ్ గా గుర్తించారు. ఇద్దరూ కాజీపేట నుంచి హనుమకొండ వైపు వస్తుండగా రెవెన్యూ కాలనీ నుంచి వడ్డేపల్లి వైపు వెళ్తున్న కారును ఢీకొనీది. ఈ ఘటనపై సుబేదారి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రంజాన్ వేళ...రేపు నగరంలో ట్రాఫిక్ ఆంక్షలు..

హైదరాబాద్, ఏప్రిల్ 10:రేపు రంజాన్ పండుగ సందర్భంగా నగరంలో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. ఉదయం 8 నుంచి 11.30 గంటల వరకు మీరాలం ట్యాంక్ ఈద్గా, హాకీ గ్రౌండ్, మాసబ్‌ట్యాంక్ పరిసరాలలో ట్రాఫిక్ ఆంక్షలు ఉంటాయని నగర పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఆ సమయంలో వాహనదారులు ప్రత్యామ్నాయ రూట్లలో వెళ్లాలని సూచించారు.

మీరాలం ఈద్గా ప్రార్థనలకు వచ్చే వారి వాహనాలను పురానాపూల్, కామాటిపుర, కిషన్‌బాగ్, బహదూర్‌పురా ఎక్స్ రోడ్స్ నుంచి అనుమతిస్తారు. ఈ సమయంలో సాధారణ వాహనదారులను బహదూర్‌పురా ఎక్స్‌రోడ్స్ నుంచి ఈద్గా వైపు అనుమతి ఉండదు. ఈ వాహనాలను బహదూర్‌పురా క్రాస్ రోడ్డు వద్ద కిషన్‌బాగ్, కామాటిపుర వైపు మళ్లిస్తారు. ఇక్కడికి వచ్చే వాహనాలు జూ పార్కు వద్ద, మసీద్ అల్హా ఓ అక్బర్‌కు ఎదురుగా ఉన్న బహిరంగ స్థలంలో పార్కింగ్ చేయాలి.

శివరాంపల్లి, దానమ్మ హాట్స్ నుంచి ఈద్గా వైపు వచ్చే వాహనాలను దానమ్మ హాట్స్ చౌరస్తా నుంచి అనుమతిస్తారు. ఈ సమయంలో సాధారణ వాహనదారులకు ఈద్గా వైపు అనుమతి ఉండదు. ఈ వాహనాలను దానమ్మ ఎక్స్‌రోడ్స్ నుంచి శాస్త్రిపురం, ఎన్ఎస్ కుంట వైపు మళ్లిస్తున్నారు. ఈ వాహనాలకు మోడ్రన్ సామిల్ పార్కింగ్ పక్కన, ఇద్గా మైదాన్‌కు ఎదురుగా మెయిన్ రోడ్డుపై, మీరాలం ఫిల్టర్ బెడ్, మీరాలం ఫిల్టర్ బెడ్‌కు పక్కన ఉన్న ఖాళీ స్థలం, దానికి ఎదురుగా ఉన్న సుఫీ కార్స్, యాదవ్ పార్కింగ్(కార్లు) వద్ద పార్కింగ్ చేసుకోవాలి.

కాలాపత్తార్ వైపు నుంచి ఈద్గాకు వెళ్లే వాహనాలు.. కాలాపత్తార్ లా అండ్ ఆర్డర్ పోలీస్‌స్టేషన్ నుంచి వెళ్లాలి. సాధారణ వాహనాలు పీఎస్ వద్ద నుంచి మోచీ కాలనీ, బహదూర్‌పురా, శంషీర్‌గంజ్, ఎన్‌కే కుంట వైపు వెళ్లాలి. వాహనాలను బయ్యా పార్కింగ్, ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంపు వద్ద పార్కింగ్ చేయాలి.

ఉదయం 8 నుంచి 11.30 గంటల వరకు పురానాపూల్ నుంచి బహదూర్‌పురా వైపు వచ్చే ఆర్టీసీ బస్సులతో పాటు ఇతర భారీ వాహనాలను పురానాపూల్ దర్వాజ నుంచి జియాగూడ, సిటీ కాలేజ్ వైపు మళ్లిస్తారు.

శంషాబాద్, రాజేంద్రనగర్, మైలార్‌దేవ్‌పల్లి నుంచి బహదూర్‌పుర వైపు వెళ్లే భారీ వాహనాలను అరాంఘర్ చౌరస్తా వద్ద ఆయా రూట్లలో మళ్లిస్తారు.

హాకీగ్రౌండ్, మాసబ్ ట్యాంక్ వద్ద జరిగే ప్రార్థనలు మాసబ్‌ట్యాంక్ ఫ్లై ఓవర్ వరకు నిర్వహిస్తారు. ఈ నేపథ్యంలో ఫ్లై ఓవర్ కింద నుంచి వాహనాలను అనుమతించరు. మెహిదీపట్నం, లక్డీకాపూల్ వైపు నుంచి వచ్చే వాహనాలు ఫ్లై ఓవర్ పైనుంచి మాత్రమే వెళ్లాల్సి ఉంటుంది. ఇక్కడ ఉదయం 7 నుంచి 10 గంటల వరకు ఈ ఆంక్షలు అమలులో ఉంటాయి.

మెహిదీపట్నం నుంచి రోడ్డు నం.1 బంజారాహిల్స్‌కు వచ్చే వాహనాలను మాసబ్‌ట్యాంక్ మీదుగా అనుమతించరు. ఈ వాహనాలు ఫ్లై ఓవర్ మీదుగా అయోధ్య జంక్షన్, ఖైరతాబాద్, తాజ్‌కృష్ణ రూట్‌లో వెళ్లాలి.

లక్డీకాపూల్ నుంచి మాసబ్‌ట్యాంక్ మీదుగా 1/12 జంక్షన్ వైపు వెళ్లే వాహనాలను అయోధ్య జంక్షన్ వద్ద ఖైరతాబాద్ వైపు మళ్లిస్తారు.

బంజారాహిల్స్ రోడ్డు నం.12, పంజాగుట్ట నుంచి మాసబ్‌ట్యాంక్ వైపు వాహనాలను అనుమతించరు. వాహనాలను 1/12 జంక్షన్ నుంచి తాజ్ కృష్ణ మీదుగా ఖైరతాబాద్ వైపు మళ్లిస్తారు. వాహనదారులు డ్యూటీలో ఉన్న ట్రాఫిక్ పోలీసులకు సహకరించాలని కోరారు. ఏదైనా అత్యవసరమైతే 9010203626 ట్రాఫిక్ హెల్ప్‌లైన్‌కు ఫోన్ చేయాలని సీపీ సూచించారు.

అభివృద్ధికి, సంక్షేమానికి మోదీ పర్యాయపదం- కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి..

హైదరాబాద్, ఏప్రిల్ 10:కరోనా వచ్చినప్పుడు మన ప్రాణాలు కాపాడిన మహానుభావుడు మోదీ అని.. కరోనా సమయంలో ఉచితంగా వ్యాక్సిన్ ఇచ్చారన్నారు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. కరోనా సమయంలో నుంచి ఈరోజు వరకు ఉచిత బియ్యం ఇచ్చారని చెప్పారు.

తార్నాక, మెట్టుగూడ డివిజన్లలో ఓపెన్ టాప్ జీప్ లో నేడు ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డిపాజిట్స్ లేకుండా పొదుపు సంఘాలకు 20లక్షల రుణాలు ఇచ్చామని.. మళ్లీ ఇవ్వబోతున్నామని ఆయన తెలిపారు.

మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత మాదేనన్నారు. ముస్లిం బిడ్డలకు మోదీ అండగా నిలిచి.. ట్రిపుల్ తలాక్ రద్దు చేశారని అంటూ ముస్లిం ఆడబిడ్డల మీద కత్తిలాగా ట్రిపుల్ తలాక్ ఉండేదన్నారు. మళ్లీ ముస్లిం మహిళలను ప్రమాదంలోకి నెట్టాలని కాంగ్రెస్ చూస్తోందని ఆయన ఆరోపించారు. 500 ఏళ్ల నుంచి రామ జన్మభూమి నిర్మాణం హిందువుల కలగా ఉండేదని.. మోదీ హయాంలోనే రామ మందిర నిర్మాణం సాకారం అయ్యిందన్నారు. ఎయిర్‌పోర్టులు, వ్యవసాయ రంగం, రైల్వే ఇలా ప్రతి రంగం అభివృద్ధి చెందిందన్నారు కిషన్ రెడ్డి. చిన్న చిన్న వ్యాపారులు చేసుకునే వారికి మోదీ లోన్స్ ఇస్తున్నారని.. దేశాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసి.. ప్రపంచంలో దేశ గౌరవాన్ని పెంచారని చెప్పారు. మూడో సారి మళ్లీ మోడీనే ప్రధాని కాబోతున్నారని స్పష్టం చేశారు.

కాంగ్రెస్ హామీలపై వెంటాడుతాం వేటాడుతాం! కెటిఆర్

-రేవంత్‌ను హెచ్చరించిన కేటీఆర్
-మల్కాజ్‌గిరి లోక్‌సభ ఎన్నికలపై సమీక్ష
-బిజెపికి లాభం చేకూర్చేందుకే డమ్మీ అభ్యర్థులు
-అడ్డగోలు హామీలిస్తున్న కాంగ్రెస్

హైదరాబాద్, ఏప్రిల్ 10:అసెంబ్లీ ఎన్నికల సమయంలో అడ్డగోలు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిప్పులు చెరిగారు. 420 హామీలు అమలు చేయకపోతే వెంటాడుతాం.. వేటాడుతాం అని సీఎం రేవంత్‌ను కేటీఆర్ హెచ్చరించారు. మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని మేడిపల్లిలో బుధవారం నిర్వహించిన బీఆర్ఎస్ మీటింగ్‌లో కేటీఆర్ పాల్గొని ప్రసంగిస్తూ ఉగాది పచ్చడి మాదిరిగానే జీవితంలో ఎత్తుపల్లాలు, చేదు తీపి అనుభవాలు ఉంటాయన్నారు.. రాజకీయాల్లో కొన్ని సార్లు గెలుస్తాం.. కొన్నిసార్లు ఓడిపోతాం. గెలిచినంత మాత్రానా పొంగిపోవద్దు.. ఓడినంత మాత్రానా కుంగిపోయేది లేదన్నారు. ప్రధాన ప్రతిపక్షంగా పని చేయాలని ప్రజలు తీర్పు ఇచ్చారని,. ఆ బాధ్యత నిర్వర్తిస్తూ ఎన్నో అంశాలపై పోరాటం చేస్తున్నాం అని కేటీఆర్ తెలిపారు.

అధికారంలోకి వచ్చేందుకు అరచేతిలో వైకుంఠం చూపెట్టారు..

కేసీఆర్ తెలంగాణ కోసం 14 ఏండ్లు కష్టపడడమే కాకుండా, చావు నోట్లో తలపెట్టి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించారు. కేసీఆర్ చేతుల్లోనే తెలంగాణ ఉంచాలని చెప్పి 10 ఏండ్లు అవకాశం ఇచ్చారు. కరెంట్, తాగు, సాగు నీటి సమస్యలను పరిష్కరించుకున్నాం. ఇక సంక్షేమ పథకాలు అమలు చేసి ప్రతి కుటుంబానికి మేలు చేశాం. ఈసారి కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇచ్చారు. అధికారంలోకి రావడానికి అరచేతిలో వైకుంఠం చూపెట్టి 420 హామీలు ఇచ్చి గద్దెనెక్కారు రేవంత్ రెడ్డి. డిసెంబర్ 9న సీఎం కాగానే 2 లక్షల రుణమాఫీపై సంతకం పెడుతానని చెప్పారు. సంవత్సరంలో 2 లక్షల ఉద్యోగాలు ఇస్తానని చెప్పారు. ఇలా 420 హామీలు అడ్డగోలుగా ఇచ్చి అధికారంలో కూర్చున్నారు. రైతులకు ఇచ్చిన ఒక్క హామీ కూడా అమలు కాలేదు. రుణమాఫీ గురించి ప్రస్తావన లేదు అని కేటీఆర్ గుర్తు చేశారు.

ఫోన్ల ట్యాపింగ్స్ మీద పెట్టిన శ్రద్ధ వాటర్ ట్యాపింగ్స్ మీద పెట్టు

నా ప్రభుత్వాన్ని పడగొట్టే కుట్ర జరుగుతుందని రేవంత్ రెడ్డి అంటున్నాడు. నీ ప్రభుత్వం ఐదేండ్లు ఉండాలని కోరుకుంటున్నాం. 420 హామీలు అమలు చేయాలని కోరుతున్నాం. చేయకపోతే మాత్రం వెంటాడు తాం.. వేటాడుతాం.. ప్రజలందర్నీ కూడగట్టి కాంగ్రెస్ పార్టీనే రాజకీయం గానే బొంద పెడుతాం. నీ పక్కకే నల్లగొండ, ఖమ్మం మానవబాంబులు ఉన్నాయి. వాళ్లే నిన్ను ఇబ్బంది పెడుతారు. నీ ప్రభుత్వాన్ని పడగొట్టే ఖర్మ మాకు అవసరం లేదు. ఆటోమేటిక్‌గా నువ్వు ఫెయిల్ అవుతావు.. ఇచ్చిన హామీలు నిలబెట్టుకునే తెలివి లేదు నీకు. రాష్ట్ర సంపదను పెంచే తెలివి లేదు. ఫోన్ల ట్యాపింగ్స్ మీద పెట్టిన శ్రద్ధ వాటర్ ట్యాపింగ్స్ మీద పెట్టు. వాటర్ ట్యాంకర్లు తిరుగుతున్నాయి ఊర్లలో. కేసీఆర్ ఇంటంటికి నీళ్లు ఇచ్చిండు.. ఆ మాదిరిగా నువ్వు కూడా తాగునీళ్లు ఇవ్వు అని కేటీఆర్ సూచించారు.

బీజేపీకి లాభం చేసేందుకే డమ్మీ అభ్యర్థులు..

కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలంటే వారు పెట్టిన డమ్మీ అభ్యర్థిని ఓడించాలి. చేవెళ్లలో పనికిరాని చెత్తను మల్కాజ్‌గిరి ముఖం మీద పడేసిండు. కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే ఎంత నష్టం జరిగిందో మీ కండ్ల ముందే ఉంది. మళ్లా ఒక్కసారి ఓటేస్తే మోసపోతాం. డమ్మీ అభ్యర్థిని బీజేపీకి లాభం చేసేందుకు నిలబెట్టారు. సికింద్రాబాద్‌లో డమ్మీ అభ్యర్థి. కరీంనగర్‌లో ఇప్పటి వరకు అభ్యర్థిని ప్రకటించలేదు. బీజేపీ, కాంగ్రెస్ గెలవాలి. కేసీఆర్, బీఆర్ఎస్ ఉండొద్దనేది ఈ రెండు పార్టీల పంతం. రాహుల్ గాంధీని రేవంత్ పిచ్చోడ్ని చేస్తున్నాడు. తన కోసం రేవంత్ పని చేస్తున్నాడని రాహుల్ అనుకుంటున్నాడు. కానీ కాంగ్రెస్ పార్టీలో రెండు నాల్కల ధోరణి ఉంది. మోదీని ఒకరు ప్రశంసిస్తే.. మరొకరేమో ఆయనపై నిప్పులు చెరుగుతున్నారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత 30 మంది ఎమ్మెల్యేలను తీసుకొని బీజేపీలోకి జంప్ అవుతున్నాడు రేవంత్ రెడ్డి. గత పదేండ్లలో దాదాపు 8 ప్రభుత్వాలను కూలగొట్టారు మోదీ. మోదీ ఎవర్నీ బతకనిస్తలేడు. ప్రతిపక్షాలు ఉంటే జేబులో ఉండాలి లేదంటే జైల్లో ఉండాలి అనేది మోదీ నినాదం. రేవంత్ ఆ భయంతోనే జంప్ అయ్యేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నారు అని కేటీఆర్ తెలిపారు.

చురక

అక్రమమో సక్రమమో
అధికారమే పరమావధి
ప్రలోభాల రాజకీయ
ప్రచారాలకేది అవధి
కులం మతం డబ్బు ఎర
కట్టడిపై నేడు నిఘా
కంటితుడుపె ఎన్నికల్లో
కనిపించదు దాని సెగ

-వేల్పుల నారాయణ
9440433475

నేటి కందం- నేటికీ అందం

కార్మిక సంఘమ్మనియెడి
కార్యమమును సిద్ధపరచి కఠినాత్ములపై
ధార్మిక యుద్ధమ్ముల-మధు
రోర్మికలకు నీదినమున నూహ జనించెన్
(11-4-1919 అంతర్జాతీయ కార్మిక సంస్థకు ఊహాకల్పన జరిగిన రోజు)

-రాధశ్రీ
సెల్:9494481210

సాహితీ కిరణం ఆహ్వానము

శ్రీ క్రోధి నామ సంవత్సర 'ఉగాది సంబరాలు'
కవిసమ్మేళనం, పురస్కారాల ప్రదానం
కవితల, కథల పోటీల విజేతలకు బహుమతి ప్రదానం

శ్రీమతి కె.వి.ఎస్.ఎల్.ప్రసన్న కుమారి రచించిన 'సాహితి సకలం'
(వివిధ సాహితిప్రక్రియల సమహారం)పుస్తకావిష్కరణ.

ముఖ్యఅతిథి : శ్రీ కె.యస్..లక్ష్మణరావు ఆం.ప్ర. శాసనమండలి సభ్యులు
సభాధ్యక్షులు : శ్రీ బైసదేవదాస్ ,సంపాదకులు - నేటినిజం దినపత్రిక
గౌరవ అతిథి : శ్రీ గుదిబండి వెంకటరెడ్డి ,గౌరవ సంపాదకులు సాహితీకిరణం
విశిష్ట అతిథిలు : శ్రీ విడదల సాంబశివరావు,అధ్యక్షులు .విదదలసహకార ఫౌండేషన్
శ్రీ వి.వి.రాఘవరెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్, శ్రీ కార్తీక దెవలపర్స్
సభాప్రారంభం : శ్రీ పొత్తూరి సుబ్బారావు ,సంపాదకులు, సాహితీకిరణం
ఆత్మీయ అతిథులు : శ్రీ తూములూరి రాజేంద్రప్రసాద్, సలహాదారులు సాహితీకిరణం
శ్రీ మొసత్రి మల్లిక్, సినీగేయరచయిత
శ్రీ వడవి రాధాకృష్ణ ,కథారచయిత
కథల విశ్లేషణ : శ్రీ తంగిరాల చక్రవర్తి ,రచయిత, విమర్శకులు
కవిసమ్మేళనం & సభా నిర్వహణ శ్రీ పెద్దూరి వెంకటదాసు ,సలహాదారులు, సాహితీకిరణం
పుస్తక సమీక్షకులు శ్రీమతి పొత్తూరి జయలక్ష్మి , సాహితీరణం మేనేజర్
కృతి స్వీకర్త : శ్రీకె.వి.యస్.ఎస్.వి.ప్రసాద్ ,సాహిత్యాభిలాషి
శుభాకాంక్షలు : శ్రీ సయ్యద్ జానీబాషా ,కవి.రచయిత

తేది:13.04.2024 శనివారం ఉదయం 10.30 గంటలకు
వేదిక: సాహితీకిరణం బ్రాంచి కార్యాలయం (ఇం.నెం.107-1-331, వార్డ్ సచివాలయం ఎదురుగా) పొత్తూరు, గుంటూరు
సాహితీకిరణం సంపాదకవర్గం, సిబ్బంది

నేటినిజం
సాహితీ కిరణాలు
website:www.netinijam.com
website: www.netinijam.com
2 హైదరాబాద్ ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 గురువారం 11-4-2024

బుద్ధ పర్క

భూమి తల్లిని
ముక్కలు ముక్కలుగా కోసి
అమ్ముకునుడే
రియల్ ఎస్టేట్



-అన్నవరం దేవేందర్
9440763479

గుంపురం

మ మకారాన్ని
మితిమీరనివ్వకు
హాహాకారానికి
ఆస్కారమివ్వకు.

ఎ వరూ పరిపూర్ణులు కారని
గతం చెబుతుంది
పరిణామం అనివార్యమని
భవితవ్యం చెబుతుంది

పా తను పట్టుకొని
వేలాడకు
కొత్తను హత్తుకోవడం
మానకు.

లో పం లేని మనిషికోసం
లోకంలో గాలిస్తున్నావా?
మచ్చలేని చంద్రుడిని
మనసులో ఊహిస్తున్నావా.

-గంటా మనోహర్‌రెడ్డి
సెల్:9949992964

తెలుగు భాషా చైతన్య సమితి నిర్వహణలో
లక్ష్యసాధన ఫౌండేషన్, కుసుమ ధర్మన్న కళాపీఠం, గోల్కొండ సాహితీ సమితి, పాలడుగు నాగయ్య కళాపీఠం, దర్పణం సాహిత్య వేదిక, ప్రగతిశీల వీరశైవ సమాజం సంయుక్త ఆధ్వర్యంలో విజయవంతమైన ఉగాది జాతీయ కవి సమ్మేళనం

సమస్త జీవరాశుల స్వేచ్ఛా జీవన విధానానికి ప్రతీక ఉగాది

సృష్టిలో అన్నింటినీ ప్రేమించినప్పుడే వసుధైక కుటుంబంగా విరాజిల్లుతుందని తూర్పు మండలం డీసీపీ గిరిధర్‌రావు అన్నారు. సమస్త జీవరాశుల స్వేచ్ఛాజీవన విధానానికి ఉగాది పండుగ ప్రతీకగా నిలుస్తుందన్నారు. తెలుగు భాషా చైతన్య సమితి నిర్వహణలో ఆదివారం నల్లకుంట మెయిన్‌రోడ్ శ్రీ శృంగేరీ శంకర మఠంలో ఉదయం నుంచి సాయంత్రం వరకు తెలుగు భాషా చైతన్య సమితి, లక్ష్యసాధన ఫౌండేషన్, కుసుమ ధర్మ కళాపీఠం, గోల్కొండ సాహితీ కళాసమితి, పాలడుగు నాగయ్య కళాపీఠం, దర్పణం సాహిత్య వేదిక, ప్రగతిశీల వీరశైవ సమాజం సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది జాతీయ కవి సమ్మేళనం ఉగాది విశిష్ట పురస్కారాలను

ప్రదానం చేశారు. ఉగాది సందర్భంగా నిర్వహించిన జాతీయ కవి సమ్మేళనంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. పలు విశిష్టతలతో కూడిన గొప్ప తెలుగు పండుగ ఉగాది అని పేర్కొన్నారు. మన పర్వదినాల ప్రత్యేకతలపై నేటి తరం పిల్లలకు అవగాహన కల్పిస్తూ ఉండాలని సూచించారు. తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి డాక్టర్ బాలాచారి మాట్లాడుతూ. సృజనాత్మకమైన కవిత్వం యువతకు కొత్త కోణంలో ఆలోచింపజేస్తుందన్నారు. ఇందుకోసం కవులు తమ కలాలకు పదును పెట్టాలని సూచించారు. ప్రకృతిపరమైన పండుగలు ప్రజల జీవనశైలిలో ఎన్నో మార్పులు తెస్తాయని చెప్పారు. డా॥ రాధాకుసుమ నిర్వహణలో జరిగిన కవి సమ్మేళనంలో 100 మంది కవులు కవయిత్రులు తమ తమ కవిత్వాన్ని వినిపించారు. ఘంటా మనోహర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన మొదటి సమావేశంలో ముఖ్య అతిథిగా డాక్టర్ బాలాచారి, విశిష్ట అతిథులుగా డా॥జయరాములు, కె.నరేందర్‌రెడ్డి, బైలూరి యోగేష్‌ప్రభు, ఆత్మీయ అతిథులుగా డా॥ నాళేశ్వరం శంకరం, కె. దయానంద్, శ్రీమతి వి.పి.పి. అంజనీకుమార్, గౌరవ అతిథులుగా డా॥చింది బద్రినాథ్, నక్క శ్రీనివాస్ యాదవ్‌లు పాల్గొన్నారు.

ముగింపు సభలో రామకృష్ణ చంద్రమౌళి అధ్యక్షతన జరిగిన సభలో ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతు పండుగలు మన సంస్కృతిని ఆచార వ్యవహారాలను తెలియపరుస్తాయని, మనిషి విలువలను పెంచి పోషిస్తాయని, ఐకమత్యాన్ని చాటి చెప్తాయని అన్నారు. ముఖ్యంగా మన మధ్య ప్రేమను, ఆప్యాయతలను జీవించే విధానాలను తెలియజేస్తాయని అన్నారు. మనిషి నిత్యం ధర్మాన్ని పాటిస్తు పలువురికి సహాయ సహకారాలు అందిస్తూ జీవించాలని కోరారు.

గడిచిన కాలం ఎన్నో జ్ఞాపకాలను మిగిల్చిందని, శ్రీ క్రోధినామ సంవత్సరం పేరులో కోపం అనే అర్థం వుందని తన కోపాన్ని అప్పుడే మొదలుపెట్టిందని ఎండలు మండిపోతున్నాయి, నీళ్ళకు కటకట పంటలు ఎండిపోతున్నాయి వాతావరణానికి మనిషి తట్టుకోలేని పరిస్థితి కనపడ

తోందని విశిష్ట అతిథి బైస దేవదాసు అన్నారు. శ్రీ క్రోధినామ సంవత్సరమా మా పై కోపం తగ్గించుకోమని ప్రార్థించడమే తప్ప మరో మార్గం లేదని అన్నారు. మంచి వాతావరణంలో 100 మంది కవులతో కవి సమ్మేళనం గొప్పగా వుందని కవులు తమ కలాలకు కోపం రాకుండా ప్రజల మేలుకోరే విధంగా, ప్రజలను ఆలోచనాపరులను చేసే విధంగా కవిత్వం రాయాలని కోరారు.

ఈ సందర్భంగా వివిధ రంగాల్లోని ఆళ్ల రామకృష్ణ, వాచస్పతి డాక్టర్ మర్రి కృష్ణారెడ్డి, వేమూరి అనంతరామకృష్ణ, డాక్టర్ బలిజేపల్లి నాగరత్నం, వేమూరి మంజులకు ఉగాది విశిష్ట పురస్కారాలను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాలడుగు సరోజినీదేవి, దైవజ్ఞశర్మ తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సృజనాత్మకమైన కవిత్వం ద్వారా యువత కొత్తకోణం లో ఆలోచింపజేస్తుందని, అందుకు కవులు తమ కలాలకు పదును పెట్టాలని సూచించారు. మానవ జీవన విధానానికి అనుసంధానం చేస్తూ ఆహార, ఆరోగ్యం పరిరక్షణ వంటివి ఈ పండుగల వల్ల తేటతెల్లమ వుతాయని అన్నారు. మొదట తెలుగు భాషా చైతన్య సమితి అధ్యక్షులు పి. బడేసాబ్ అతి థులకు స్వాగతం పలికి జ్ఞాపికలను అందజేశారు. చివర డా॥ రాధాకుసుమ వందన సమర్పణ చేశారు.

ఈప్సితం

నది పుట్టిన చోట ఉబికే
నీటితో నీ పాదాలు కడగాలి.

ఎర్రటి ఎండల్లో బండ సొరికెల్లో
మనుషుల కంట పడకుండా
పూచే పూలతో నిన్ను పూజించాలి.

పూల వానను కురిపిస్తున్న
అడవి పొన్నచెట్ల నీడలో
నిన్ను నిద్రపుచ్చాలి.

జలపాతం మీదుగా వీచే
చల్లని లేత గాలులను
నీపై ప్రసరింప చేయాలి

నువ్వు నిద్రపోతుంటే
ఆ నిద్రలో నువ్వు నవ్వుతుంటే
మంకెన పువ్వు లాంటి
నీ వంకర పెదాలను చూడాలి.

నీ కోసం గుంపులుగా వచ్చిన
సీతాకోకచిలుకలను
నీ పైన వాలకుండా చూసుకోవాలి.

నువ్వు బొట్టు
ఎంత అందంగా పెట్టుకుంటావు
నేను సూర్యాస్తమయాలను
అందులోనే చూస్తాను.

నువ్వు ఎగిరే పక్షులను
పచ్చని పర్వతాలను
చూసి ఎందుకలా పరవశిస్తావు.

సకల ప్రాణుల కువకువలను చూసి
ఎందుకు పులకించిపోతావు
ఈ జగత్తు నీదే కదా!?.

నువ్వు నిద్ర లేచిన తర్వాత
అన్నీ అడగాలనుకుంటాను
అంతలోనే నాకు
మెలకువ తెప్పిస్తావు

-మౌనశ్రీ మల్లిక్
8919338546

సునందామృతం

ఖలే కపోత న్యాయము

జలము అంటే నీరు. తరంగము అంటే అల, లహరి, కెరటము, కల్లోలము, భంగము, భంగి, తరగ అనే అర్థాలు ఉన్నాయి.

బుద్బుదము అంటే గోళాకృతిలో ఉండి లోపలగాలితో నిండిన నీటి బుడగ.

అలలు కానీ బుడగలు కానీ నీటిలోనే పుడతాయి నీటిలోనే లీనమై పోతాయి. అలాగే జీవితంలో కలిగే కష్ట సుఖాలు, కలిమి లేములు కూడా ఇలాంటివే... వస్తా వుంటాయి.పోతా వుంటాయి ఏవీ శాశ్వతంగా ఉండవు.

అలాగే మనసులోని ఆలోచనలు వందలు, వేలు పుడుతూనే ఉంటాయి.అంతలోనే నశిస్తూ ఉంటాయి.

మనసూ సంద్రం ఒకటే. సంద్రంలో అలలు పుట్టకుండా వుండవు.మనిషికి కలలు, మనసులో ఆలోచనలు రాకుండా ఉండవు. వచ్చినవన్నీ శాశ్వతంగా ఏవీ నిలిచిపోవు. అందులోనే పుట్టి అందులోనే నశిస్తాయి.

దీనికి సంబంధించిన ఓ చక్కని పద్యాన్ని చూద్దాం.

'అలను బుగ్గ పుట్టినప్పుడేక్షయమౌను/ గలల గాంచు లక్ష్మి గనుట లేదు/ఇలను భోగ భాగ్య మితీరు గాదొకో/ విశ్వధాభిరామ వినురవేమ!'

అంటే అలలు ఎగసి పడేటప్పుడు బుడగలు కూడా పుడుతూ ఉంటాయి. కానీ అవి ఎక్కువ సేపు నిలవవు.వాటిని చూద్దామని ప్రయత్నించే లోపే వెంటనే నశించి లేదా టప్ మని పేలి పోతాయి.

అలాగే కలలో సిరిసంపదలు, లేదా ఇచ్చే లక్ష్మి కనబడవచ్చు.కానీ ఇలలో వాటిని పొందలేము కదా!. అలాంటివే భోగభాగ్యాలు. అవి ఎవరికి ఎప్పుడు వస్తాయో తెలియదు.ఎందుకు లేకుండా పోతాయో అంతుపట్టదు.

దీనినే కొంచెం ఆధ్యాత్మిక దృష్టితో చూస్తే మనమూ సమస్త జీవరాశులు అంతే.

పుట్టడం, మరణించడం ఎవరి చేతుల్లో ఉండదు. అందుకే జీవితాన్ని 'బుద్బుద ప్రాయం' అన్నారు ఆధ్యాత్మిక వేత్తలు.

ఇలా ఆధ్యాత్మిక, వేదాంత ధోరణిలో మానవ జీవితానికి వర్తింప జేస్తూ చెప్పిన న్యాయమే జలే తరంగ బుద్బుద న్యాయము.

ఈ న్యాయాన్ని సదా గమనంలో పెట్టుకుని అశాశ్వతమైన జీవితాన్ని ఫలవంతం చేసుకునేందుకు ప్రయత్నిస్తూ, ఆదర్శంగా బతకాలి.

-పురిమళ్ల సునంద
9441815722

చిగురుసన్నాయి

ప్రకృతిలో వచ్చిన
శిశిర సుషుప్తి ముగిసి
వయ్యారంగా వసంతం
తొంగి చూస్తుంది-

పూతలు కాయలు
పండ్లు అందంగా
ఆహ్వానిస్తూ అలరిస్తాయి
భూమాతకు పంచవన్నెల
చీర కడతాయి-

చల్లని విల్లగాలి
వింజామర వీస్తుంది
చలిపులి తోక
ముడుచుకు పోతుంది-

చైత్రమాస ఆగమనంతో
గ్రీష్మ తాపారంభానికి
సూచిక తెలుపుతూ
రవి రవ్వంత తాపం
పెంచుతూ పోతాడు-

లేత చిగుళ్ళారగించిన
మత్త కోయిలల
కుహూ కుహూలు
ఖుషీ చేస్తాయి-

మామిడాకులు
తోరణాలు గా
గుమ్మాల అందం
ఇనుమడింపుకు
ముందుంటాయి-

షడ్రుచుల పచ్చడి
పంచభక్ష్యాలతో
కొత్త సంవత్సరం "ఉగాది"
తెలుగు వారికి శుభాకాంక్షలు
తెలుపుతూ ప్రతి ఇంటిని
ఆనందమయం చేస్తుంది-

ఇదంతా ప్రకృతి
సహకరించినంత వరకే
ఫీంకరించిందా!
పలు వైపరీత్యాలు
అకాల వర్షాలు
వడగండ్ల కడగండ్లు-

హోలికుడి ఆశాసౌధాన్ని
మనోమందిరాన్ని కొల్లగొట్టి
నిరాశ నిస్పృహ కలిగించి
హడలెత్తిస్తాయి-

చేతికందే పంట
అతలాకుతలమై కర్షకుడు
పడిన కష్టం పొందే నష్టం
తీర్చలేని కాలం అవుతుంది
వాతావరణ సమతూకం
దెబ్బతీసే జనం అలవాట్లు
తెచ్చునెన్నో ఇక్కట్లు-

అన్నపూర్ణదేవి కృషకై
రైతు పడే శ్రమ వర్ణనాతీతం
వేదనా భరితం-

నిస్వార్థంగా నిరంతరంగా
శ్రమించే శ్రామికుడు రైతు
పండుగకు ప్రకృతికి
అవినాభావ సంబంధం-

కర్షక మనుగడతోనే
దేశాభివృద్ధి ప్రజల
జీవనప్రమాణానికి ఎత్తుగడ-

వ్యవసాయం పెద్దపీఠం గా
మన దేశంలో రైతే రాజు
అందుకే అన్నదాత సుఖీభవ
అప్పుడే అసలైన
పండుగ శోభకు తోవ.

-సంధ్య సుత్రావె,
ఫోన్: 9177615967,

వసంత హేల!

వసంతం
ఎంత మృదువైన మాట!
ప్రకృతి
వర్ణ కుసుమ శోభితమై
నూతన సృష్టికి
శ్రీకారం చుడుతున్న
వసంతకాలం !
స్త్రీ , పురుషుల
ఎదలను ఏకం చేసి
లలిత లలితం చేసే మధు మాసం!
కుసుమాకరమైన కృష్ణ వసంతం!!.
పంచ భానుడి ప్రేరణతో
కవి కోకిలలు
వసంత ఋతు గానం
చేస్తుండగా,
గాలి, పూలతో
పరాచికాలు ఆడుతోంది.
పూదేనె గ్రోలుతూ తుమ్మెదలు
నర్మ వ్యాపారాలు చేస్తున్నాయి!

వసంత వనాంత వీధిలో
సూర్య చంద్ర రాజ లాంఛనంతో
కోకిలల స్వాగత గీతాలతో
ఋతురాజు రాక ఉత్సవమే!

ఈ వాసంత రస ప్రవంతి వేళ
తీరిక లేక మధ్యాహ్న కాలాల్లో
చేలల్లో మగ్గిపోయే
శ్రామిక జనాలపై జాలితో
కరిగి నీరవుతున్న మేఘ రాజు!

వసంతానుభవపు
మత్తుకు, గమ్మత్తుకు
ప్రపంచంలోని ప్రతి జీవి
చిత్తవుతోంది!
ఇది కదా
వసంత హేల!!

-కమలేకర్ శ్యామ్ ప్రసాద్ రావు.
9441076632

పుస్తక సమీక్ష

"కొత్త వెలుగు" విరజిమ్మిన మంచి కథల సమాహారం

ప్రముఖ కథా, నవలా రచయిత్రి యర్రమిల్లి విజయలక్ష్మి సంకలినీ కరించిన కథల పుస్తకం **"కొత్త వెలుగు"**. యిది ఆమె వెలువరిస్తున్న మూడవ కథా సంకలనం. కవిత్వం, బాలసాహిత్యం, నాటికలు, రూపకాలు, గేయాల ప్రక్రియల్లో సుదీర్ఘ అనుభవం వున్న విజయలక్ష్మి ఆంధ్రా బ్యాంక్ విశ్రాంత అధికారిణి. 'కొత్త వెలుగు' సంపుటిలోని సింహభాగం కథలు వివిధ పత్రికల్లో ప్రచురితం కావడమే కాకుండా.. అనేక ప్రతిష్టాత్మక పోటీల్లో బహుమతులు గెలుచుకున్నవి కావడం విశేషం. తణుకు వాస్తవ్యురాలైన ఈ రచయిత్రి కథల్లో వాస్తవికత, ఆ ప్రాంతపు మాండలీక భాష (యాస) ప్రస్ఫుటంగా తొణికిసలాడ్తుంటుంది. పాత్రల మధ్య సంభాషణల ద్వారా కథను నడి పించడం ఒక టెక్నిక్ అవుతే, కథకుడే కథనం ద్వారా కథను వినిపించడం మరో పద్ధతి. విజయలక్ష్మి కథల్లో పాత్రల మధ్య సంభాషణలు ఎక్కువగా వుండవు.

ఈ సంపుటిలోని పది కథలూ చదవతగ్గవే.. ఆలోచనలు రెకెత్తించేవే. సహజత్వానికి దగ్గరగా వుండటం వల్ల ఉత్సుకతతో సాగిపోతుంది కథనం.

కొన్ని కథల్ని గమనిద్దాం. **'కొత్త వెలుగు'** నేటి కథ. నేటివిటీ వున్న వాస్తవ కథ. ఒకప్పుడు చేనేత కార్మికులే యజమానులుగా అలరారిన రోజులు. యిప్పుడు నేతన్నలకు పనిలేక, నేసిన వస్త్రాలకు గిట్టుబాటు ధరలు రాక, అసలు కొనేవారే కరువైన రోజులు. దుర్భర దారిద్ర్యం అనుభవిస్తు, కుటుంబ పోషణ భారంగా మారి నేతన్నలు ఆత్మహత్యలకు పాల్పడుతున్న వాస్తవిక దీన పరిస్థితుల్ని కళ్ళకు కట్టిన కథ 'బతుకు వెలుగు'. వీళ్ళ బతుకుల్లో వెలుగులెప్పుడు? ఆలోచనలు రేకెత్తించే కదు హృద్యమైన కథ.

అదో పల్లెటూరు. తలమీద పెద్ద గోపురంతో, పైన ఎర్రని పుష్పం అమర్చినట్టు ఎర్రని మాంసం ముద్దతో పుట్టిన ఓ శిశువుని సాక్ష్యాత్తు శివుడి అవతారంగా భావిస్తారు ఆ పల్లెటూరి జనం. ఊరి జనమే కాదు.. పక్క ఊళ్ళు, పట్టణాల ప్రజలు కూడా శిశువు దర్శనానికి తండోపతండాలుగా తరలివస్తారు. ధూప, దీప నైవేద్యాలు, సముద్ర స్నానాలతో శిశువుని ఉక్కిరి బిక్కిరి చేస్తారు. దేవుడు పాలు త్రాగటమేంటని శిశువుని తల్లిపాలకు దూరం చేస్తారు. ఆహారం లేక చిక్కి నీరసించి చివరికి ఆ శిశువు చనిపోతాడు. అంతే. జనం రావడం మానేస్తారు. తల్లి కడుపు కోత భరించరానిదిగా మిగిలిపోతుంది. తన కడుపున దేవుడే పుట్టాడో, మూర్ఖజనం ఆణ్ణి దేవుడ్ని చేశారో ఆమెకు అర్థం కాదు. మొత్తానికి తల్లి కడుపున చిచ్చుబెట్టారు వెర్రిజనం. నిజానికి శివుడు నుదిటిమీద వున్నది **'కణితి'**. ఆపరేషన్ చేసి తొలగిస్తే నయమైపోయేది. బాలుడు బ్రతికి వుండేవాడు. కథంతా చదివింతర్వాత



ప్రతులకు:
యర్రమిల్లి విజయలక్ష్మి,
శ్రీసాయి హర్షిత అపార్టుమెంట్స్,
జిఎఫ్-3, సజ్జాపురం,
తణుకు-534 211.ప॥గో॥జిల్లా

గుండె బరువెక్కక మానదు. కళ్ళు చెమర్చక మానవు. తల్లిని చూసి 'పాపం పిచ్చి తల్లి!' అనిపిస్తుంది. నేటికీ కుగ్రామాల్లో వేళ్ళూనుకున్న అంధ విశ్వాసాలకు కళ్ళకు కట్టిన కథ 'శివోరు'.

"దొంగని సేసిన్రు' మరో మంచి కథ. పారిశుద్ధ్య కార్మికురాలు యాదమ్మ తన దగ్గరున్న పది రూపాయాలతో వీధిలో ఓ చీరకొంటుంది. అది దొంగ చీర అని తెలీదు. అమ్మినవాడు దొంగతనం చేసిన కొట్టుకొచ్చి చవగ్గా అమ్ముతున్నాడని ఆ అమాయకురాలికి అర్థం కాదు. అసలు దొంగను వదిలేసి యాదమ్మను దొంగను చేస్తారు పోలీసులు. ఆమెను చితక బాదుతారు. చీర లాక్కుంటారు. చివరకు తానే దొంగగా మిగిలిపోతుంది యాదమ్మ. కదు హృద్యమైన కథ.

ఉద్వేగభరిత కథ **'బొరుసు'**. పదేళ్ళ కుర్రాడు కన్నతండ్రినే గొడ్డలితో సరికి చంపేసిన కథ యిది. కారణం తెలుసుకోవాలంటే కథ చదవాల్సిందే.

యిలా సంపుటిలోని పది కథలూ ఏదో ఒక సామాజిక సమస్యను, సమాజంలోని అవకతవకలను ఎత్తి చూపినవే. మనస్తత్వ విశ్లేషణకు అద్దం పట్టినవే.

గత నాలుగు దశాబ్దాలుగా సాహిత్య కృషి చేస్తున్న విజయలక్ష్మి వివిధ ప్రక్రియల్లో దాదాపు 150కి పైగా రచనలు చేశారు. ఈమెది కథా కుటుంబం. సోదరులు కూడా సాహితీ వేత్తలే. ప్రముఖ రచయిత, విమర్శకులు జయసూర్య స్వయానా విజయలక్ష్మి తమ్ముడు.

'కొత్త వెలుగు' సంపుటి చేతుల్లోకి తీసుకోండి. మంచి కథలు చదివామన్న తృప్తి మిగులుతుంది.



-రమణ వెలమకన్ని
సెల్:98660 15040

"ఎంత ప్రేమ కాలానికి .. మళ్ళీ మళ్ళీ ఉగాదిలా మన మధ్యకు వస్తోంది"



ఎంత ప్రేమ కాలానికి
మళ్ళీ మళ్ళీ ఉగాదిలా
మన మధ్యకు వస్తూనే ఉంటోంది
ఎంత ప్రేమ కాలానికి
మళ్ళీ మనలందర్నీ ఒకటిగా కలపాలని
మరో సయోధ్యలా మన ముందుకు వస్తోంది!
మా చెమట చిత్తడితో నెత్తురుతో
తడవని నగరమేదైనా ఉందా ఈ పుణ్యభూమిలో ?
ఈ దేశం ప్రతి నగరం నాదే !
ఐనా నాకర్థం కానిది
ప్రతి గల్లీలో నేనే
ఐనా నాకందుబాటులోకి రానిది .

×××

కులమతాల సమ్రక్షకులే భక్షకులు
అమానవీయ మానాలే నాగరికత
ఆడవాళ్ళు అపవిత్రులు ,
స్వచ్ఛతా సేవకులే అస్పృశ్యులు
ఎగుడు దిగుడు కొలతలతో
జగతినేమార్చే విశ్వగురువులు
సొంతగడ్డ మీదే కోట్లాది జనులు కాందిశీకులు
తమ చెమటా నెత్తురు జాతిని నిర్మిస్తే
వివక్షనే శిక్షగా అట్టడుగుకు తోసేసే అగ్ర దేశ కర్తలు;
కుత్సిత క్రౌర్యపు మురికిగుంటల సమితినే
స్వరాజ్యమనే పటాటోప మాటల జాతి నేతలు,
వర్ణాశ్రమ దుర్మార్గం వర్ణాధిక్యత విష బీజం
జల్ జంగల్ జమీను దక్కని అడివి బిడ్డలు
ఆధిపత్యమేసుకున్న కొత్త బట్టలే నవ్యత
యుద్ధాల అబేధ్యదనే అపర తాంత్రికుల నిలయం-
నవ నాగరికత బ్రాండుతో
కొత్త టెక్నాలజీల చలువ పందిళ్ళ కింద
పాత పాడు పనుల పునరుద్ధరణే కొత్త సంస్కృతనే లేబెల్తో
ఇదే కదా మన అమ్రుత కాలపు సామాజిక ప్యాకేజీ ?
ఎన్ని ముడులు పొట్లానికి !
ఎన్నెన్ని చోట్ల మూతి బిగింపులు !.

సట్టనడి ఎండల్లో పెద్ద వానలాగ
నాల్గు నిమిషాలో నాలుగ్గంటలో
ఊరంత తిరిగి ఊరించి ఊరించి
పాడెళ్ళు కోయిలల జంటలా
ఉర్వినంతటినీ ఒక వూరు చేయగల ముడి
విప్పు నేర్పుతో
మూతి బిగింపుల నడ్డుకొను ఓపికతో
బుద్ధునిలా , ఏకలవ్యునిలా స్పార్టాకసులా
డార్విన్ లా సైమన్ బొలీవర్లా
లింకన్లా, మార్టిన్ లూథర్లా
మార్క్సులా, మావోలా, అంబేద్కర్లా మండేలాలా
కొమరం లా బిర్సా ముండాలా , కెన్సారో వివాలా
ఫీడెల్ కాస్ట్రోలా, చావెజ్ లా , అంగ్సాన్ సూకీలా,
నాజ్రుల్లాలా , హిజ్బుల్లాలా !.
ఎంత ప్రేమ కాలానికి
మళ్ళీ మన మధ్యకు వస్తోందది ఉగాదిలా !

చేజేతుల ఆక్షుణ్ణ్ని దూసేసి
చిగిర్చడం మరిచిపోయి
మోడుగా మార్చడమే కొత్త స్రుష్టిగా భ్రమించి
ప్రతి సారీ ఎదురొచ్చే ఉగాదిని గుర్తు పట్టలేకున్నాం-

మనకు మనం చేసుకున్న గాయాలకు
మందేదైనా కనిపెట్టామో చూద్దామని
కొత్తదేది లేకుంటే వేప లేపనమైనా పూద్దామని
మంటలార్పుకునే కౌశలం
మనలో మ్రొగ్గ తొడుగుతుందేమో చూద్దామని
ఎంత ఆశ కాలానికి !
పాత చెట్ల మీద కూడ కొత్త చిగుళ్ళేసుకుంటూ
తిరిగి తిరిగి మన వద్దకు
ఉగాదిలా వస్తుంది.

-విద్యాసాగర్ అంగలకుర్తి
96760 01230

చక్కని భాషా భావ సమన్వయమే సుందర కవిత్వం

-"అమరావతి సాహితీమిత్రులు" ఉగాది పురస్కారాల సభలో డా. నరసింహ దీక్షిత్

హైదరాబాద్, ఏప్రిల్ 10 (నేటినిజం ప్రతినిధి):చక్కని భాషా భావ సమన్వయమే సుందర కవిత్వం అని ప్రముఖ సాహితీవేత్త డా. దీవి నరసింహ దీక్షిత్ తెలియజేసారు. "అమరావతి సాహితీమిత్రులు" ఆదివారం ఉదయం గుంటూరు బ్రాడీపేట సర్వీస్ హెల్త్ ఆర్గనైజేషన్ సమావేశ మందిరంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి "ఉగాది కవి సమ్మేళనం", "ఉగాది పురస్కారాల ప్రదాన కార్యక్రమం"లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. డా. రావి రంగారావు అధ్యక్షత వహించిన సభలో ఆయన ప్రసంగిస్తూ అస్పష్ట గ్రాంథిక భాష కాకుండా అందమైన తెలుగు భాషా ప్రయోగం కవిత్వంలో అందగిస్తుందని, గొప్ప గొప్ప భావాలు సముచిత సలలిత పదప్రయోగంతో విలసిల్లుతాయని ఆయన వివరించారు. ఆసక్తి ఉంటే అందరూ కవిత్వం రాయవచ్చు అనే లక్ష్యంతో అమరావతి సాహితీమిత్రులు సంస్థ నిర్వహిస్తున్న కృషిని కొనియాడారు. అంతరాలంలో నిర్వహిస్తున్న "వారం వారం మినీ కవితల పోటీ"లను, "వారం వారం వచన కవితల పోటీ"లను ఆయన స్వాగతించారు. సభలో ఎనిమిదిమంది కవులకు ఉగాది కవి పురస్కారాలు అందజేశారు. డా. గుమ్మా సాంబశివరావు (విజయవాడ), అబ్దుల్ రజా హుస్సేన్ (నంది వెలుగు), తన్నీరు బాలాజీ (కందుకూరు), చందలూరి నారాయణరావు (అద్దంకి), చెల్లూరి సాంబమూర్తి (విశాఖపట్నం), పూసపాటి కృష్ణ సూర్య కుమార్ (గుంటూరు), డా. సూర్యదేవర రవి కుమార్ (గుంటూరు), ఒంటెద్దు రామలింగారెడ్డి (అనంతపురం) కవులను సంస్థ ప్రతినిధులు శాలువాలతో, జ్ఞాపికలతో సన్మానం చేసారు. సన్మాన కార్యక్రమాన్ని పాణిరావు యర్రగుంట్ల నిర్వహించారు.అనంతరం పింగళి భాగ్యలక్ష్మి నిర్వహించిన ఉగాది కవి సమ్మేళనంలో ఉగాది పురస్కారాలు పొందిన కవులతో పాటు కనగాల జయకుమార్, షేక్ కాసింబి, డా. మైలవరపు లలిత కుమారి, ఇడపలపాటి చంద్రయ్య, ఈపూరి వెంకటరెడ్డి, మెట్టు శ్రీనివాసరెడ్డి, గడల శివప్రసాద్, సోంపాటి ప్రభాకరరావు, ఎం. వి. రఘునందనరావు. బండికల్లు జమదగ్ని. ఎన్. విజయలక్ష్మి, లంకా మాధవి, పారా అశోక్ కుమార్, వి వి రావు, పగడం వీరాస్వామి మొదలైన కవులు పాల్గొని ఉగాదిని స్వాగతిస్తూ కవితలు చదివారు.

1961లో వ్రాసిన కథ

అడవి మల్లెలు

కథ

-జనపరెడ్డి సత్యనారాయణ (సత్యశ్రీ)

గుబురుగా పెరిగిన జొన్న చేలోనుంచి చలిగాలి ఈడ్చి కొడుతున్నది. జొన్న కర్రలు గాలికి వంగినప్పుడల్లా ఆకులు రాసుకుని చప్పుడు చేస్తున్నాయి.

మంచె క్రింద, నెగిడి ఆరిపోతే నోటితో వూది మంటచేశాడు రాజాలు. నిద్రకి ఆగలేక, ఒకజోగుజోగి సగిడిలో పడేవాడల్లా ఉలిక్కిపడి మేలుకొన్నాడు లక్ష్ముడు.

"అదిగో– సగిడిలో పడుదువా? అప్పుడే ఏం నిద్ర? అట్లాగైల్లి నాలుగు చినుకులు ఏరుకురా పెద్దమంట వేద్దాం"లక్ష్ముడు భుజం చరిచి లేపాడు అప్పిరెడ్డి లక్ష్ముడు వళ్ళు విరుచుకుంటూ బద్ధకంగా లేచి బయటకి వెళ్ళి నాలుగు వెదురుబద్దలు, చిన్న చిన్న చెక్కపేళ్ళు ఏరుకొచ్చి సగిడి దగ్గర పడేసి, కొంకర్లు తిరిగే వేళ్ళను కాపుకున్నాడు.

"ఇంతమాత్రం చలికే వణికిపోతే యిక నువ్వేం వనికొస్తావు– చచ్చు దద్దమ్మవు!" మృదువుగా లక్ష్ముడి మెడమీద చిన్న దెబ్బకొట్టాడు అప్పిరెడ్డి.

"లేదు సావి ఈయాల మాలావు చలేస్తుంది దొర! అసలు ఈ సగిడి లేకపోతే చానా కట్టం అనుకొండి ఈ దేశాన!" బద్ధకంగా వళ్ళు విరుచుకున్నాడు లక్ష్ముడు.

"హరీ గీ!" అంటూ నవ్వుకున్నాడు అప్పిరెడ్డి. సగిడిలో పేళ్ళు. వెదురు బద్దలు వేసినుంటు పెద్దది చేశాడు. ఆ సగిడీ వెలుగు చుట్టుపక్కల చాలావరకు అలుముకుపోయింది.

చుట్టూ అడవి కీరుమంటూంది. ఏభై అరవై గజాల దూరంలో పొలం చుట్టూవున్న 'తోగు'లో నుంచి నీరు పారుతూ చప్పుడు చేస్తూంది తోగు (వాగు) డొంకల్లోనుంచి రకరకాల అడవి పూల వాసన జిమ్ముతున్నది. వాగు పొడుగునా వున్నా కన్నాల్లోనుంచి బయటకు లాగి, కడుపునిండా తిన్న ఎండ్రపీతలు అరక్కేవో, నక్కలు ఊరికే అరుస్తున్నాయి.

ఆ తోగు పొడుగూతా సుమారు పాతికెకరాల పొలం సంపాదించాడు అప్పిరెడ్డి ఇంత చేస్తే ఆ పాడు అడవిళో ఎండుకొచ్చింది! ఏం పూనుకు తిందామని!" అన్నారో అప్పిరెడ్డి బంధువర్గం మొదట్లో.

"మీకేం తెలుసు! తలుచుకుంటే బంగారం పండిస్తాను!" అనుకున్నాడు అప్పిరెడ్డి అనుకున్నట్లే చేశాడు చివరకు.

మొదట్లో అక్కడున్న పొదలు, గడ్డిదుబ్బులు వాట్ని తీయించి మొదలుపెట్టాడు వ్యవసాయం అయిదారు ఏళ్ళకి, అడవికోళ్ళు, దుప్పులు, ఎలుగుబంట్లు తిరిగే ఆ ప్రదేశాన్ని మిరపతోట, పొగతోట యిత్యాదులు వేసి కొత్తజీవం పోశాడు. అప్పిరెడ్డికి అంత యిలిగా కలసి రావడానికి, ఆ పొలంలో బంగారం పండటానికి ముఖ్యంగా పొలం ప్రక్కనుంచే పారే ఆ వాగే కారణం అంటూంటారు. ఎందుకంటే ఎండాకాలం కూడా ఆ తోగు ఎండిపోదు. అన్ని కాలాల్లోనూ కాబలిసినంతా నీరు యీస్తూంటుంది. తను పైకి రావడానికి కారణం మరొకటి కూడా ఉందని నమ్ముతూంటాడు అప్పిరెడ్డి. ఏవిటంటే ఆ పొలంలో ఏరువాక సాగే మొదటిరోజున వాగలి కర్రకి ఏదో రాయిలాంటిది తగిలి, కర్రుకి మొక్కపోయింది. ఏదో రాయి అనుకుని గునపాలే తెచ్చి త్రవ్వేసరికి ఏవో రెండు మూడు విగ్రహాలు బయటపడ్డాయి.

"పొలంలో ఏవో దేవతలు వేలిశారు. వస్తే పైకొస్తాడు. లేకపోతే నాశనమన్నా అవుతాడు!" అనుకున్నారు ఊరంతా. అయితే అప్పిరెడ్డి పైకే వచ్చాడు. ఆ విగ్రహాన్ని పొలానికి సమీపంలోనే ఒక చెట్టుక్రింది ప్రతిష్టించి చిన్నగుడి కట్టించి పెద్ద ఎత్తున సంబరాలు చేయిస్తూంటాడు.

నగిడి మంట మరీ పెద్దది కావడం వల్ల వెనక్కి జరిగి కూర్చున్నారు ముగ్గురూ.

"నెల పొడుస్తూన్నట్టుంది దొరా..! గుట్టపై ఆకాశంలో అంతా ఎలుగు నిండి పోయింది". అంటూ అటువైపుకి చెయ్యిపెట్టి చూపించాడు రాజాలు. అప్పిరెడ్డి, లక్ష్ముడు యిద్దరూ కొన్ని క్షణాలవరకు అటువైపు చూచారు.

"పూర్తిగా పొడవనీయ్..! ఆ మోదుగచెట్టు పైకెక్కిగాని, మనకి గుట్టప్రక్కన వెన్నెల పడదు. అయినా యిప్పుడింటికెళ్ళి చేసే పనేముంది. పోయి పడుకోవటమేగా..!" అంటూ జేబులో నుంచి రెండు పుగాకు పాయలు తీసి పెద్ద చుట్టచుట్టి నగిడిలో నుంచి చిన్న కొరకంచు తీసి నోటి దగ్గరగా పెట్టి ముట్టించాడు అప్పిరెడ్డి.

"ఏదీ..! యివ్వాళ మాటుకడతామన్నారు. పోలేదేం రా...!" అన్నాడు రాజాలు నుద్దేశించి. ఈ లోపులో చెయ్య చాపిన లక్ష్ముడి వళ్లోకి రెండు పుగాకు పాయలు విసిరాడు.

"లే దొరా! పెద్ద తూటాల కోసం సింహ్రాద్రిగారు సుబ్బరాజుగార్ని పంపారు కదండీ యింకా రాలే.. మన దగ్గరున్నయి పిట్టల్ని కొట్టేవి. పులిని కొడతానికి పనికి రావంట..." అన్నాడు రాజాలు వేటంటే తనకున్న ఉత్సాహాన్నంతనీ ముఖంలో వ్యక్తం చేస్తూ..

"ఏదెలాగున్నా చాలా జాగ్రత్తగా వుండాలి! మనిషి నెత్తురు మరిగిన పులి కొట్టటమంటే మాటలు కాదు. మొన్న ఎవతెనో, అడవిలోకి పుల్లలేరుకుంటానికి వెళితే మీదపడి లాక్కుపోయిందటగా...!" అన్నాడు అప్పిరెడ్డి.

అవునండి. పాపం మన శాయన్నగాడి తల్లండి. శానా ముసిల్ది..!" "పాపం..!" అన్నాడు అప్పిరెడ్డి చుట్ట పొగను గుప్పుగుప్పున వదులుతూ ఆ మైకంలో ఏదో ఆలోచిస్తూ వుండిపోయాడు.

"యింకేంతండి– సుబ్బరాజుగారు రేపు తూటాలు తెస్తే దాని రోజు మూడిందన్న మాట.. మన సింహాద్రిగారు తలుచుకుంటే ఎంతసేపు.. దీని తల తన్నిన పులుల్ని కొట్టలేదా..? అన్నాడు లక్ష్ముడు.

అప్పటికీ నెల కొండదాటి బయటికొచ్చింది. నిటారుగా ఆకాశంలోకి వొచ్చుకుపోయిన టేకుచెట్ల ఆకుల సందులోనుంచి చంద్రుడు మెరుస్తున్నాడు. మసక మసగ్గా వెన్నెల పడుతోంది.

అప్పిరెడ్డి యింటికి పోయే ఉద్దేశంతో లేచి నిలబడ్డాడు.

"యింటికా దొరా?" అన్నాడు లక్ష్ముడు.

"ఆఁ పోతా! నెల చాలా దూరం ఎక్కినట్టుంది! యింకెందుకు? మీరు మాత్రం పొలం దగ్గర జాగ్రత్త తోట నుంచి కాపులో ఉండి. పందులు గిందులు వస్తయ్ చూస్తుండండీ". అన్నాడు అప్పిరెడ్డి చెప్పుల్లో కాళ్ళు పెడుతూ. రాజాలు మంచెయెక్కి అక్కడ పెట్టిన శాలువా తెచ్చి అప్పిరెడ్డి కిచ్చాడు. అప్పిరెడ్డి శాలువా వుంతిపిండా కప్పుకుని, మఫర్ చెవులకి బిగుతుగా చుట్టాడు.

"మరింక నే పోతున్నా జాగ్రత్త!" అంటూ మంచె గుంజకు జేరవేసిన చేతి కర్ర తీసుకొని బయలుదేరాడు.

"చానా పొద్దయినట్టుంది! నేను కూడా రానా దొర అక్కడనాక! ఆ గుట్టకాట చిరుతపులోటి తిరుగుతుందంట!" అన్నాడు లక్ష్ముడు తను కూడా బయలుదేరటానికి సిద్ధమవుతూ.

అప్పిరెడ్డి నవ్వాడు. "హారీ నీ– పాతికేళ్ళ నుంచి నలుగుతుంటే దారి. చిరుతపులి గిదతపులి అది నన్నేంచేస్తదిరా!" అంటూ ముందుకు సాగాడు అప్పిరెడ్డి. కంకి వేసి ఇప్పుడప్పుడే పాలు పోసుకుంటూన్న జొన్నచేలు, పంటకొచ్చిన మిరపతోట దాటి అడవిదారిలో పడ్డాడు.

బాగా నలిగిన బండిబాట అవడం వల్ల దారి చాలా వెడల్పుగా వుంది. అటూ యిలూ పొదలు. దూరదూరంగా ఆకాశన్నందుకుంటూన్న టేకుచెట్లతో అడవి కేరు మంటూంది. దారి పొడుగునా చెట్లు అడ్డురావడం వల్ల వెన్నెల జాడజాడలుగా పడుతోంది. పొదల్లోనుంచి ఏవో కీటకాలు, పిట్టలు వూరికే ధ్వని చేస్తున్నాయి.

పైనుంచి మంచుకురుస్తున్న వంటినిండా శాలువా వుండడం వల్ల ఏమీ అనిపించడం లేదు. కాళ్లకు చెప్పులున్నా, బండిబాట బాగా నలిగి దుమ్ముతేలి, మంచుకి తడిసి పల్లబడిన దుమ్ము చెప్పులో దూరి కాళ్ళను మొద్దుబారిస్తున్నాది. అయితే ఆ దుమ్ము పాతికేళ్ళ నుంచి అప్పిరెడ్డి కాళ్ళక్రింద నలుగుతూనే ఉంది అలానే.

చుట్టూ కమ్ముకున్న కొండలు, కురుమనే అడవుల మధ్య తెల్లబట్టల్ని చూస్తే బెదిరి, ఆడుదడూరం పారిపోయి తేరిపార చూచే అమాయకులైన మనుష్యుల మధ్య మట్టు గుడిశల మధ్య వెలసిన తన పెంకుటింట్లో కిటికీకి ఎదురుగా, దుప్పితోలు కప్పిన పడకకుర్చిలో నడుం వాల్చి ఎదురుగా కనిపించే కొండల్ని నిటారుగా పెరిగిన టేకు చెట్లను చూస్తూ అప్పుడప్పుడు అనుకుంటుంటాడు అప్పిరెడ్డి– "ఎక్కడి నెల్లూరు ఎక్కడి వ్యవహారం?" అని

మొదట కిరాణా వ్యాపారిగా ఈ ప్రాంతం పలస వచ్చి, రెండు చేతులా సంపాదించాడు. రాను రాను భూమికొని పెద్ద ఎత్తున వ్యవసాయం చేసి మోతుబరి రైతుగా చలామణి అవుతూన్నాడు అప్పిరెడ్డి.

ఎందుకింతా? ఎందుకు సంపాదించాడు?

> "నీతరం తరువాత యిదంతా ఏం చేస్తావయ్యా? బిడ్డా పాపా కూడా లేదుకదా?" అని అంటే, "నేను ఎక్కడయితే పైకి వచ్చానో, ఎవరివల్ల వచ్చానో అక్కడే, వాళ్ల కోసమే ఖర్చవ్వాలి

ఎవరికోసం? తన స్వంతం అని చెప్పుకుందుకు ఎవరున్నారు? బంధువర్గమ్మీద ఎక్కువ నమ్మకం లేనివాడు అప్పిరెడ్డి, భార్య చనిపోయి పాతికేళ్ళు దాటిపోయింది. రొట్టం, ఆస్తి చూచి పిల్లనివ్వడానికి చాలామంది వచ్చినా, ఎంచేతనో మళ్ళీ పెళ్ళి చేసుకోలేదు.

"నీతరం తరువాత యిదంతా ఏం చేస్తావయ్యా? బిడ్డా పాపా కూడా లేదుకదా?" అని అంటే, "నేను ఎక్కడయితే పైకి వచ్చానో, ఎవరివల్ల వచ్చానో అక్కడే, వాళ్ల కోసమే ఖర్చవ్వాలి తన సంపాదనంతా.. బయటికి పోదానికి వీల్లేదు..." అంటూంటాడు అప్పిరెడ్డి. నిజంగా అప్పిరెడ్డి చేసే పనికూడా అదే.

బస్తీలాంటి ముఖం మొత్తింది అప్పిరెడ్డికి. ఎప్పుడైనా తన స్వస్థలం వెళ్ళినా రెండు మూడు రోజుల కంటే ఎక్కువ వుండేవాడు కాదు. మళ్ళీ నీలికొండలు, పచ్చటి అడవులు, రకరకాల జంతువుల, పిట్టల కూతలు, కొండలోయల్లో నుంచి పారే చల్లటి తోగు నీరు– యివి లేకపోతే ఏమిటో వెలితిగా వుండేది. ఇక్కడి మనుష్యులు, ఇక్కడి వాతావరణంతోటి బాగా కలిసిపోయాడు అప్పిరెడ్డి.

పరధ్యానంగా ఏదో ఆలోచిస్తూ నడుస్తున్నాడు అప్పిరెడ్డి.

మధ్యధారిలో, బండిబాటకు ప్రక్కనుంచే రెండు ఫర్లాంగులకు పైగా వ్యాపించిన చిన్నగుట్టను చుట్టి మలుపు తిరగాల్సి వుంటుంది. అక్కడకు రాగానే ఎవరైనా కాస్త జంకుతారు. గుట్ట అంతా దట్టంగా చెట్లు, పొదలు, గడ్డిదుబ్బులు, రాళ్లకుప్పలతో నిండివుంటుంది. రాత్రులు చుట్టానికి చాలా గంభీరంగా వుంటుందా గుట్ట గుట్టమీద అడ్డురావడం వల్ల దారంతా మసక మసగ్గా వుంది. సహజంగా అంత ప్రొద్దుపోయి ఆ గుట్ట పక్కనుండి రావడానికి ఎవరూ సాహసించరు. అప్పిరెడ్డి నడకలో వేగం పెచ్చరించాడు. ఇంతలోనే పక్కపొదలో నుంచి ఏదో 'చంగ్' మని దూకిన చప్పుడై, ఏదో ఆకారం దారికడ్డంగా, సుమారు ఏభై, అరవై గజాల దూరంలో నిలబడ్డది! అప్పిరెడ్డి ఉలిక్కిపడి రక్కున ఆగిపోయాడు. శరీరంలోనుంచి వెచ్చటి పొగలు బయలుదేరి నట్టయింది. అక్కడే నిలబడి దానికేసి తేరిపార చూచాడు. అనుమానం పోయిన మీదట ఒక బెడ్డముక్క ఏరి దానిముందుకు విసిరాడు. అది బెదరి మళ్ళా పొదలోకి పారిపోయింది. "ఓస్ నక్క పోతు! దొంగముండ నన్నే బయపెట్టిందే!" అనుకొని తనలో తానే నవ్వుకున్నాడు అప్పిరెడ్డి.

ఎందుకయినా మంచిదని నడకవేగం మరికాస్త హెచ్చించాడు. ఆ గుట్టదాటి మలుపు తిరిగితే యిక అంతా బయలుగానే వుంటుంది. పెద్ద అడవి ఏమీ వుండదు చిన్న చిన్న తుప్పలు తప్ప.

గుట్టదాటి, మలుపు తిరగ్గానే దారంతా వెన్నెల పరచినట్లు కనిపిస్తుంది. దారిపొడుగుతా వున్న అడవి మల్లె పొదలు యింకా ఏవో రకరకాల అడవిపూల వాసన ఘప్పున కొడుతున్నది. ఎండిపోయిన వెలగచెట్టు కొమ్మలోనుంచి చంద్రుడు పైకెక్కుతున్నాడు. దారంతా బయలు బయలుగా వుంది.

తనకు కొద్ది దూరంలో ఎవరో వస్తూన్నట్టు చప్పుడైతే, తలెత్తి చూచాడు అప్పిరెడ్డి. వంటినిండా తెల్లడి దుప్పటి కాబోలు కప్పుకొని వుంది. నడుస్తూంటే కాలి అందెలమోత ఆ నిశ్శబ్దమైన రాత్రిలో స్పష్టంగా వినిపిస్తూంది. ఆశ్చర్యపోయాడు అప్పిరెడ్డి. "ఇంత రాత్రిలో వంటరిగా ఈ దారిన వచ్చే ఆడవారు ఎవరైవుంటారు?" అనుకున్నాడు గాని ఊహించలేకపోయాడు.

ఆ వచ్చే వ్యక్తి ఎదురుగా వచ్చే అప్పిరెడ్డిని గమనించలేదేమో తలవంచుకుని అలానే వస్తూంది. దగ్గరకు రాగానే చెప్పుల చప్పుడు వినిపించిందేమో, తలెత్తి చూచి ఎటూ కదల్లేక అలాగే నిలబడి పోయింది. అప్పిరెడ్డి దగ్గరకెళ్లి చూచి నిర్ఘాంతపోయాడు.

"ఎవరది..? నాగులు..!"

కొంచెం తొట్రుబాటు కల్గిగి తడబడ్డది.

"ఆఁ..! నే నే బాబాయి..!"

"ఒసి నీ.. అసాధ్యం..! యిదేంటి యింత రాత్రిలో ఎక్కడికి అడవిలో బడిపోతున్నావు..?"

"లేదు బాబాయ్..! యివ్వాళ మన ఆవుదూడ యింటికి రాలేదు. చూద్దామని!"

"ఆవుదూడ యింటికి రాలే! తెల్లారి వెతుక్కోవచ్చుగా యప్పుడేం తొందర? నడూ యింటికి పోదాం. ఇంత అడవిలో.. ఇంత రాత్రిలో..!"

అంతకన్న యింకా ఏమీ అనలేకపోయాడు అప్పిరెడ్డి... ఇక ఏమీ మాట్లాడలేక వెనక్కు తిరిగింది నాగులు.

"చిన్న దూడకదూ బాబాయ్! అడవిలోగాని చిక్కుపడ్డదంటే దుస్సపోతు (తోడేలు)గాని ఎత్తుకు పోద్దేమోనని, అయినా విన్నెలేగా. ఏం భయం.. రోజూ తిరిగే దారేగా?"

అప్పిరెడ్డి కొన్ని క్షణాలు వరకూ ఏమీ మాట్లాడలేదు.

"పోతే పోనీయ్. బ్రతికుంటే ఆవు రేపు తల్లితో కలిసొస్తుంది. ఇంత రాత్రిలో యిరత అడవిలో ఎక్కడెదుకుదామని. అయినా నీకు బయ మెయ్యదే నాగీ..? రేపు రాజాలు చెతుక్కొస్తాడుగా..!

"ఎవరంటే మాట్లాడవేం?"

అంతలోనే బయట మెరిసిన పెద్ద మెరుపు పరదాల్ని చీల్చుకు లోపలకు రావడం వల్ల ఆకారం స్పష్టంగా కనిపించి గుర్తుపట్టాడు.

"ఓస్ నువ్వా! 'ముచ్చాలు' పెళ్ళానివి కదూ? మరి మాట్లాడవేం?" ఆమె అప్పిరెడ్డిని గుర్తుపట్టింది.

"నేనే బాబుగారు, హుణక్యాల్కి! పాడువాన అనుకోకుండా ముంచుకొచ్చింది. అసలే నాకు మెరుపులు ఉరుములంటే భయం. మెరిస్తే కాళ్ళు ముందుకు సాగవు. కళ్ళు చీకట్లు కమ్ముతాయి. సమయానికి ఈ బంగళా దగ్గరకొచ్చాను. లేకపోతే దారిలోనే చచ్చేదను..." అంటూ కొద్దిగా ముందు మాట్లాడలేక అలాదే నిలబడిపోయాడు తలవంచుకుని ముందు ఏం జరుగుతుందో ఊహించలేక పోతున్నాడు.

ఆమె ఆపాదమస్తకం వణికిపోతూంది. తెల్లబోయి పిచ్చిపిచ్చిగా చూట్టం మొదలుపెట్టింది.

"ఏం? యింకా భయం పోలేదూ? ఏం ఫరవాలేదు.. వర్షం తగ్గిపోతుంది.."

ఆమె చేతులతో ముఖం కప్పుకుని, ముఖం అటు త్రిప్పి వెక్కి వెక్కి ఏడుస్తోంది. అదంతా కలలో జరిగినట్టుంది.

"ఛీ.. వూరుకో.. వర్షం తగ్గగానే ఇంటికెళ్ళి పోవచ్చు.. నీకేం భయంలేదు!" దగ్గరగా వెళ్ళి ముఖానికి అడ్డు పెట్టుకున్న చేతుల్ని తీసి ఊరడించాడు.

ఆమె, ఏమీ మాట్లాడలేదు..!

వర్షం వెలవగానే బయటికి వచ్చి యింటిదారి పట్టారు. మధ్య దారిలో యిద్దరూ మాట్లాడలేదు. దారిలో వాగు పొంగి, మొలలోతు నీళ్ళు ప్రవహిస్తోంటే, ఆమె నడుం చుట్టూ చేతులువేసి, వాగు దాటించాడు. దానికీ ఆమె అభ్యంతరం తెలుపలేదు.

పొలిమెర చేరుకున్న తరువాత, ఆమె యిల్లు సమీపించగానే, యింటిలోకిపోయేముందు ఆగి, కనుకొలకుల్లో నిండి చెంపమీదకు కారే నీళ్ళతో తనకేసి చూచిన చూపుల్ని తన జీవితంలో ఎన్నడూ మర్చిపోలేదు. వాటిని తన హృదయంలో ఒక ప్రక్క గుప్తంగా దాచుకున్నాడు.

తను పుంతదాల్లో నడూస్తూంటే ఎన్నోసార్లు, దారి ప్రక్కన ఉన్న మోదుగుచెట్టు మీదనుంచి పువ్వులు రాలి మీదపడేవి. మీదపడిన పూలను దులుపుకుని చెప్పు కాళ్ళతో పిప్పిచేసి పోవడం తనకు గిట్టదు. వీటిమీద ప్రత్యేకమైన అభిమానం. మమకారంతో ఏరుతాడు. మాణిక్యం విషయంలో కూడా అలాగే జరుగుతుందనుకున్నాడు.

పది కాలాలపాటు ఆ స్నేహం అలాగే సాగింది. మొదట్లో ఎడమెడంగా వున్నా తనంటే పడిచచ్చేది రానురాను. తనెంతో సహాయం చేసేవాడు. ఆర్థికంగా, మరో విధంగా కూడా సహాయపడేవాడు. ఇంతచేస్తున్నా పక్షపాతంతో కాళ్ళు, చేతులుపడి మాట్లాడలేక అలాదే నిలబడిపోయాడు తలవంచుకుని ముందు ఏం జరుగుతుందో ఊహించలేక పోతున్నాడు.

ఆమె ఆపాదమస్తకం వణికిపోతూంది. తెల్లబోయి పిచ్చిపిచ్చిగా చూట్టం మొదలుపెట్టింది.

"ఏం? యింకా భయం పోలేదూ? ఏం ఫరవాలేదు.. వర్షం తగ్గిపోతుంది.."

ఆమె చేతులతో ముఖం కప్పుకుని, ముఖం అటు త్రిప్పి వెక్కి వెక్కి ఏడుస్తోంది. అదంతా కలలో జరిగినట్టుంది.

"ఛీ.. వూరుకో.. వర్షం తగ్గగానే ఇంటికెళ్ళి పోవచ్చు.. నీకేం భయంలేదు!" దగ్గరగా వెళ్ళి ముఖానికి అడ్డు పెట్టుకున్న చేతుల్ని తీసి ఊరడించాడు.

ఆమె, ఏమీ మాట్లాడలేదు..!

వర్షం వెలవగానే బయటికి వచ్చి యింటిదారి పట్టారు. మధ్య దారిలో యిద్దరూ మాట్లాడలేదు. దారిలో వాగు పొంగి, మొలలోతు నీళ్ళు ప్రవహిస్తోంటే, ఆమె నడుం చుట్టూ చేతులువేసి, వాగు దాటించాడు. దానికీ ఆమె అభ్యంతరం తెలుపలేదు.

పొలిమెర చేరుకున్న తరువాత, ఆమె యిల్లు సమీపించగానే, యింటిలోకిపోయేముందు ఆగి, కనుకొలకుల్లో నిండి చెంపమీదకు కారే నీళ్ళతో తనకేసి చూచిన చూపుల్ని తన జీవితంలో ఎన్నడూ మర్చిపోలేదు. వాటిని తన హృదయంలో ఒక ప్రక్క గుప్తంగా దాచుకున్నాడు.

తను పుంతదాల్లో నడూస్తూంటే ఎన్నోసార్లు, దారి ప్రక్కన ఉన్న మోదుగుచెట్టు మీదనుంచి పువ్వులు రాలి మీదపడేవి. మీదపడిన పూలను దులుపుకుని చెప్పు కాళ్ళతో పిప్పిచేసి పోవడం తనకు గిట్టదు. వీటిమీద ప్రత్యేకమైన అభిమానం. మమకారంతో ఏరుతాడు. మాణిక్యం విషయంలో కూడా అలాగే జరుగుతుందనుకున్నాడు.

పది కాలాలపాటు ఆ స్నేహం అలాగే సాగింది. మొదట్లో ఎడమెడంగా వున్నా తనంటే పడిచచ్చేది రానురాను. తనెంతో సహాయం చేసేవాడు. ఆర్థికంగా, మరో విధంగా కూడా సహాయపడేవాడు. ఇంతచేస్తున్నా పక్షపాతంతో కాళ్ళు, చేతులుపడి

> "చీ..! ఊరుకో..! పిచ్చిపిల్లలా కన్నీళ్ళెందుకు..! నువ్వేమి తప్పు చేస్తున్నావని నేను అనుకోవడం లేదు..! అయితే అడవిలో పడి రాత్రులు వెళితే ప్రమాదం అందుకనే చెబుతున్నా. యింత ప్రొద్దు పోయి యింకెప్పుడూ వెళ్ళకేం..?"

కొచ్చింది.

అప్పిరెడ్డి నవ్వాడు.

నిజమే! తనుమాత్రం ఏమయ్యేవాడు అప్పుడు. ఎన్నాళ్ళనుంచో చూస్తుండేవాడు మాణిక్యాన్ని జొన్న చొప్పనెత్తి నెత్తుకుని, కాలిమెట్టెలు ఘల్లుమనేలా చెలకదారిన వస్తూంటే ఆ మోత తన గుండెల్లో మ్రోగేది. నిగ్గుతేలి బుసలుకొట్టే మెరిసేముఖం చూస్తూన్నప్పుడు ఏవో ఆశలు పుట్టుకొచ్చేవి. చెప్ప పొద మీద పూలతీగ అల్లుకున్నట్లు చిక్కగా హృదయం చుట్టూ అల్లుకునేవి "ఛీ! తప్పు– తన కిటువంటి బుద్ధులు పడుతున్నాయి..' అనుకునేవాడు ఆ భావం స్ఫురించినప్పుడల్లా.

వర్షం యింకా కురుస్తూనే ఉంది. బంగళా కప్పుమీద పెద్ద పెద్ద బండలు దొర్లుతున్నట్లు ఉరుముతోంది. గోడ అడ్డువుండటం వల్ల అక్కడ జల్లు అంతగా కావడం లేదు.

"ఇంత ప్రొద్దుపోయిందే? ఎక్కడ మంచొస్తున్నావూ? మీ అమ్మగారి వూరు వెళ్ళావా"? అన్నాడు.

"లేదండీ! మా ఆవుదూడ యింటికి రాలేదు. పొద్దుండగానే వెతకటానికొచ్చా పొద్దుపోయింది వెదికేసరికి ఆఖరికి దొరకనే లేదు. ఈ వర్షంలో ఎక్కడుందో ఏవిటో..?"

ఆమె చేతిలో దూడపలుపు పట్టుకొని ఉంది. తను బయటపడ్డ వర్షాన్ని చూస్తూన్నాడు పరధ్యానంగా. ఆమె స్తంభానికి జేరబడి ఉంది.

అంతలోనే కళ్ళు మిరుమిట్లు గొలిపేలా మెరిసి అదవంతా తృటికాలంపాటు తెల్లగా వెలిగి చీకట్లైపోయింది. ఆకాశం పగిలి ముక్కలైనట్లు ఉరిమింది. బంగళా ఆవరణలో అతి సమీపంలోనే టేకుచెట్టు కొమ్మమీద పిడుగుపడి పెళపెళమని కొమ్మ విరిగి నేల కొరిగింది..! ఆమె, హడలిపోయిన లేడిపిల్లలా ఎగిరిపడి తన మెడచుట్టూ చేతులువేసి తన కౌగిట్లో యిరికి కొమ్మసెల్లిపోయింది.

ఈ సంఘటన గుర్తుకురాగానే అప్పిరెడ్డి వెన్నుమీద ఎవరో పరిచినట్లు ఉలిక్కిపడి నడిచేవాడల్లా క్షణంసేపు నిలబడిపోయి, మళ్ళీ నెమ్మదిగా నడక ప్రారంభించాడు.

అప్పుడేం జరిగింది...? తను అమానుషంగా ప్రవర్తించాడా..? తన మానసిక ప్రవృత్తిని, తనలో రేగిన సంచలనాన్ని అదుపులో పెట్టుకోలేకపోయాడు. ఆ కౌగిట్లో ఆమెల్లో వుండే వెచ్చదనం తన నరనరాల్లోకి ప్రాకిపోయింది. శరీరంలోని ప్రతీ అణువు ఉద్రేకపడింది. ఆ ఉద్రేకం తన్ను పశువునుచేసింది.

"వాళ్ళాపోతేగాని ఆమెకు నిమ్మళంలేదు. రాగానే తమున్న బ్రతికి గుమనిళ్ళు వెంటనే కోసేలి విడిచి దూరంగా నిలబడిపోయింది. తప్పు చేసిన వాడిలా భయం, సిగ్గు ఆవరించి, తనూ ఏమీ మాట్లాడలేక అలాదే నిలబడిపోయాడు తలవంచుకుని ముందు ఏం జరుగుతుందో ఊహించలేక పోతున్నాడు.

ఆమె ఆపాదమస్తకం వణికిపోతూంది. తెల్లబోయి పిచ్చిపిచ్చిగా చూట్టం మొదలుపెట్టింది.

"ఏం? యింకా భయం పోలేదూ? ఏం ఫరవాలేదు.. వర్షం తగ్గిపోతుంది.."

ఆమె చేతులతో ముఖం కప్పుకుని, ముఖం అటు త్రిప్పి వెక్కి వెక్కి ఏడుస్తోంది. అదంతా కలలో జరిగినట్టుంది.

"ఛీ.. వూరుకో.. వర్షం తగ్గగానే ఇంటికెళ్ళి పోవచ్చు.. నీకేం భయంలేదు!" దగ్గరగా వెళ్ళి ముఖానికి అడ్డు పెట్టుకున్న చేతుల్ని తీసి ఊరడించాడు.

ఆమె, ఏమీ మాట్లాడలేదు..!

వర్షం వెలవగానే బయటికి వచ్చి యింటిదారి పట్టారు. మధ్య దారిలో యిద్దరూ మాట్లాడలేదు. దారిలో వాగు పొంగి, మొలలోతు నీళ్ళు ప్రవహిస్తోంటే, ఆమె నడుం చుట్టూ చేతులువేసి, వాగు దాటించాడు. దానికీ ఆమె అభ్యంతరం తెలుపలేదు.

పొలిమెర చేరుకున్న తరువాత, ఆమె యిల్లు సమీపించగానే, యింటిలోకిపోయేముందు ఆగి, కనుకొలకుల్లో నిండి చెంపమీదకు కారే నీళ్ళతో తనకేసి చూచిన చూపుల్ని తన జీవితంలో ఎన్నడూ మర్చిపోలేదు. వాటిని తన హృదయంలో ఒక ప్రక్క గుప్తంగా దాచుకున్నాడు.

తను పుంతదాల్లో నడూస్తూంటే ఎన్నోసార్లు, దారి ప్రక్కన ఉన్న మోదుగుచెట్టు మీదనుంచి పువ్వులు రాలి మీదపడేవి. మీదపడిన పూలను దులుపుకుని చెప్పు కాళ్ళతో పిప్పిచేసి పోవడం తనకు గిట్టదు. వీటిమీద ప్రత్యేకమైన అభిమానం. మమకారంతో ఏరుతాడు. మాణిక్యం విషయంలో కూడా అలాగే జరుగుతుందనుకున్నాడు.

పది కాలాలపాటు ఆ స్నేహం అలాగే సాగింది. మొదట్లో ఎడమెడంగా వున్నా తనంటే పడిచచ్చేది రానురాను. తనెంతో సహాయం చేసేవాడు. ఆర్థికంగా, మరో విధంగా కూడా సహాయపడేవాడు. ఇంతచేస్తున్నా పక్షపాతంతో కాళ్ళు, చేతులుపడి

> గుట్టదాటి, మలుపు తిరగ్గానే దారంతా వెన్నెల పరచినట్లు కనిపిస్తుంది. దారిపొడుగుతా వున్న అడవి మల్లె పొదలు యింకా ఏవో రకరకాల అడవిపూల వాసన ఘప్పున కొడుతున్నది.

కొచ్చింది.

అప్పిరెడ్డి నవ్వాడు.

నిజమే! తనుమాత్రం ఏమయ్యేవాడు అప్పుడు. ఎన్నాళ్ళనుంచో చూస్తుండేవాడు మాణిక్యాన్ని జొన్న చొప్పనెత్తి నెత్తుకుని, కాలిమెట్టెలు ఘల్లుమనేలా చెలకదారిన వస్తూంటే ఆ మోత తన గుండెల్లో మ్రోగేది. నిగ్గుతేలి బుసలుకొట్టే మెరిసేముఖం చూస్తూన్నప్పుడు ఏవో ఆశలు పుట్టుకొచ్చేవి. చెప్ప పొద మీద పూలతీగ అల్లుకున్నట్లు చిక్కగా హృదయం చుట్టూ అల్లుకునేవి "ఛీ! తప్పు– తన కిటువంటి బుద్ధులు పడుతున్నాయి..' అనుకునేవాడు ఆ భావం స్ఫురించినప్పుడల్లా.

వర్షం యింకా కురుస్తూనే ఉంది. బంగళా కప్పుమీద పెద్ద పెద్ద బండలు దొర్లుతున్నట్లు ఉరుముతోంది. గోడ అడ్డువుండటం వల్ల అక్కడ జల్లు అంతగా కావడం లేదు.

"ఇంత ప్రొద్దుపోయిందే? ఎక్కడ మంచొస్తున్నావూ? మీ అమ్మగారి వూరు వెళ్ళావా"? అన్నాడు.

"లేదండీ! మా ఆవుదూడ యింటికి రాలేదు. పొద్దుండగానే వెతకటానికొచ్చా పొద్దుపోయింది వెదికేసరికి ఆఖరికి దొరకనే లేదు. ఈ వర్షంలో ఎక్కడుందో ఏవిటో..?"

ఆమె చేతిలో దూడపలుపు పట్టుకొని ఉంది. తను బయటపడ్డ వర్షాన్ని చూస్తూన్నాడు పరధ్యానంగా. ఆమె స్తంభానికి జేరబడి ఉంది.

అంతలోనే కళ్ళు మిరుమిట్లు గొలిపేలా మెరిసి అదవంతా తృటికాలంపాటు తెల్లగా వెలిగి చీకట్లైపోయింది. ఆకాశం పగిలి ముక్కలైనట్లు ఉరిమింది. బంగళా ఆవరణలో అతి సమీపంలోనే టేకుచెట్టు కొమ్మమీద పిడుగుపడి పెళపెళమని కొమ్మ విరిగి నేల కొరిగింది..! ఆమె, హడలిపోయిన లేడిపిల్లలా ఎగిరిపడి తన మెడచుట్టూ చేతులువేసి తన కౌగిట్లో యిరికి కొమ్మసెల్లిపోయింది.

ఈ సంఘటన గుర్తుకురాగానే అప్పిరెడ్డి వెన్నుమీద ఎవరో పరిచినట్లు ఉలిక్కిపడి నడిచేవాడల్లా క్షణంసేపు నిలబడిపోయి, మళ్ళీ నెమ్మదిగా నడక ప్రారంభించాడు.

అప్పుడేం జరిగింది...? తను అమానుషంగా ప్రవర్తించాడా..? తన మానసిక ప్రవృత్తిని, తనలో రే

కవితా చాతుర్యానికి నిదర్శనం- చిత్తరువు పద్యద్విశతి

తెలివితేటలు ఎవడబ్బ సొమ్ము అన్నాడొక పెద్ద మనిషి. కొందరు ఎంతో తెలివిగా చేసే పనులు చూసినప్పుడు, అవును కదా అనిపించకపోదు. తెలుగు సాహితీ వికాస వేదిక వారి తాజా ప్రచురణ 'చిత్తరువు పద్యద్విశతి' చూసినప్పుడు డా॥ గన్నోజు శ్రీనివాసాచారిగారి ఆలోచనకు నేను ఒక విధంగా ఫిదా అయిపోయాను. వాట్సాప్ గ్రూపుల్లో వచ్చిన చిత్రాలు చూసి వాటిపై అక్షరాలను జల్లి ఆటవెలది పద్యాలతో ఆడుకున్నారంటే అతిశయోక్తి ఏమాత్రం కాదు. 216 చిత్రాలను ఎన్నుకున్నారు. వాటిపై కడు రసవత్తరంగా పద్యాలు అల్లారు. ఒక యువతి నెత్తిమీద బరువు పెట్టుకుంది. అది బాధిస్తూ వుంది. ఒక చేత్తో ఆ బరువును పట్టుకుని మరో చేతిలో బడిలో బిడ్డను పట్టుకుని నడుస్తూ వుంది. కవి ఆమె ఓర్పును మెచ్చుకోవడమే గాక, బ్రతుకు

ప్రతులకు: డా॥ గన్నోజు శ్రీనివాసాచారి, అచల నిలయం,టీచర్స్ కాలనీ, మహబూబ్ నగర్-509 001. సెల్:8555899493

భారమైనా సరే బయమేమీ లేదని రాసిన కవి ఆలోచనా సరళిని అభినందించాల్సిందే మరి. ఒక్క కాలేవుంది అతనికి. కానీ సైకిలు తొక్కుకుంటూ వెళ్తున్నాడు. ఈ చిత్రానికి కవి కవితలో, భావి జీవితాన ప్రగతి సాధించగా సైకిలెక్కి తొక్కు సాధకుండు,కాలు లేకయున్న కార్యాలు నేరవేర్చు' అంటూ ఆత్మ స్థైర్యాన్ని నింపేలా కలం కదపడం బాగుంది. మరో చిత్రంలో ఒక ముదుసలి అవ్వను ఒక వానరం తన చేతినెత్తి ఒక ముదుసలి అవ్వను ఒక వానరం తన చేతినెత్తి ఆమె చేతిని పట్టుకుని ముచ్చటిస్తోంది. ఈ వానరం మానవత్వంతో, తోడూ నీడా లేక గోడు గోడున ఏడుస్తున్న ఆమెను మురిపెంగా ఓదార్చిందని ఎంత బాగా రాసుకొచ్చారో ఈ కవి. కన్నతల్లి కన్న ఘన దైవమేలేదు. సురలకైన్ భూమి సురులకైన, అమ్మ నాన్నలిలలో ఆరాధ్యం దేవుళ్ళు చిత్తరువని తెల్పు చిన్న మాట అంటూ తల్లీ బిడ్డా వున్న చిత్రానికి అద్భుతమైన వ్యాఖ్యానం అందించారు. ఇలా దాదాపు అన్ని చిత్రాల కవితలూ మనలకు ఎంతగానో అలరిస్తాయి. కవిత చదువుతూ పదే పదే బొమ్మవైపు చూడకుండా వుండలేక పోవడం, కవి గారి చాతుర్యానికి నిదర్శనంగానే చెప్పాలి. మున్నుడిలో డా॥ పొద్దుటూరి వారు అన్నట్లుగా కవి ఆటవెలదుల తోటి సయ్యాటలాడారు. ఈ పద్య ద్విశతిని డా॥ గన్నోజు శ్రీనివాసాచారి డా॥ కపిలవాయి లింగమూర్తిగారికి భక్తి పూర్వకంగా అంకితం ఇవ్వడం అభి నందనీయం. గన్నోజు గతంలో అయిదు గ్రంధాలను రచించారు. హెచ్.బి. విశ్వవిద్యాలయంగారిచే తెలుగు సాహిత్యంలో గౌరవడాక్టరేట్ పురస్కారాన్ని కూడా అందుకున్నారు. ఎన్నుకున్న చిత్రాలకు సముచితమైన వ్యాఖ్యా ఆటవెలదుల సందించిన శ్రీనివాసాచారి గారు ప్రశంసార్హులు.

- డా॥ పులివర్తి కృష్ణమూర్తి,
సెల్: 99490 92761

పుస్తక సమీక్షలు

మంచి మాటలతో 'శ్రీ సాయి శతకము'

సచ్చిదానంద సమర్థ సద్గురు సాయినాధ మహారాజాయ నమః సాయిబాబా వారి దర్శనానికి షిర్డీ వెళ్ళాలంటేనే స్వామివారి పిలుపు రావాల్సిందే అంటూ నమ్ముతారు. అలాంటిది ఏకంగా శ్రీసాయినాధుడిపై శతకం రాయాలంటే సాయి అనుగ్రహం మెండుగా దండిగా వుండి వుండాలి మన దాసరి శ్రీనాథగౌడ్‌గారికి. అందుకే ఈ శతకానికి మకుటం, 'సకల సుగుణాధామ, సాయినాధ' అంటూ పద్యాల్లో సాయి తత్వాన్ని అద్భుతంగా ఒక సుభాషితాల దొంతరగా అందించారు. చాలా పద్యాలు సుభాషితాల్లాగా వున్నాయి. ధనము యున్న నేమి దానమ్ము చేయక, కూడ బెట్టనేల కుడువకుండ, దాచిదాచి



ప్రతులకు:
దాసరి శ్రీనాథ్‌గౌడ్
1ఎ, 120/20, ఆర్.ఆర్.నగర్
తిమ్మాపూర్,, మంచిర్యాల జిల్లా.

తుదకు దండుగపాలగు' అంటూ దానధర్మాదులు అవసరంగా చెప్పుకొచ్చారు. మాటలను పొదుపుగా వాడాలనీ, సాటి మనిషిని తెల్పుకుని, నీతిగా వుండాలనీ, అలా లేనప్పుడూ వారి మాటలు ఏనాటికీ నిలువవనీ చెప్పారు. ఆలుమగల మధ్యన అనుమానాలుండరాదన్నారు. కీచులాడుకోవడం వలన కీడు కలుగుతుందన్నారు. ఒకరినొకరు అర్థం చేసుకొని ఓర్పుతో ఉండాలంటారు భార్యాభర్తలు. భర్త మనసెరిగి భార్య వుండాలంటారు. ఆ విధంగానే తల్లిదండ్రుల మనసెరిగి తనయుడు మసలుకోవాలన్నారు. నీతిలేనివారి నీడను చేరరాదన్నారు. దయాగుణంలేని వారి దరికి చేరకూడదని కూడా చెప్పారు. నీచుల వద్దకే నీచుడైనవాడు చేరతాడనీ, నీతిగలచోట వాడెప్పుడూ నిలువలేడనీ, పంది బురదనే ఇష్టపడుతుందిగానీ, పన్నీరును గాదయా అంటారు శ్రీనాథ్‌గౌడ్‌గారు. గౌడ్‌గారు కవి, రచయిత, జానపద గాయకులు, ధ్వని అనుకరణ కళాకారులు, కాంగోడ్రమ్స్ వాయిద్య కళాకారులు, వ్యాఖ్యాత, ఎన్నో బిరుదులు, ఎన్నెన్నో సన్మానాలను అందుకున్నారు. సంగీత సాహిత్య సుధావాహిని సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు, శ్రీసాయినాధ శతకము ఒక విధంగా మంచి మాటల పుస్తకమే.

- డా॥ పులివర్తి కృష్ణమూర్తి,
సెల్: 99490 92761

గాయం
మాయం-
క్షమించి ఆదరించిన చివరకు ప్రేమదే జయం.
-టీ.డీ.కస్తూరి , హైదరాబాద్

చెట్టా
పట్టా
జంటగా తిరిగేస్తుంటే పొట్ట గడిచేది ఎట్టా!
-యన్.కే. నాగేశ్వరరావు, పెనుగొండ.

మాత
పిత
తల్లిదండ్రులను సేవించుట తనయుల ప్రథమ బాధ్యత
-ఎం.ఏ. గఫార్
ఉప్పునుంతల నాగర్ కర్నూల్ జిల్లా

పంచుతాను!
ఉంచుతాను!!
పర్యావరణం కోసం బాధ్యతగా
మొక్కల్ని పెంచుతాను!!!
-మన్నవ సుధాకర్ , విజయవాడ.

భక్తి
రక్తి
సరియైన రీతిలో జీవిస్తేనే కలుగును ముక్తి
-లలితావర్మ , హైదరాబాద్

అల్పము
అనల్పము
జీవితకాలమెంతైనా సాధించిన
కీర్తి పరిధవిల్లును శతకల్పము!
-మామిడాల శైలజ, వరంగల్

నలుపు
తెలుపు
వర్ణం ముచ్చటగొలుపు -మంచితనమే మందిని కలగలుపు!
-ఆచంటి శ్రీనివాసరావు , తెనాలి.

జడుపు
ముడుపు
కన్నీళ్లు గుండెల్లోకి జారి మనసును తడుపు
-వి నాగమణి, హైదరాబాద్



ఇవిగో వివిధ కవుల సప్తపదులు

దూరాలు
తీరాలు
కొత్త ప్రపంచాలలోకి అడుగిడేస్తదుకు
తెరుచుకున్న ద్వారాలు.
-భమిడిపాటి వెంకటేశ్వర రావు
హైదరాబాద్.

అవివేకము
దుర్వివేకము
అరుపుకు అదుపు - పలుకుకు పొదుపు వివేకము
-కృష్ణ తేజ, హైదరాబాద్

వ్యక్తి
యుక్తి
కార్యసాధనకు మనిషికి నిస్సందేహంగా
పెరుగును శక్తి
-శాంతమూర్తి , హైదరాబాద్

సత్తు
పొత్తు
మట్టిలో పోరాడుతూ వృక్షంలా ఎదుగుతుంది విత్తు
-సింగీతం విజయలక్ష్మి, చెన్నై

బంతి
చామంతి
జడలో పూలు తురిమిన పూలతరువు ఇంతి.
-భాగ్యశ్రీ ముత్యం, కొవ్వూరు.

సన్మానం
తీర్మానం
నిజమైన ప్రేమతో, మనస్ఫూర్తిగా
ఇచ్చేదే బహుమానం.
-డాక్టర్. షహనాజ్ బతుల్, హైదరాబాద్

అర్థం
పరమార్థం
తెలుసుకోకుంటే ప్రతి జీవితం అంతా అనర్థం.
-యు. వి.రత్నం, ఒంగోలు.

ఎండలు
బండలు
దప్పిక తీరడానికి కొనాలి మట్టి కుండలు
-ఉపద్రష్ట సుబ్బలక్ష్మి , హైదరాబాద్

పుట్టినరోజు
పెండ్లిరోజు
శ్రీరాముని పురస్కరించుకుని
నవమిన జరుపుకుంటాము పండుగరోజు
-మాధవి మేళ్ళచెర్వు , గుంటూరు

బండలు
కండలు
చేసినా కరిగించి కష్టం- వేయరు దండలు!
-జంజం కోదండ రామయ్య, జమ్మిపాళెం

అతగాడు
ఇతగాడు
బలాలను, బలహీనతలను సమంగా
చూసేవాడే జతగాడు.
-నాగరాజు.చుండూరి, లండన్

చితుకులు
గతుకులు
అర్ధాకలితో నిండిన జీవితాలే పేదల బతుకులు
-జూలూరి శైలజ, హైదరాబాద్.

ఆకర్షణ
వికర్షణ
రెండు హృదయాలు ఒక్కటై విడిపోతే సంఘర్షణ
-ప్రసాద్ రావు, విజయనగరం.

వంగి
లొంగి
నిర్లక్ష్యపు నీడలలో మసలుతోంది వార్ధక్యం కుంగి
-ఆచార్యులు జీ వీ యస్ , నూజివీడు

గొడుగు !
తొడుగు !!
మంచినీళ్లు, కళ్ళజోడుతో బయటకు పెట్టాలి
అడుగు !!
-నేమాన సుభాష్ చంద్ర బోస్, విశాఖపట్నం.

విలువ
వలువ
బురదలో పుట్టినా-దానిని అంటించుకోదు కలువ
-కామేశ్వరి వాడ్రేవు, రాజమండ్రి

షట్ పదులు

పవరుకై ప్రతి నాయకుడూ
వల్లెవేసేది వాగ్దానాలే!
గద్దె లెక్కాక వినాయకుడై
గడ్డిని గరిపించేది దుర్దినాలే!
ఆశలు అడుగంటిన ఓటర్లకు
ఆఖరున దక్కేది తద్దినాలే!

బస్సుల్లో- బజారుల్లో
ప్రతి చేతిలోనూ "సెల్లే!"
ఆడియోలకు-వీడియోలకు
అన్ని విధాలా చెల్లే!
చివరకు చిన్నారులకైనా
బుజ్జగింపులకు "బుల్లిసెల్లే"!

- డా॥పద్దేపల్లి కృష్ణ
సెల్: 9246541699

(3వ పేజీ తరువాయి..)

పశ్చిమాంగాన నొసట రక్తచందనం దిద్దుకుంది. చెరువుగట్టు ఎర్రబారింది. తూర్పుకొండమీద రంగు బట్టలు అరవేసినట్టుంది.

వేటకి అవసరమైన సరంజామా అంతా బండిలో ఎక్కించారు. బండి చుట్టూ పిల్లలు, పెద్దలు పోగయి ఉత్సాహంగా చూస్తున్నారు. సింహాద్రి వేటకెళితే తప్పకుండా ఏదో ఒకటి పడుతుందని వాళ్ళ నమ్మకం. అందులో పులి వేటంటే మరీ వెర్రెగా వుంటారు.

అప్పిరెడ్డి కూడా బండితోపాటుగా కొంతదూరం వరకూ వచ్చి, వాళ్ళకు జాగ్రత్తంటూ హెచ్చరించి యింటికి తిరిగి వెళ్ళిపోయాడు. అప్పిరెడ్డికి వేటంటే అంత యిష్టముండదు. తన జీవితంలో ఎప్పుడూ ఏ ప్రాణిని 'హింస' పెట్టకూడదనుకుంటాడు. తన హృదయం ఎప్పుడు అతి సున్నితంగా, పూరేకుల్లా స్వచ్ఛంగా వుంచుకుంటానికి ప్రయత్నిస్తాడు. అది తన మతం.

ఇంతకీ వేటకెళ్ళేదల్లా ముగ్గురే. సింహాద్రి, సుబ్బరాజు బండిలో పరుపు వేయించుకొని సుఖంగా ఆసీనులయ్యారు. ముందు తొట్టిలో కూర్చుని బండి తోలుతున్నాడు రాజాలు. తిరునాళ్ళలో కొన్న ఎర్రపంచె, గీతల చొక్కా వేశాడు. పాతదయిందని పెద్దదొర యిచ్చిన సిల్కు కండువా తలకు చుట్టాడు. తీర్థానాకి పోతున్నవాడిలా మరీ ఉత్సాహంగా వున్నాడా రోజు.

ఊరి పొలిమేర దాటగానే, జొన్నచొప్ప ఎత్తుకుని ఎదురుగా నాగులు వస్తూంటే బండివేగం కాస్త తగ్గించాడు. చెమటపట్టి వాడిపోయిన ముఖం నలిగి పోయిన మోదుగు పువులా వుంది. తలలోవాడి పోయి జారిపోతూన్న నీలిగోరింత చెండు భుజం మీద పడుతున్నది. నాగులు బండి దగ్గరకురాగానే, రాజాలు బండాపి మాట్లాడాలను కున్నాడు. కాని బండిలో చిన్నదొరవాళ్ళు ఉండడం వల్ల అది సాధ్యమయిందికాదు. కళ్ళతోటే మాట్లాడి నవ్వాడు రాజాలు. బండి దూసుకొని పోతూంటే తెల్లపోతూ అక్కడే నిలబడి బండికేసి చూస్తూండిపోయింది నాగులు. బండిలో సింహాద్రి నవ్వుకున్నాడు. నాగులు కళ్ళల్లో కళ్ళు పెట్టి చూచాడు. నిర్లక్ష్యంగా చూచింది నాగులు. ఆ చూపులతోటే అందాన్నంతా త్రాగివేస్తూన్నట్టు చూచాడు. అదేమీ సింహాద్రికి కొత్తకాదు. చిటారు కొమ్మల్లో పెట్టిన తేనెపట్టును చూస్తూ చెట్టుకింద కూర్చుని నీళ్ళు కార్చడం కొత్తేమీ కాదు సింహాద్రికి.

"కొమ్ములొచ్చిన పెద్దపులులే నేలకరుచుకొని నా కళ్ళముందు పడతాయి...నీలెఖ్ఖంత?" అన్నట్టు చూచి, మెలితిరిగిన సన్నటి మీసంమీద చెయ్యివేసి కన్ను గిల్లి నవ్వాడు సింహాద్రి. నాగులు ఒళ్ళు ఝల్లుమంది. చెడ్డ అసహ్యం పుట్టుకొచ్చింది. "యింకా సిగ్గు రాలేదే.. ఛీ..!" అనుకుని వెంటనే గిరుక్కున వెనక్కితిరిగి యింటిదాకి పట్టింది నాగులు.

సుబ్బరాజుకి సైగచేస్తూ అట్టహాసంగా నవ్వాడు సింహాద్రి. ఇదేమీ పట్టించుకోకుండా బండి తోలుకుపోతున్నాడు రాజాలు.

రాత్రి పన్నెండు దాటింది.

నిశీథంలో అడవంతా కీరుమనే ధ్వనిలో మునిగి అతి గంభీరంగా వుంది. అప్పుడప్పుడే చెట్ల సందుల్లోంచి చంద్రుడు పొడుచుకువస్తున్నాడు. చెట్టు సందుల్లోంచి 'మాటు'లోకి వెన్నెల జాడజాడలుగా పడుతోంది.

మాటులోంచి మూడు జతల కళ్ళు అతి చురుకుగా సమయం కోసం ఎదురు చూస్తూన్నాయి. మాటుకి సమీపంలో, 'ఎర'గా రాటకు కట్టిన మేకపిల్ల నిర్విచారంగా ముందు వేసిన గడ్డి మేస్తూంది.

సింహాద్రి తలకు తగిలించిన 'హెడ్‌లైటు'తీసి పక్కన పెట్టాడు బరువు వుందంటూ. డబుల్ బారల్ తుపాకీ లోడ్ చేసి వుంది.. సుబ్బరాజు అప్పుడు కునికిపాట్లు మొదలు పెట్టాడు. ఏ పొద కదిలినా రాజాలు కళ్ళుమాత్రం అతిచురుగ్గా అటు తిరుగుతున్నాయి.

సింహాద్రి తలకు తగిలించిన 'హెడ్‌లైటు'తీసి పక్కన పెట్టాడు బరువు వుందంటూ. డబుల్ బారల్ తుపాకి లోడ్ చేసి వుంది. సుబ్బరాజు అప్పుడు కునికిపాట్లు మొదలు పెట్టాడు. ఏ పొద కదిలినా రాజాలు కళ్ళుమాత్రం అతిచురుగ్గా అటు తిరుగుతున్నాయి.

సింహాద్రి దృష్టిమాత్రం మరోదిక్కు వెతుక్కుంటూ పోతోంది. కళ్లముందు ఏవేవో దృశ్యాలు సుడితిరిగి పొగమంచు తెరల్లా. క్రమ్ముకునే కారుమేఘాలలా కనిపించి మాయమవుతున్నాయి. నిగ్గుదేరిన యౌవ్వనం, పసిడి పువ్వుల సోయగం తన దృష్టిముందు.. తను సృష్టించిన జ్వాలల్లోపడి దగ్ధమైపోతూన్నట్లు వుంది. ఎన్నో అందమైన లేళ్ళు, జింకలు చెంగుచెంగున దుముకుతూ ఆ విషజ్వాలలోపడి, మంటలో కురికిన మిడతల దండులా మాడి, ఆహుతి అవుతున్నట్లు కనిపిస్తూంది.

"అందులోదే.. ఆమందలోదే ఒక లేడిపిల్ల.. చెంగు చెంగున వయ్యారంగా, అతి స్వేచ్ఛగా పరుగులు పెట్టే అందమైన లేడిపిల్ల.. అదే తనకు కావాలి. అదే తను పన్నిన ఉచ్చులో పడాలి. ఎన్నోసార్లు పట్టుకుంటానికి దగ్గరగా వెళ్లేవాడు. రకరకాల విషజ్వాలల్ని పుట్టించి మీదకు వదిలేవాడు. ఏం జరిగేది? వెనుక కాళ్ళతో ఎదురు కొమ్ము పగిలేలా తన్ని పారిపోయేది..? ఎక్కడికి- ఎక్కడికి పోయేది..? నవనవలాడే గడ్డి మైదానాల్లోకి. ఘుమఘుమలాడే పూలవనాల్లోకి, చల్లచల్లని

"ఊరి పొలిమేర దాటగానే, జొన్నచొప్ప ఎత్తుకుని ఎదురుగా నాగులు వస్తూంటే బండివేగం కాస్త తగ్గించాడు. చెమటపట్టి వాడిపోయిన ముఖం నలిగి పోయిన మోదుగు పువులా వుంది"

సెలయేళ్ల చెంతకు ఏపుంతలోనో, తన 'ప్రియుడి'తో స్వేచ్ఛా విహారం చేస్తూ హాయిగా వుండేది..!" అది చూస్తున్నంతసేపు తన హృదయం వేయికళ్ళు చేసుకు చూచేది. ఆ చూపులో నుంచి ఏదో బడబాగ్నిలాంటిది పుట్టేది. ఆ జ్వాలల్లో పడి తన హృదయం ఎప్పుడూ కాలిపోతూంటుంది. ఎప్పుడూ ఉడికిపోతూంటూంది... ఎట్లా చల్లారుతుంది? తను నిజంగా తలుచుకుంటే ఎంత..? ఆ లేడిపిల్ల ఎంత? ఒక్క దెబ్బకు తన ఒడిలో వచ్చిపడదూ!"

సింహాద్రి ఊహలు కట్టలు, గట్లు తెంచుకుని ఎక్కడెక్కడికో పోతూ వున్నాయి. పులి జాడమాత్రం యింకా లేదు. సింహాద్రి వాచీ చూసుకున్నాడు. రెండు గంటలు దాటింది.సుబ్బరాజు నిద్రకాగలేక, మాటులోనే తలక్రింద దిండు పెట్టుకొని నడుం వాల్చాడు. పొదల్లోనుంచి కీచురాళ్ళ ధ్వని తప్ప అడవంతా నిశ్శబ్దంగా వుంది. చితిమాత్రం ఎముకలు కొరికి వేస్తూంది. చెట్ల నీడల్లోనుంచి మిణుగురు పురుగులు మెరుస్తూ ఆశజ్యోతిల్లా పోతూన్నాయి. మాటుక్రింద కట్టిన మేకపిల్ల కడుపులో తల యిరికించుకుని నిద్రపోతుంది.

సింహాద్రి మళ్లీ దీర్ఘాలోచనలో పడ్డాడు. రాజీలు కళ్ళు మాత్రం చురుగా పొదల్ని గాలిస్తున్నాయి. ఉన్నట్టుండి మాటులోనుంచి ఏదో జారి క్రిందపడ్డట్టు శబ్దమయింది. రాజాలు ఉలికిపడ్డాడు. సింహాద్రి ఉలిక్కిపడ్డట్టే పడ్డాడు.

"లైటుపడ్డట్టుంది, దొరా క్రింద...! మీ చెయ్యి తగిలిందా!"

"ఊఁ! ఎట్లా యిప్పుడు" అన్నాడు సింహాద్రి క్రిందపడ్డ లైటు కేసే చూస్తూ "దిగి తేనా?" అన్నాడు. రాజాలు చెట్టుదిగటానికి సర్దుకుంటూ. ఈ మాట అనగానే సింహాద్రి ఎందుకో ఒళ్ళు ఝల్లుమంది. గుండె వేగంగా కొట్టుకుంది. "పులొస్తే?"

యింతలోనే ఎక్కడొస్తుంది దొరా.. అంత సేపటి నుంచి లేంది- వచ్చినా తుపాకి బారు చేసి వుంది గా.. ఏం.. భయం?" అంటూనే నెమ్మదిగా చెట్టుదిగాడు రాజాలు. ఈ గొడవేమి తెలియకుండానే మత్తుగా నిద్రపోతూన్నాడు సుబ్బరాజు.

రాజాలు చెట్టుదిగి, క్రిందపడ్డ లైటును సమీపించి వంగి, నేలమీద లైటును తియ్యబోయాడు అంతలోనే. మాటులోనుంచి నిశ్శబ్దాన్ని చీలుస్తూ, అడవంతా మారుమ్రోగేలా 'ధన్..ధన్' మని రెండుసార్లు తుపాకీ ప్రేలింది! మాటులో నిద్రపోయే సుబ్బరాజు త్రుళ్ళిపడి లేచాడు. మాటుక్రింద మేకపిల్లకు కంగారుపుట్టి తాడుతెంచుకు ఎటో పారిపోయింది.

మాటు క్రింది రాజాలు గుండె చేత్తో పట్టుకుని, ముద్దలా చుట్టుకుని అక్కడే నేలకొరిగిపోయాడు..!! మైమరిచి నిద్రించే భూదేవి వెన్ను 'కళుక్కు'మంది..పీడకలలో, అక్కడ నాగులు గుండెల్లో ఎవరో బలంగా కత్తి గుచ్చినట్టె, వెర్రికేక పెట్టి లేచి కూర్చుండిపోయింది.

అతి భయంకరమైన వాతావరణం తృటికాలం మెరుపులా మెరిసి, మళ్ళీ అడవిలో నిశ్శబ్దం ఆవరించుకుపోయింది. త్రుళ్ళిపడి లేచి సుబ్బరాజు, భుజానికి ఆన్చిన తుపాకిని దించే సింహాద్రిని చూచి తెల్లబోయాడు.

''ఏం జరిగింది సింహాద్రి! పులిగాని వచ్చిందా..?"

సింహాద్రి కొన్ని క్షణాలవరకు మాట్లాడలేదు. దొంగతనం చేసి పట్టుబడ్డవాడిలా గుండెలు అతి వేగంగా కొట్టుకోవడం మొదలుపెట్టాయి. హృదయంలో ఒక ప్రక్కనుంచి చెప్పరాని భయం బల్లెంతో పొడుస్తూన్నట్లు బాధ పడుతున్నాడు. అయినా నెత్తిమీదనుంచి పెద్దబరువు దించినట్లు తేలిగ్గా నిట్టూర్పు వదిలాడు.

"ఏమీ లేదు. లైటుజారి క్రిందపడితే,తేవడానికి చెట్టు దిగాడు. అంతలోనే తుపాకీ దానంతటే పేలిపోయింది...!"

సుబ్బరాజు నమ్మలేకపోయాడు. ఏదో అనుమానం కలిగింది. ఇటువంటి అఘాయిత్యం ఎందుకు జరిగిందో ఊహించలేకపోయాడు. సింహాద్రిలో యిటువంటి అమానుషం, క్రౌర్యం వున్నాయని ఎప్పుడూ అనుకోలేదు. ఒక వ్యక్తిని నిలువునా కాల్చే సాహసంవుందని ఏనాడూ ఊహించలేదు. సుబ్బరాజుకి కర్తవ్యం ఏవిలో బోధపడలేదు. ఎదురు ప్రశ్న వెయ్యబుద్ధి కాలేదు.

"మరి యిప్పుడెట్లా? వూర్లో తెలిస్తే...! యింటి దగ్గర ఏమని చెప్పడం?" అన్నాడు సుబ్బరాజు.

"తెలియడం...!" గంభీరంగా నవ్వాడు సింహాద్రి. "యిక్కడ నువ్వూ నేనూ తప్ప యితర ప్రాణిలేదు. నామీద నీకు విశ్వాసం వున్నంత కాలం తెలియడమనేది అసంభవం..!"

సుబ్బరాజు కళ్ళల్లోకి సూటిగా చూచి నవ్వాడు సింహాద్రి. ఆ చూపుల్లోని భావం ఆ మసకచీకట్లో అంత స్పష్టం కాలేదు సుబ్బరాజుకి.

సుబ్బరాజు ఏమీ మాట్లాడలేదు. హృదయంలో చెప్పరాని క్షోభ బయలుదేరింది. మౌనంగా తలవంచుకుని, మోకాళ్ళమీద ఆన్చి, రెండు కన్నీటి బిందువులు రాల్చాడు సుబ్బరాజు. అవి సింహాద్రి లాంటి పాపపు కంటికి కనిపించవు. కనీసం అవి ఆ తావుల్లోకి రావడానికి సిగ్గుపడతాయి.

అప్పటికి తెల్లవారురుఝాము కావస్తూంది. దూరంగా అడవికోళ్లు కూస్తున్నాయి. ఎక్కడో దూరంగా నక్కలు మోరచాచుకుని అరుస్తూన్నాయి. తెల్లగా ప్రకాశించే చంద్రుడు చెట్లగుబురులోంచి, నేలమీద పడివున్న రాజాలు శవంమీద చల్లటి వెన్నెల కురిపిస్తున్నాడు. ఆకాశంలో నుంచి తీతువుపిట్ట అర్చుకుంటూ తూర్పుదిశగా ప్రయాణమై ఎగిరిపోతోంది.

సింహాద్రి తుపాకి భుజానికి తగిలించుకుని మాటు దిగాడు. సుబ్బరాజు అతన్ని అనుసరించాడు. ఇక సుబ్బరాజు కర్తవ్యమాల్లా సింహాద్రి చెప్పినట్టల్లా నడుచుకోవడమే..!

తెల్లవారింది. గూడెం అంతా పొగమంచులో మునిగి మత్తుగా మేల్కొంది. రాత్రి మాటులో రాజల్ను పులి మీదపడి లాక్కుపోయిందనే వార్త గూడెం అంతా మ్రోగిపోతున్న..!

ఊరు వూరు వచ్చి అప్పిరెడ్డి యింటిముందు మూగారు. నాగులు ఈ వార్తవిని యింట్లోనుంచి బయటకు వస్తూ విరుచుకుపడి మూర్ఛపోయింది. ఆ మూర్ఛల్లా ఎంతో సేపటికిగాని తేరి, మాటా మంతీ లేకుండా వెర్రిచూపులో పడిపోయింది.

"దీనికి ఆ వార్త వినగానే మతి దెబ్బతిని వుంటుంది...!' అన్నారు.

అప్పిరెడ్డి పైపంచతో కళ్ళద్దుకుంటూ గోడకు జేరబడి దీర్ఘాలోచనలో మునిగివున్నాడు. సింహాద్రి మాత్రం ఏదో కట్టుకథను గ్రామస్థుల దగ్గర చెప్పుకుపోతుంటే అంతా వింటున్నారు కళ్ళప్పగించుకుని.. చిట్టచివరకు గ్రామస్థులు, అప్పిరెడ్డి వగైరాలంతా ఒక నిర్ణయానికి వచ్చిరాజాలు శవం అన్నా దొరుకుతుందేమోనని ఆశతో అడవంతా గాలించడానికి బయలుదేరాడు మిట్ట మధ్యాహ్నానికి.

"ఇదిగో.. యిక్కడే లైటు క్రిందపడ్డది.. దిగొద్దంటుండగా చెట్టుదిగాడు దాన్ని తేవడానికి.. అంతలోనే పులి వచ్చింది పొదలోనుంచి.. లైటు అందుకుని మళ్ళీ గబగబా మళ్ళీ చెట్టెక్కుతుండగా మీదబడి క్రిందపడగొట్టి లాక్కుపోయింది...! నేను రెండు దెబ్బలు కూడా వేశాను. ఆయువుపట్టున తగల్లేదు.. ఆ కంగారులో మొత్తం మీద పులికి దెబ్బ తగిలే వుంటుంది...!"

చెప్పుకుపోతున్నాడు సింహాద్రి. అంతా నిట్టూరుస్తుంటే సుబ్బరాజు మాత్రం మౌనం దాల్చాడు. లోలోన ఏదో బాధ గుండెను పెనవేస్తూంటే పైకి కనబడనీయకుండా దాచుకుంటున్నాడు.

ప్రొద్దువాలే వరకూ వెదికారు. రాజాలు శవం ఎక్కడా కనిపించలేదు. అంతా నిరాశతో గూడానికి తిరిగి వచ్చేశారు. "ఇంతపనీ జరిగిన తరువాత ఆ పులిని ప్రాణాలతో వదలగూడ"దన్నారు గ్రామస్థులు. విధిలేక మళ్ళీ ఆ రాత్రే మాటుకట్టాల్సి వచ్చింది సింహాద్రికి.

మళ్ళీ అదేమాటు.. అదే ప్రదేశం. నిర్దాక్షిణ్యంగా అతి క్రూరంగా బలి అయిన ఒక అమాయకుడి వేదిరక్తంతో తడిసిన ఆ మాట్టిమీద. అదే చెట్టుమీద మాటు.. మాటులో సింహాద్రి, సుబ్బరాజు కూర్చుని వున్నారు. క్రితం రాత్రి జరిగిన సంఘటనలు పదే పదే సింహాద్రి కళ్ళముందు తిరుగుతున్నాయి. ఎందుకో ఈ రోజు మాట్లోవుంటే గుండెల్లో భయం భయం వుంది సింహాద్రికి ఎవో దృశ్యాలు కళ్ళముందు ఆడుతున్నాయి.

అడవంతా అంధకారంలో మునిగివుంది ఇంకా అప్పటికి వెన్నెల రాలేదు. 'కేరు'మని ధ్వనించే ఆ అరణ్యంలో భయంకరమైన కటిక చీకటిలో ఏవో భయానక దృశ్యాలు కనిపిస్తూన్నాయి. అడవి దయ్యాలు తలలు విరబోసుకుని కోలాహలంగా సవ్వడి చేస్తూ ఘల్లుఘల్లుమని మాటు చుట్టూ నృత్యం చేస్తున్నట్లు కనిపిస్తున్నది. సింహాద్రి కళ్ళముందు.

మళ్ళీ మాటులోకి ఎందుకువచ్చాడు తను...? తను వేసుకున్న పథకం గత రాత్రితో తీరిపోయింది. గ్రామస్థుల నమ్మకం కోసం వచ్చాడు. నిజంగా పులి వచ్చినా రాకపోయినా తనకేమి అభ్యంతరంలేదు.

త్రుటికాలంలో అడవిలో మళ్లీ నిశ్శబ్దత ఆవరించింది. అడవంతా శోకించే వనదేవత కౌగిట్లో యిరికి ఆ మసక వెన్నెల్లో మత్తుగా నిద్రపోతూంది పొదల్లో, ఎండుటాకుల మీద మాత్రం ఏదో ఈడ్చుకుపోతున్నట్లు 'బరబర"మని శబ్దమవుతూంది.

ఎన్నడూ లేంది ఈనాడెందుకో గుండెల్లో భయంభయంగా వుంది. పీడకలలా వికృత దృశ్యాలు కనిపిస్తూ తన్ను భయపెడుతున్నాయి. తను గతరాత్రి పాపకార్యం చేశాడు దానికి పరిహారంగా ఏ నాగుబామో చెట్టు ఎక్కి తన్ను కాటువేస్తే..? రాజాలు దయ్యమయి తన పీకనులిమి చంపేస్తే..

సింహాద్రి ఊహలు మళ్ళీ కట్టలు త్రెంచుకుని ఎటో పోతున్నాయి. అర్థం లేకుండా సన్నగిల్లిపోతున్న ధైర్యాన్ని కూడగట్టుకుని నిలుపుకుంటున్నాడు. సుబ్బరాజు మాత్రం విధిలేక కునికిపాట్లు పడుతూ మోకాళ్ళలో తలదూర్చి పడుకుని వున్నాడు.

ఒంటరిగా అడవిలో నిశాచరుడిలా నిద్రరాక ఏవో గతస్మృతులు బాధిస్తోంది. అట్లాగే మేల్కొని యోచనలో పడిపోయాడు సింహాద్రి.

క్రితంరాత్రి ఒక వ్యక్తిని నిలువునా ప్రాణాలు తీశాడు... ప్రాణాలు తియ్యడం తనకు కొత్తకాదు.. ఏమంత కష్టమైందీ కాదు.. తుపాకి 'కమాన్' నొక్కితే చాలు తన అమితంగా వాంఛించే దానికోసం తను ఏపని అయినా చెయ్యడానికి వెనుదియ్యడు. ముఖ్యంగా ఒకనాడు తనల

తోటమాలి కానుక

కథ

నరసింహపురం పాఠశాలలో చదువుతున్న పిల్లలు కొందరు కలిసి మామిడి తోటకు బయలుదేరారు. వారు తోటకు చేరుకొని అక్కడి తోటమాలిని తమకు మామిడిపళ్ళు కోసి ఇమ్మని కొన్ని డబ్బులను ఇచ్చారు. ఆ తోటమాలి సంతోషించి ఆ చెట్టును ఎక్కి వారికి తీయనైన మామిడి పండ్లను కోసి తలా రెండు పండ్లను ఇచ్చాడు.

ఆ తోటమాలి తాత అందరికీ రెండు పండ్లు ఇస్తే రాముకు ఏకంగా నాలుగు పండ్లను ఇచ్చాడు . అది గమనించిన మిగతా పిల్లలు " తాతా! ఇది అన్యాయం . మేము నీకు డబ్బులు ఇస్తేనే మాకు తలా రెండు మామిడి పండ్లను ఇచ్చావు. కానీ రాముకు మాత్రం నాలుగు పండ్లను ఇచ్చావు. బహుశా నీవు మరచినావేమో! అతడు కూడా మాలాగే మేము ఇచ్చినంత డబ్బునే ఇచ్చాడు . ఈ రాముకు ఆ పండ్లను ఎందుకు ఎక్కువ ఇచ్చినట్టు?" అని అడిగారు.

అప్పుడు తాత "ఈ రాముకు నేను కావాలనే అతనికి కానుకగా రెండు పండ్లను ఎక్కువ ఇచ్చాను. అతడు ఒక మంచి పని చేశాడు. అందువల్లనే అతనికి రెండు పండ్లను అదనంగా ఇచ్చాను" అని అన్నాడు. అప్పుడు వారు " తాతా! మాకు తెలియని అతడు చేసిన మంచి పని ఏమిటో చెప్పరాదూ!" అని అడిగారు. తాత మాట్లాడుతూ " నేను మొన్న తోటకు వచ్చేటప్పుడు దారిలో ఒక పశువు ప్లాస్టిక్ కవర్లను తినబోయింది . అది గమనించిన రాము వెంటనే పరిగెత్తి ఆ కవర్లను దానికి దొరకకుండా చేశాడు . అక్కడ ఉన్న చొప్పగడ్డి తెచ్చి దాని ముందర వేశాడు. అంతేకాదు. అక్కడ ఉన్న ప్లాస్టిక్ కవర్లను తీసి దూరంగా పడవేశాడు. అది మంచి పని కాదా ! మీరే చెప్పండి !"అని అన్నాడు .

అప్పుడు వారు " సరే తాతా! ఆ మిగతా మంచి పనులు ఏమిటో మాకు చెప్పండి. మేము కూడా చేస్తాం"అని అన్నారు. అప్పుడు తాత " ఆ విషయం మీ పాఠశాలలోని మాస్టారును అడగండి . ఆయన మీకు చెబుతారు . మంచి పనులను చేస్తే ఎవరైనా మీకు అడగకుండానే కానుకలను ప్రేమతో ఇస్తారు . నేను అదే చేశాను "అని అన్నాడు . తర్వాత పిల్లలు తాతతో " తాతా! ఇక మేము కూడా రాములాగే మంచి పనులు చేస్తాం . అందరి చేత మంచి పిల్లలని అనిపించుకుంటాం "అని అన్నారు అప్పుడు తాత సంతోషించి వారి డబ్బులు కూడా వారికి వాపస్ ఇచ్చాడు. " "అయ్యో తాతా! ఈ డబ్బులు మీరే ఉంచుకోండి " అంటూ తిరిగి ఇవ్వబోయారు. కానీ తాత వాటిని తీసుకోవడానికి నిరాకరించాడు. ఆ పిల్లలు ఎంత బ్రతిమిలాడినా ఆ తాత ఆ డబ్బును తిరిగి తీసుకోలేదు . తర్వాత తాత "మీరు మంచి పని చేసి రండి . మళ్ళీ మీకు మామిడి పండ్లను నేను బహుమతిగా ఇస్తాను "అని అన్నాడు. సరేనన్నారు పిల్లలు.

-సంగనభట్ల చిన్న రామకిష్టయ్య
9908554535

ఆంధ్రప్రదేశ్‌కు అక్షర హారతి!

2014లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణ వేరుపడి 13 జిల్లాల నవ్యాంధ్రప్రదేశ్ ఏర్పడి- ఇప్పుడు 26 జిల్లాలతో పునర్విభజన కారణంగా.. 26 జిల్లాలతో రూపొందిన విశాల ఆంధ్రప్రదేశ్ ఔన్నత్యాన్ని.. తెలుగు దానం ఉట్టిపడేలా ఆంధ్ర ప్రదేశ్ రచయితల సంఘం **"మన ఆంధ్రప్రదేశ్"** పేరుతో ఓ కవితా సంకలనాన్ని వెలువరించారు. ఆంధ్రప్రదేశ్ సంస్కృతి సంప్రదాయాలను.. గొప్పదనాన్ని చాటి చెప్పేందుకు.. భవిష్యత్ తరాల వారికి ఆంధ్రప్రదేశ్ వారసత్వ సంపద పట్ల ఓ అవగాహన కలిగించేందుకు 2018లో విజయ వాడలో 'మన ఆంధ్రప్రదేశ్" అంశంపై ఏక దిన కవి సమ్మేళనం నిర్వహించి.. ఆరోజు కవులు చదివిన కవితల్ని ఏర్చి, కూర్చి "మన ఆంధ్రప్రదేశ్" కవితా సంకలనాన్ని ఆంధ్రప్రదేశ్ రచయితల సంఘం వెలువరించారు. ఈ సంకలనంలోని కవితలు ఆంధ్ర ప్రదేశ్ చారిత్రక, భౌగోళిక, ఆర్థిక, సాంఘిక, సామాజిక, రాజకీయ, విద్యా, సాహిత్య, సాంస్కృతిక రంగాల్లో తనదైన శైలిని పాటిస్తూ.. తెలుగుదనం ఉట్టిపడేలా ఓ ప్రత్యేక ముద్రను వేసుకుంటూ కొనసాగుతున్న తీరు తెన్నులను ప్రతిఫలింపజేస్తూ కవులు ఆంధ్ర ప్రదేశ్‌కు అక్షరహారతి పట్టారు. సాహిత్యమే తమ శ్వాసగా భాసిల్లి.. జీవితాంతం సాహితీ రంగానికి సేవలందించిన స్వర్గీయ శ్రీ బి. హనుమారెడ్డి గారికి అంకితమివ్వడం అన్ని విధాలా సమర్థనీయంగా ఉంది. సోమేపల్లి వెంకటసుబ్బయ్య, చలపాక ప్రకాశ్‌లు ఆంధ్రప్రదేశ్ రచయితల సంఘం రథ సారథులుగా ఉండి ఈ సంకలనానికి జీవం పోశారు. అయితే ఈ మధనే సోమేపల్లి వెంకటసుబ్బయ్యగారు కూడా ఈ లోకాన్ని విడిచిపోవడం అత్యంత బాధాకర సంఘటన అయినా.. వెంకట సుబ్బయ్యగారు చలపాక ప్రకాశ్ గారికి అందించిన సహకారం.. సాహితీలోకానికి ఆంధ్రప్రదేశ్ రచయితల సంఘానికి చేసిన కృషి సదా స్మరణీయం.. విభిన్నమైన ఆంధ్ర ప్రదేశ్ సంబంధమైన కవితా వస్తువు లతో 77 కవితలు ఈ సంకలనంలో కొలువుదీరాయి.

ఇక్కడి ప్రతి మట్టి రేణువు సత్తువ కలిగినదే.. ప్రతి కొమ్మా చేవ గలిగి నదే అంటూ ఆంధ్రప్రదేశ్‌ను అను భవాల ఖిల్లా అంటూ కొనియాడుతూ డా॥ వి.ఆర్. రాసాని తమ కవితకు రూపమిచ్చారు.

ఇవ్వాళ.. ఎన్ని జిల్లాలున్నది లెక్కకాదు.. నాడు ఆంధ్రోద్యమంలో.. అసువులర్పించిన నక్షత్రాలెన్నన్నదే లెక్కకు అందని వెలుగు రేఖలు అని డా॥సి.భవానిదేవి పేర్కొంటే..

ఎగరేసిన ఎర్ర బావుటాల నీడ లో.. ఎగిసిపడే తిరునాళ్ళ ప్రభలు.. చిన్నప్పటి జ్ఞాపకాల సందడిని ముందుకు తెస్తున్న ఆంధ్రప్రదేశ్ బహుపరాక్ అంటూ పొత్తూరి సుబ్బారావు తమ కవితను కొనసాగించారు. అందరినీ అలరించే ఆకాశవాణి అంటూ వసవల హరికృష్ణారెడ్డి రాస్తే.. రాజమహేంద్రవరంలో జీవించడం గొప్పవరం అంటూ ఎస్.ఆర్. పృథ్వి తమ కవితను తీర్చిదిద్దారు. ఒకనాడు గొప్ప పర్యాటక కేంద్రంగా వెలుగిందిన ఆంధ్ర... మళ్లీ.. పూర్వ వైభవానికి ఎప్పుడు నోచుకుంటుందో అంటూ కోవూరి పుష్పాదేవి పేర్కొంటే.. ఒక ఆకుపచ్చని అనుభవం.. మన ఆంధ్రం అంటూ మరోచలం తమ కవితను రాశారు. నవ్యాంధ్రప్రదేశ్ యొక్క ప్రాశస్త్యాన్ని కొత్తపల్లి బంగారరాజు ఆవిష్కరిస్తే.. ఉండవల్లి గుహల అద్భుతాలను యం.ఎస్. శాయిబాబు అక్షరీకరించారు. తెలుగు తల్లి వైభవాన్ని ఘాలి లలితా ప్రవల్లిక చాటిచెబితే.. తెనాలి ఘనతను యం.వి. రఘునాథరావు తమ కవిత ద్వారా తెలియజెప్పారు.

అనకాపల్లిలో బౌద్ధ విహార కేంద్రంగా వెలుగొందుతున్న బొజ్జన్న కొండ గొప్పదనాన్ని మాధవీ ననారా.. రాస్తే- ఉషోదయాల సాగరతీరం విశాఖ.. సదా నన్ను మురిపించే నా ప్రియ ముదిత అంటూ టి. సాంబశి వరావు తమ కవితను తీర్చిదిద్దారు. చెఱుకుపల్లి గాంగేయశాస్త్రి నవ్యాంధ్రా నమో నమః అంటూ వందనాలు సమర్పిస్తే.. గర్తపురియని పేరుగన్న గుంటూరు సీమను డా॥ రమణ యశస్వి తమ కవిత ద్వారా తెలియజెప్పారు.

ప్రత్యేక హోదాయే లక్ష్యంగా, స్వర్ణాంధ్రే ధ్యేయంగా ముందుకు సాగుదామని తాడినాడ భాస్కర్ పిలుపునిస్తే.. కళల కాణాచి మా తెనాలి అంటూ కారంచేటి వెంకట చంద్ర విజయకుమార్ స్వాభిమానాన్ని చాటుకున్నారు.

దేనికైనా తెగించే అగ్నికణాలం నవ్యాంధ్ర నిర్మాణ పునాది రాళ్ళం అంటూ ఘంటా విజయకుమార్ పేర్కొంటే ఉత్తరాంధ్ర సంస్కృతంటే.. ఉవ్వెత్తున ఎగిసే కెరటమే చెయ్యెత్తి జైకొట్టే నినాదమని పి. లక్ష్మణ్‌రావు తేల్చి చెప్పారు.

బోజంకి వెంకటరవి సింహాచల వైభవాన్ని చాటిచెబితే.. అమరావతి రాజధాని మనది.. ఆంధ్రప్రదేశ్‌కు నాంది అంటూ చెన్నాప్రగడ వీఎన్నెస్ శర్మ రాశారు.

కవులకు కాణాచి కావ్యాలు సృజి యించి.. భావకుల కవిత్రయ మన తిక్కన సోమయాజి.. ఎందరో మహా మహుల స్మృతి పథముల సింహపురం సుందర స్వప్నాల సాకార సారూప్యం అంటూ సింహపురి వైశిష్ట్యాన్ని తెలుపుతూ పాతపాటి హరనాథ్ ప్రసాద్‌రావు రాస్తే.. త్యాగాలతో.. ఉద్యమాలతో అమరవీరుల నెత్తుటి ధారలతో పురుడుపోసుకున్న పుణ్యభూమి, ఈ నేలకు దండం పెడతానంటూ..పి.వి. రమణకుమార్ తమ కవితను రూపుదిద్దారు. అన్నంపెట్టే అన్నపూర్ణ ఆంధ్రప్రదేశ్ మనది అంటూ చిత్రాడి కిషోర్‌కు మార్ పేర్కొంటే.. ప్రకాశం జిల్లా గొప్పదనాన్ని మద్దిరాల శ్రీనివాసులు తమ కవిత ద్వారా తెలియజెప్పారు. బంగరు బందరు, సుందర బందరు.. అందరి మనసులు గెలిచిన బందరు అంటూ మచిలీపట్నం (బందరు) గురించి గుడిపూడి రాధికారాణి తమ కవితను తీర్చిదిద్దితే.. మా కోనసీమ- కూనసీమ అంటూ శిష్ట సత్య రాజేశ్ తమ కవితను రాశారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వనితల కట్టు-బొట్టు గురించి డా॥ కామండూరి కృష్ణ పేర్కొంటే.. గత వైభవ చిహ్నాలను టి.వి. రెడ్డి ఏకరువు పెట్టారు.

సమత, మమతలకు.. ఆత్మీయ అనురాగాలకు నిలయం మా అనంత అంటూ అనంతపురం వైభవాన్ని కె.ఎల్లారెడ్డి తెలియచెబితే.. గంజి కరువు చేసిన గాయాన్ని హృదయ వేదనగా మరిచిన ఓ.. అక్షర త్రామి కుడా అంటూ పెన్నేటి పాట సృష్టికర్త విద్వాన్ విశ్వంను కొనియాడుతూ ఆకుల రాఘురామయ్య తమ కవితను రూపుదిద్దారు.

తెలుగు తల్లీ! కల్పవల్లీ!! రైతు క్షేత్రంబున చరణ పీఠంబునీకు అంటూ నవ్యాంధ్రప్రదేశ్‌కు ప్రణతి అంటూ తుపాకుల ప్రసాద్‌రావు రాస్తే.. ఆంధ్రజాతి వైభవాన్ని ములుగు లక్ష్మీమైథిలి తమ కవితలో ఆవిష్కరించారు. చిత్తూరు జిల్లా వైభవాన్ని జి. రామమోహనరెడ్డి, చిత్తూరు శోభను డా॥సి. నారాయణస్వామి, తమ తమ కవితల్లో పేర్కొంటే.. ఆంధ్రప్రదేశ్ వైతాళికులను స్మరిస్తూ అన్నంరాజు వేణుగోపాల శ్రీనివాసమూర్తి రాస్తే.. డా॥ ఆర్. విఠలరావు ఆంధ్రప్రదేశ్ ఘనమైందని పేర్కొన్నారు. ఆటవెలది పద్యాల్లో ఆంధ్రప్రదేశ్ నేడు- నాడు-రేపు అంటూ చావలి సాంబ శివశర్మ రాష్ట్ర ఘనతను తెలిపారు. ఏక చిత్రపురం (చంద్రగిరి గుట్ట) గురించి ఎ. దత్తాత్రేయశర్మ పేర్కొంటే.. పింగళి భాగ్యలక్ష్మి నవ్యాంధ్ర జయగీతికకు రూపమిచ్చారు. తెలుగుతల్లికి మల్లెలమరిన శంకరం బాడి, తెలుగుభాషకు వన్నె తెచ్చిన గిడుగు రామమూర్తిని తలుచుకుంటూ శ్రీమతి పి. మోహనాశేఖర్ తమ కవితను రాశారు.

నా నేలపై నీకెప్పుడూ చుక్కెదురే
కళారూపాలకు కొదవలేని కరువు సీమ
రసజ్ఞత చావని నా నేల.. నా రాయల సీమ!

అంటూ ఎల్.ఆర్. వెంకటరమణ తమ సాహోరే- చిత్రకారుడా కవితను ప్రారంభిస్తే.. డా॥ వేదాల గాయత్రీదేవి జయహో అమరావతి అంటూ నడుస్తున్న చరిత్రను తమ పద్యాల్లో ఆవిష్కరించారు. రాయలసీమ.. మాది చారిత్రక సీమ అంటూ కయ్యూరు బాలసుబ్రహ్మణ్యం రాయల సీమ వైభవాన్ని అక్షరాల్లో బంధిస్తే.. గుడి గోపురాల ఆధ్యాత్మిక పీఠం- మా చిత్తూరు జిల్లా అంటూ డా॥. ఎమ్. కన్నయ్య నాయుడు తమ కవితను రూపుదిద్దారు. నిండుపున్నమి చంద్రుడు- సరస్వతి పూజారి అంటూ పాతూరి నాగభూషణాన్ని, జె. అశోక్ కుమార్ కొనియాడితే.. గాలి సత్యనారాయణ అమరావతి గీతానికి తీర్చిదిద్దారు. ఇంకా ఈ సంకలనంలో ఆంధ్రప్రదేశ్ సంస్కృతీ వైభవాన్ని చాటు చెబుతూ.. డా॥ఎస్. సత్యప్రసాద్, ఆళ్ళ నాగేశ్వరరావు, ఎస్.ఎం. సుభాని, బి.వి. శ్రీనాథ్, డా॥వి. రఘుపతి, కనుమ ఎల్లారెడ్డి, టి. సోమశేఖర శర్మ, అణి విళ్ళరామం (ఆ,రా), రాజబాబు కంచర్ల, ప్రభాశాస్త్రి జ్యోష్యుల, ముదిగొండ సీతారా మమ్మ, డా॥ రవీంద్ర, వి. ఉమా మహేశ్వరి, డా॥ గల్లా మాధవీ లత, యామినీదేవి కోడే, కందికొండ రవికిరణ్, బి. కుమార్‌రాజు, వేలూరి కౌండిన్య, ఎమ్.ఆర్.వి. సత్యనారా యణ మూర్తి, పాటిబండ్ల కోటేశ్వర రావు, వేముల తిరుపతిరెడ్డి, షేక్ మస్తాన్‌వలీ, బి.ఎల్.ఎన్. శాస్త్రి, అబ్బాస్ అలి ఎస్.కె, తదితరులు రాసిన కవితలు ఈ సంకలనానికి శోభను కూర్చాయి.

ఇలా ఆంధ్రప్రదేశ్ ఘనకీర్తిని తలుచుకుంటూ ఆంధ్రప్రదేశ్‌కు అక్షర హారతి పట్టారు- చారిత్రక అంశా లను పొందుపరుస్తూ.. సంస్కృతీ సంప్రదాయాలను ఆవిష్కరిస్తూ రాయబడిన ఇందలి కవితల్లో పాఠ కులు కవిత్వాంశ కోసం వెతక కుండా.. ఆయా కవులు ప్రకటించిన నవ్యాంధ్ర ఘనతను ఓసారి స్మరించు కుంటే సరిపోతుంది. ఇందలి కొన్ని కవితలు మినీ వ్యాసాలుగా రూపుదిద్దుకొన్నప్పటికీ.. ఆయా కవులకు నవ్యాంధ్ర ప్రదేశ్ పట్ల గౌరవాభిమానాలను అభినందించి తీరుతాం.



ప్రతులకు: ఆంధ్రప్రదేశ్ రచయితల సంఘం, పోస్ట్ బాక్స్ నెం. 5-11-57/1-32, 2వ అంతస్తు, జె.ఆర్. కాంప్లెక్స్, రాజక వీధి, విజయవాడ- 520 001. సెల్: 92474 75975

- దాస్యం సేనాధిపతి
సెల్: 94405 25544

తగ్గి చూడు !!

పంతం పట్టింపులెందుకు సొంతవారితో..
కొంతైనా తగ్గిచూడు ఆనందమెంతుందో !!

కోపతాపాలేవీ శాశ్వతమే కాదు కదోయ్..
అందరూ నావారే అనుకుంటే చాలోయ్ !!

అపజయాలపాలయ్యానని వెరవబోకు..
అపజయమంటే విజయానికి తొలిమెట్టు !!

చుట్టుముట్టిన కష్టాలకు భయపడబోకు..
కష్టమైనా ఇష్టపడుతూనే భరించాలోయ్ !!

జీవితం అంటేనే ఒక జారుడు మెట్లబల్ల..
ఎక్కేమెట్టు జారితే అడుగు వెనక్కివెయ్ !!

ఒక్క అడుగు వెనక్కివేస్తే ఓడినట్టుకాదు..
వేసే ప్రతీ అడుగునీ ముందడుగే అనుకో !!

వెనక్కు లాగితేనే బాణం లక్ష్యాన్ని చేరేది..
వేటాడే పులికూడా వెనుకడుగే కదా వేసేది !!

కలిసిరానివేళలో వెనకడుగు తప్పుకాదు..
ఎవ్వరికైనా ఏదో ఒకప్పుడిది తప్పబోదు !!

-పేరిశెట్టిబాబు,
9247170800

దుర్నీతి!

కరుకు గుండెలవాడు
కుకీల భామలు
గుండెలవిసేలా
యేడ్చినన్ వినడేల!

వలువలూడ్చి వాడు
విలువల జంపేను
మానవత్వము నింక
మంటల్లో గలిపేను.

భారతీయత నేడు
భగ్గున మండేను
నిప్పురవ్వలెగసి
నిన్ను మండించదా...

పిచ్చి పట్టిన కోతి
నిచ్చ వచ్చిన రీతి
గెంతులాడిన యట్లు
నర్తించు టేలరా!

ఆలుబిడ్డలు లేర
అమ్మ నాన్నలు లేర
అంతుపట్టని విధంబు
నలుగుటేలా....!

రాష్ట్ర మేగతి
యేది పురోగతి
రోగ కారక క్రిముల
నార్పి వేయు గదర!

భయానకపు దృశ్యాలు
నీచమైన కృత్యాలు
త్రాష్టులకే చెల్లునురా
భగ్గున నువు
మండుదువురా...!

రాజకీయపు వర్గ పోరున
రమణులంతా సమిధలా...
నీకు నీవే బలై పోయిన
త్యాగ మూర్తిగ నుండి
పోదువు!

-యెనిశెట్టి
గంగా ప్రసాద్.
9866447234

వదలని మత్తు

మందు మత్తు
ప్రేమ మత్తు
పేకాటమత్తు
అన్ని మత్తుల
కన్న పెద్ద మత్తు
వదలని మత్తు
అదే మతం మత్తు...
కత్తి కంటె పదు నైనది
మిత్తికంటె భయ మైనది
చిత్తాన్ని పరుగులు పెట్టిస్తుంది
ధ్యాస ధ్యానం వివేకం లో
మతం మతలబు మారు
సహనం సమానత జ్ఞానం లో
మతం కాంతిమయమగు
శాంతిపవనాల తోననే సాగాలి
సర్వమానవాళి గౌరవం పొందాలి

-రేడియమ్
9291527757

పుస్తక సమీక్షలు

సామాజిక స్పృహతో కవిత్వాలు- 'నిశ్శబ్ద స్వప్నం'

నేను అనుభవించిన ప్రతి సందర్భమూ ఒక గొప్ప వాక్యం కావాలని, ఒక విషయాన్ని అందంగా చెప్పడం కవిత్వానికి మాత్రమే సాధ్యపడుతుందని, ఈ ప్రపంచాన్ని మార్చగలదని నా ధృడ విశ్వాసం అంటూ మొదట్లోనే 'నా మాట'లో చిత్రాడ కిషోఽ కుమార్ తన మనస్సులోని మాటలను చెప్పేశారు. ఇక, అవే భావనలతో వారి కవితలూ సాగా యని మనం వేరే చెప్పుకోనవసరం లేదు. ఇక ఈ కవి ఈ నిశ్శబ్ద స్వప్నాన్ని ఆవేదనతో, చెమర్చిన కళ్ళతో నిశ్శబ్దంగా.. వారి మాతృమూర్తికి అంకితం ఇవ్వడంతో బాటు తాను రాసుకున్న అక్షరాలు వారి నిజాయితీకి అద్దం పట్టాయి. నాకు జన్మనే కాదు, పునర్జన్మలు ఇచ్చినా అమ్మకు ఒక్క ఆనందాన్నీ తీర్చలేకపోయాను అంటూ హృదయాంతరాల్లోని ఆక్రోశం అక్షర రూపందాల్చి బహిరంగంగా ఆ తల్లికి తన ఆవేదనను తెలియజేసుకున్న తీరు ఎవ్వరికైనా ఒక్కసారి వాళ్ళమ్మను తలపింఽజేస్తుంది. అమ్మా నన్నుక్షమించు, నన్ను ఆశీర్వదించు అంటూ ఆవేదనను వ్యక్తం చేసారు. భేష్ బాగుంది కిషోర్‌గారూ! సరే ఇక కవితల్లోకి వెళ్తే, వీరి నిశ్శబ్ద యుద్ధం కవితలో నా ఆవేశం నిశ్శబ్దం కావచ్చుగానీ నా అక్షరాలు అగ్నిలో మండే నిప్పుకణికల్లా భగభగమండుతాయి అంటాడు. అక్షరాలు నిశ్శబ్దంగా యుద్ధం చేస్తూ ప్రపంచమంతా వ్యాపిస్తాయంటాడు. మొత్తం 74 కవితలున్న ఈ కవిత్వం పుస్తకంలో కవిత్వాలకు పట్టిన పేర్లు చదివితేనే మనం ఆ రచనలో వారేం చెప్పి వుంటారో ఊహించుకోగలుగుతాము. మొదటి కవిత, వాళ్ళనెవరు కాపాడుతారు? అంటూ రాసిన కవితలో చిత్రాడవారి ఆవేదన కట్టలు తెంచుకుంది. కోర్కెలు తీర్చుకునేందుకు ఒక ఆడది, ఒక బొమ్మ, అది చిన్నదైనా, పెద్దదైనా పరవాలేదు. ఆడదైతే చాలు. గుడ్డిదైనా, పిచ్చిదైనా కామం తీర్చుకోడానికి అడ్డురాదన్నారు. వారిని ఒక్క పిడికిలి గుద్దుతో గుణపాఠం చెప్పాలని వున్నా నిస్సహాయస్థితి అడ్డొస్తుంది అంటూ మానవత్వమున్న మనుషులు రావాలంటూ ఎదురు చూసారు. వీరి ఎదురు చూపులు ఎప్పుడు ఫలించేనో మరి. ఇక అవినీతికి ఒక మందు కావాలి అన్నారు మరో రచనలో. స్పర్శ మాటలకందని మనోభాష, స్పర్శ భావోద్వేగమైన దేహభాష అంటారు. నీటి విలువను మరో కవిత నీరు- మీరు-మనం అన్న కవితలో చక్కగా వ్యక్తపర్చారు. కన్న బిడ్డల తోడులేక, కంటినిండ నిదురేపోక, నరనరాలు సహకరించక పేగు నొప్పితో బాదపడుతూ ఆశ్రమాల్లో బందీలైన వృద్ధులు బడబాగ్నిలో బతుకుతున్న జీవులు అంటూ వృద్ధుల స్థితిగతులను హృదయ విదారకంగా అక్షర రూపంలో తీర్చిదిద్దారు. ప్రకృతి అందాలలో ఒకటైన స్త్రీ అంధకారమై భూతంలా తిరుగాడుతోంది ముసుగులు వేసుకుంటూ అని కిషోర్‌కుమార్ బాదపడ్డాడు. 'ముసుగు' అన్న కవితలో. తెలుగు జాతిలో పుట్టడమే మనకో గొప్ప వరమన్నారు. కత్తికన్నా పదునైన కలాన్ని ప్రేమించాలని చెబుతూ భాషా మాధుర్యాన్ని భావితరాలకు అందిద్దాం అంటూ మాతృభాష గురించిన అభిమానాన్ని కవితల్లో వ్యక్తపర్చారు. ఇంకో కవితలో నిజమైన నిజం అంటూ ఇలా చెప్పుకొచ్చారు. అబద్దాలతో జీవిస్తూ, నిజాల్ని మాత్రం జ్ఞాపకాలుగా మిగులుకుంటూనే ఉంటాం అన్నారు. ఆచార్య కొలకలూరి ఇనాక్‌గారు అన్నట్లుగా కవిత్వాన్ని, కవితా హృదయాన్ని పుష్పలంగా పుణికి పుచ్చుకున్న ఈ కవికి నిజంగానే సమున్నత భవిష్యత్తు ఉంటుంది. ఇది నిజమైన నిజం.



ప్రతులకు: చిత్రాడ కిషోర్‌కుమార్ ఎఫ్ఓఎఫ్,8, బ్లాక్ 3,5వ ఫ్లోర్, మహేశ్వరి టవర్స్,పవర్ గ్రిడ్ ఎదరుగా, నున్న-521 212. విజయవాడ రూరల్. సెల్: 9866912906

- డా॥ పులివర్తి కృష్ణమూర్తి
సెల్: 99490 92761

సాహిత్యం, సామాజిక సేవ, విద్యారంగ వేదిక నిర్వహిస్తున్న 'బుధవారం బాద్షా' పోటీ ఫలితాలు

అడ్మిన్: రమాదేవి కులకర్ణి
8985613123

నిర్వహణ:
శ్రీమతి సత్య నీలిమ

ఆశలు చిగురించే

హృదయ బృందావనంలో
ఏదో మధురగానం జనిస్తుంది..
నిన్న లేని నేటి సవ్వడితో..
మోడు బారిన ఆశల కొమ్మలు
నూతన లేలేత కిసలయాలతో
అలంకరించుకుని
మూస్తాబౌతున్నాయి...
ఎడారిలో ఒయాసిస్సులు
పుష్కరాలు జరుపుకుంటున్నంత
సందడే ఎద లయల్లో మొదలైంది..
హరివిల్లుల హారాలను
గగనం ధరించినంత దర్పముతో
ఉపిరితిత్తుల్లో గదులు
కలువల్లా విచ్చుకుంటున్నాయి..
నిరాశ కవచాలను చీల్చుకుంటూ..
నిన్నటి కన్నీటి జలపాతాలలో
పన్నీటి ధారలు
నేడు ప్రత్యక్షమైనట్టున్నాయి..
అలుపెరగని తపస్సుకి
కరుడుకట్టిన ఏ కర్మకరిగినదో..
ధృడసంకల్పానికి దైవం
హిమంలా ద్రవించిట్టుంది..
అందుకే కాబోలు అలసిన ఆశలు
కొత్తగా రెక్కలొచ్చినట్టు
నిన్నటి చిక్కు వీడని ప్రశ్నలకు జవాబులై
వినీలాకశంలో
గర్వంతో ఎగురుతున్నాయి..
కష్టాలు శాశ్వతం కాదనుచూ..

-శ్రీదేవి సురేష్ కుసుమంచి

ఎగిరి పోతే ఎలా?

పెళ్ళి జరిగి నెల తిరగశముందే
కొత్తగా రెక్కలొచ్చాయనుకొని
ఎక్కడికో ఎగిరి పోతే ఎలా?
కన్న వాళ్ళ సంగతి గాలికొదిలేసి.
ఐన వాళ్ళనందరినీ వదిలేసి
స్వార్థముతో ఆలోచించియే
తమ సుఖాలనే వెదుకు కొని
దూరంగా ఎగిరి పోతే ఎలా?.
ఉమ్మడి కుటుంబాలలోనే
ఊరుచుండు ప్రేమ ఊటలు
వేరు పడిన మనుషులకు
ఎలా అబ్బును అనుబంధాలు.
కలిసి మెలిసి బతికిన వారికి
మమతల విలువలు తెలియు
ఆప్యాయతలతో మెలిగినచో
అనుబంధాలు గట్టిపడునుగా.
కన్న తలిదండ్రులను వదిలేసి
ఉన్న ఊరును విడిచి పెట్టియే
కొత్తగా రెక్కలొచ్చినాయనుచు
ఎక్కడికో ఎగిరి పోతే ఎలా?

-అక్కి నర్సింలు గౌడ్

కొత్తగా రెక్కలొచ్చేనా...

ఇదేమిటి?
నిన్న మొన్నటి గొంగళి పురుగుకు
ఇన్ని వన్నెలా!.
అమ్మ ఆకు చాటునుండి
పిందె లాంటి పసితనం
దోర దోరగా మారిందేమిటి!.
చిన్ని చిన్ని తారకలెన్ని పోగుపడ్డాయో?
జాబిలి అందాలతో పోటీ పడుతున్నాయి!
తడబడుతూ వేసిన బుడి బుడి అడుగులకు
రాకెట్‌లా దూసుకుపోతున్న వేగమా!.
గూటిలోని గువ్వ పిట్ట
ఏదో ఆలోచిస్తోంది..
అనంతాకాశం వైపు చూస్తూ
పాడుతోంది
కొత్తగా రెక్కలు లొచ్చెనా!
ప్రపంచంలోకి రివ్వున సాగేనా?
కాలమే చెబుతుందో...

-పురిమళ్ల సునంద
ఖమ్మం

చరవాణి మాయ

అరచేతి లో చారవాణి
అందరికీ అలవాటై పోయే
శరీరం లో భాగమై పోయే
లేకపోతే గుబులై పోయే
చరవాణి తో కొత్త రెక్క లొచ్చే.
చరవాణి లేక లోకజ్ఞానం లో
చదువులో వెనకబడి పోయే
మానసిక ఒత్తిడి ఎక్కువై పోయి
భవ బాంధవ్యాల ఉసురు తీసే
చరవాణి తో కొత్త రెక్కలోచ్చే.
చరవాణి అవసరాన్ని మించకు
ఆరోగ్యాన్నీ , ఆదమరచకు
శారీరక మానసిక ఆరోగ్యం
చేతల్లో, చేతుల్లోనే ....
ధ్యానం తో. జాగురూకత తో
విచక్షణ తో మంచి చెడూ
ఆలోచన కర్తవ్య నిర్వహణ నీదే.

-మాణిక్య లక్ష్మి
హైదరాబాద్

నటన-నమ్రత

నటన - నడతను -
నానా రకాల బాధలకు గురి చేస్తుంది
నమ్రత - నడతకు - నాణ్యత చేకూరుస్తుంది
నటన - నాగుబాములా కాటేస్తుంది
నమ్రత - నట్టింట - నవధాన్యాలను పండిస్తుంది
నటన - నగుబాట్ల పాలు చేస్తుంది
నమ్రత - నవ పారిజాతంలా అలరించేలా చేస్తుంది
నటన - నమ్మకాన్ని - నాశనం చేస్తుంది
నమ్రత - జీవన రేఖను - నందనంగా చేస్తుంది
నటన - నామోషిపాలు చేస్తుంది
నమ్రత - మనిషిని - మనీషిగా మలుస్తుంది
నటన - నీ కన్నును - నువ్వే పొడుచుకునేలా చేస్తుంది
నమ్రత - నీవుంటే వేరేకనులెందుకులా చేస్తుంది
నటన - మనిషిపైన - ఏవగింపును కలిగిస్తుంది
నమ్రత - మనిషి ఎదకు - ఏరువాక సంబరాన్ని అందిస్తుంది
నటన - మనుగడకు - తెగులు పట్టేలా చేస్తుంది
నమ్రత - మనసంతా - మధురభావాల సుమమాలలా చేస్తుంది
నటన - ప్రమాదంలోనికి నెట్టేలా చేస్తుంది
నమ్రత - ప్రమోదంలో పరవశించేలా చేస్తుంది
నటన - నల్లిలా - నలిపేసేలా చేస్తుంది
నమ్రత - గంగాప్రవాహ పారవశ్య స్నేహరేఖల - లాహిరి చేయిస్తుంది.

-లంకా వెంకట సుబ్రహ్మణ్యం
సెల్: 94404 48650


ఆహ్వానం
సాహితీమిత్రులు, విజయవాడ నిర్వహణలో...
ఉత్తర అమెరికా తెలుగు సంఘం - తానా
ప్రచురించిన
వెల్చేరు నారాయణరావు రెండు వ్యాస సంపుటాలు
తెలుగు సాహిత్యం
కొత్త కోణాలు
సంస్కృతి, భాష, చరిత్ర
పరిచయ సభ
అర్ధశతాబ్దంగా తెలుగుభాషను, సాహిత్యాన్ని పాశ్చాత్య ప్రపంచానికి
పరిచయం చేసిన వెల్చేరు నారాయణరావుగారికి అభినందన సత్కారం
బాలోత్సవ్ భవన్, రామచయ్య పార్క్ దగ్గర, విజయవాడ
ఆదివారం, 14 ఏప్రిల్ 2024, సాయంత్రం 6 గంటలకు
ముఖ

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా సాహిత్య వేదిక, దర్పణం సాహిత్య వేదిక సంయుక్తంగా ప్రతిరోజూ ఒక అంశం ఇచ్చి కవిత్వ రచన చేయిస్తున్నాయి. కవిత్వాన్ని నిరంతరం సాధన చేయిస్తున్నాయి. కవులు రాసిన పద్యాలు, వచన కవితలు, గేయాలను విశ్లేషించి; మెరుగు పరచుకోవడానికి ప్రతిరోజూ సూచనలు, సలహాలు ఇవ్వడం జరుగుతోంది. ఈ దైనందిన కార్యక్రమంలో భాగంగా 1130 వ రోజు 'ఉగాది' అనే అంశంపై పలువురుకవులు తమ కవితలను పంచుకున్నారు. 'ఉగాది' అనే అంశంపై వచ్చిన కొన్ని కవితలను 'నేటి నిజం' పాఠకుల కోసం ప్రత్యేకంగా...
-సంపాదకులు

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా సాహిత్య వేదిక & దర్పణం సాహిత్య వేదిక వాట్సాప్ సమూహం
ఏకాంశ కవిత్వం నిర్వహణ:
-డాక్టర్ రాయారావు సూర్యప్రకాశ్ రావు, 9441046839

ఏం రాయాలి?

ఉగాదీ!
నీపై కొత్తగా కవిత్వం ఏం రాయాలి?
ఎందరో కవుల
కవిత్వ వస్తువు నువ్వు
ఎన్నో కవి సమ్మేళనాలకు
ప్రేరేపణ నువ్వు
అయితే మాత్రం...
నీ పై కొత్తగా కవిత్వం ఏం రాయాలి?
వణుకుల కాలానికీ
కమిలిన కాలానికీ
సంధి గీతవు నువ్వు
రెండు కాలాల మధ్య
సన్నటి వంతెనవు నువ్వు
అయితే మాత్రం...
నీ పై కొత్తగా కవిత్వం ఏం రాయాలి?
వణుకుల జీవితాలకూ
కమిలిన బతుకులకూ
ఆశాదీపంగా నిలబడే పర్వానివి నువ్వు
వణికే జీవితాలకు వెచ్చటి దుప్పటివో
కమిలిన బతుకులకు మందు పూతవో
అయితే మాత్రం...
నీ పై కొత్తగా కవిత్వం ఏం రాయాలి?
రాజపూజ్యాలు ఎన్నో
అవమానాలు ఎన్నో
చిట్టా విప్పే భవిష్యవాణివి నువ్వు
ఆదాయ వ్యయాలకు
తరాజు పట్టే ఆర్తికవేత్తవు నువ్వు
అయితే మాత్రం...
నీ పై కొత్తగా కవిత్వం ఏం రాయాలి?
లక్షల జతల చెవులకు
కేరాఫ్ అడ్రస్ నువ్వు
ఏడాది పయనానికి
తొలి అడుగు నువ్వు
అయితే మాత్రం...
నీ పై కొత్తగా కవిత్వం ఏం రాయాలి?
ఉగాదీ!
నీపై కొత్తగా కవిత్వం ఏం రాయాలి?.
-డా.రాయారావు సూర్యప్రకాశ్ రావు

ఉగాది-క్రోధి

చైత్రమాసముశుద్ధ వైతన్య ప్రతిపద
సూర్య తేజోమయ శుభదినమ్ము
ఋతు, గ్రహ నక్షత్ర సృష్టిని లెక్కించి
సృజియించె బ్రహ్మాతా సృష్టినంత
సోమకాసురవధ శోభనమునజేసి
వేదముల్ కాపాడె విష్ణుమూర్తి
యుగముల గమనమ్ము నుర్వినితెల్పగా
నాయుగానికినాంది నవయుగాది
శిశిరము గతియించి శీతలమును తగ్గ
చెట్లునాకులురాలి చిగురు తొడుగు
చల్లదనము,నెండ సమపాళ్ళుగానుండి
పచ్చని ప్రకృతియు పరిఢవిల్లు
వనవసంతపుశోభ పలకరించెడువేళ
కోకిలమ్మలు కూయు క్రొత్త పాట
ఉప్పు,తీపి,పులుపు నొగరు,కారము,చేదు
ఆరురుచుల పచ్చడారగించ
కష్ట నష్టములన్ని కలగల్సిసుఖముగా
వాసంత పలుకుగ స్వాగతించు
తిథియు,వార,తార,కరణ దివ్యయోగ
పంచ పంచాంగ ఫలములు పఠన జేయ
కీర్తి జోతిష్య పంచాంగ స్ఫూర్తి పంచు
క్రొత్త సంవత్సరమ్మును కోరి పిలిచి.
- కనకయ్య మల్లముల

జీవితానుభవాల ప్రతీక

చైత్ర కోయిలల సరిగమలు
మామిడి పిందెల మధురిమలు
పప్పు భక్ష్యాల ఘుమఘుమలు
నూతన వస్త్రాల రెపరెపలు.
పంచాంగ శ్రవణాలు
కవి సమ్మేళనాలు
ఆదాయ వ్యయాల మీమాంసలు
రాశిఫలాల వెదుకులాటలు
రాజపూజితాలకై ఆతృతలు.
తెలుగుదనం ప్రతిబింబించే
నూతన వత్సర సంరంభాలు
శుభాకాంక్షల సంబరాలు
నూతనంలో ఉన్న ఉత్తేజమే అది
నిండా ఉత్సాహంతో పొంగే మది.
మమతానుబంధాల ఆనందాల తీపి
చిరు చిరు అలకల పులుపు
కలహాల విభేదాల కారం
అభిమానం,ఆత్మీయతల
కలగలుపు ఉప్పు
ఆత్మాభిమానం,పొగరు
నింపుకున్న వగరు
కష్టాలు,ఆవేదనలు
కలగలసిన చేదు!.
ఆరోగ్యసిరినందించే
షడ్రుచుల కమ్మదనమే
ఉగాది పచ్చడి
సుఖదుఃఖ సమ్మిళిత
జీవితానుభవాల ప్రతీకే అది!
ఆందోళనల చీకట్లను తొలగించి
ఆనందపు వెలుగులను పంచుతూ
ఏతెంచుచున్నదదిగో!
అదిగదిగో! ఉగాది!.
-చంద్రకళ దీకొండ

ఉగాది ఉషస్సులు

కాలచక్రం కాలి అందెల రవళి
వసంత ఋతువు తొలి విలాస కేళి
పచ్చని చిగుళ్ళను వనమంతా పైటేసి
బంగారు
రంగుల రేలపూల తావి ఉగాది.
సరికొత్త కాలగమన జ్ఞాపిక
మనిషిలోని మనసుకు దీపిక
నిరుటి తప్పొప్పుల చిట్టా దిద్దే పత్రిక
రేపటి ఆశల భవితకు నూతన చిత్రిక
నమ్మినవారిని
నట్టేట ముంచి అవమానించక
నీ చుట్టూ చేయూత దాపునిచ్చావో
నీ నడక పంచాంగమంతా శుభతిథే
ప్రకృతి ఒడిలో నడిచిచూడు
శ్రమయోగం ఫలిస్తుంది.
ఆరు రుచుల ఉగాది పచ్చడిలో
తెల్లని వేపపూతై చరిస్తే
సమాజ సేవే ఆభరణం
పంచభూతాల సంరక్షణమే జగతికి
మామిడాకుల తోరణం
కారం లాంటి అహంకారం తీసేస్తే
నీలోని క్రోధాగ్ని చల్లారి
మదినిండా నెలవంక పొడిచినట్లే
వగరూ ఉప్పూ సరిపాళ్ళలో చూడు
కలహాలన్నీ దూరమై
హృదయకమలం వికాసం.
నిన్నటి శోభకృతమా!
శనార్తులు
ఈనాటి క్రోధినామ సంవత్సరమా!
స్వాగతాలు
యుద్ధోన్మాద నేతల మధ్య
క్రోధం తొలగించి
శాంతి పూలు పూయించు.
-ఏడెల్లి రాములు

కొత్త ఆశలు

ఉగాది ఉవ్వెత్తున లేచింది
ఉత్తుంగ తరంగంలా
ఆనందాలను ఆశ్రయించి
ఆశల పల్లవులు చిగురించింది.
ఓ క్రోధీ!
వద్దు క్రోధం
వదిలి రా మా చెంతకు
నెయ్యం నెరిపేందుకు
కొత్తగా
సుఖసంతోషాలకాలవాలమైన
మంచి హృదయం మాది
మాతో పాటు నువ్వూ పంచుకో
పరమావధి దాటేందుకు
పరిపూర్ణ కొత్త సంవత్సరంలా.
మామిడి చిగురులతో
చిగురుల నడుమ కుహూలతో
రాగాల కోకిలమ్మపాటకి
పరవశించిన ప్రకృతమ్మ.
పరిహాసాల హాసాల నడుమ
అనురాగంతో
ఆరు రుచులను
ఆస్వాదించేందుకు రా
నైవేద్యమే నీకది.
అన్ని రకముల జీవనం
మానవుని
ఆనంద డోలికల్లో ఊగిస్తుంటే
నువ్వూ పాలుపంచుకోవడం సంతోషం
ఓ క్రోధి నామ వత్సరమా!
ఆవేశం అనర్థదాయకం
ఆనంద సౌరభాలలో
తేలియాడేందుకు రా!!.
-కె.కె.తాయారు

ఉగాదీ! నువ్వు రావొద్దు!!

రావద్దు ఉగాదీ
నువ్వు రావద్దు
మామీద కోపంతో రావద్దు
నీ పేరులోనే క్రోధం వున్నది
అమాయకులం మేం
కోపం మా మీద చూపొద్దు
ముక్కోటి దేవతలారా
మీకు మొక్కు కుంటాం
శోభకృతు పోయింది
క్రోధి వస్తోంది
మమ్మల్ని దీవినీచి
మాకు ధైర్య మీయండి
ఉగాది పచ్చడి పెడతాం మీకు
దిగులు పడొద్దు
చేదు పులుపు తియ్యన
మేం చూసుకుంటాం
సరైన కాలనీలో వానలు రప్పించి
ఎండలు లేకుండా మమ్మాదు కోనీడి
బీదసాదలకు అనుకూల మవ్వండి
తగినంత తిండి దండిగా పెట్టండి
పంటలను పనీడినీచి
పశుసంపదను పెంచి
వృత్తి వ్యాపారులు విత్తమార్జన చేసి
పన్ను కట్టే విధానం విధిగా తెలపండి
పిల్లలకు చదువులలో
విజయాన్ని చేకూర్చి
ఉద్యోగ అవకాశం అందరికి కల్పించి
పెళ్లిళ్లు పేరంటాలు భారీగా పెంచనీడి
హచ్చుగా వెచ్చగా
జగమంతా స్వేచ్ఛగా
సంవత్సరానికి సరిపడ
సరకులను నింపండి
ఆరు రుచులను
నువ్వు రావద్దు
-ఎ.రాజ్యశ్రీ

నా కలం శపథం!

ఉగ్ర స్వరూపంతో అగ్గగ్గలాడించే
గా..దెలు నిండని
దిగులు గుండెలు బండలుగా మారే
ది...క్కుతోచని బిక్కమొహాలతో
ఉక్కిరిబిక్కిరి జనాలు.
ఓక్రోధీ!
నీకెందుకు చెప్పాలి స్వాగతం!
గతం మేలు
ధుమధుమ ముటముట
టమాటా మొహంతో
శనికి నాల్గు పదవులు కట్టబెట్టి
కుజుని మూల కూచోబెట్టే యత్నం.
అందుకే
నాకలం నిన్ను పొగడదు
వేపచెట్టు చీడతో
నిలువెల్లా ఎండే
మామిడి చేదుగా అన్పించే
ఉగాది పచ్చడి దినుసులు
మంగళయాన్ లో పయనం.
బియ్యం బరువెక్కే
అష్టావధానం శతావధానాలు
వినే తీరుబడి ఓపిక లేక
వారిని
గౌరవించే సంస్కారం లేని కాలం.
ఢమాఢం వాద్యాలఘోషలో
అర్థం కాని సినీగీతాల హోరులో
కాకులు లేని చోట
కోకిల పాటలు విన్పడని
కాంక్రీటు జంగిల్ లో నివాసాలు
అడుగంటుతున్న
మా ఆశల జలాశయాలు
కడుపునింపని కాకర కబుర్లు
భగభగమండే ఎండల్లో నిను
పొగిడే బదులు
వైరాగ్యంతో శివోహం అంటే పుణ్యం
ఇదే నాకలం శపథం.
-ఎ.రాజ్యశ్రీ

రమణీయ క్రోధికి స్వాగతం

విప్పారిన వేప పువ్వుల
ఆకుపచ్చని మామిడి పిందెల చాటున
శ్రావ్యమైన తన స్వరంతో
కుహూ కుహూ అని కోయిల కూస్తుంటే.
చైత్రమాస పాడ్యమి నాటితో
ప్రారంభమయ్యే ఉగాది ప్రజలందరినీ
సుఖ సంతోషాలను కలుగ చేయడానికి
అనురాగ, ఆప్యాయతలతో
కలసి మెలసి ఉండటానికి
షడ్రుచుల ఉగాది పచ్చడి స్వీకరిస్తే
సంవత్సరమంతా
రమణీయంగా ఉంటుందని
సాహితీ జగత్తు సమాజకల్యాణం కొరకు
పాటుపడుతుందని
శోభాయమాన ప్రకృతి
సుఖ సంతోషాల దర్పణమే
అన్న దానికి ప్రతీకగా
రాబోయే క్రోధి నామ ఉగాదికి
స్వాగతం..!!.
- అయ్యల సోమయాజుల ప్రసాద్

ఉగాది పచ్చడి

భిన్నత్వంలో ఏకత్వమే
మానవత్వం
సమాజంలో సమైక్యతనే సామరస్యం
అన్ని మతాలలో
సందేశమే ఆధ్యాత్మికం
అన్ని రుచుల సమ్మేళన
ఉత్సాహమే ఉగాది.
చేదు జ్ఞాపకాలను విడుస్తూ
పులుపు పునరాలోచనలు చేస్తూ
కారం మిరియాలు నూరక
తీయని పలకరింపుల కలయికనే
ఉగాది.
చైతన్యాన్ని కల్పించే చైత్రమాసం
తెలుగు సంవత్సరాది
ఆనందమే ఉగాది
పరమార్థాన్నీ తెలిపే
పంచాంగశ్రవణమే ఉగాది.
మానవ జీవిత మోక్షఫలానికి
సంస్కార వ్యక్తిత్వ సాఫల్యానికి
కర్మ బంధాల జీవన్ముక్తికి
జన్మ ఫల రాశుల సందేశమే
ఉగాది.
కందాయ ఫలంతో
కర్మలు ఆచరించు
ఆదాయ వ్యయాల ఫలాలతో
వ్యవహరించు
నవ గ్రహాల
సంచార గమనాన్ని గమనించు
ఆధ్యాత్మిక జీవనముతో
లక్ష్యాన్ని నెరవేర్చే ఉగాది.
షడ్రుచుల సంగమమే సంయవనం
షడ్గుణాల సంయవనమే సంతోషం
అరిషడ్వార్గాల అరికట్టడమే
ఆనంద ఉగాది
పంచభక్ష్య పరమానందమే ఉగాది.

ధరలనెప్పుడు అదుపులో ఉనీచండ
యుద్ధాలు మాన్పించి
సభ్యతను పెంచండి
ఉచితాలు తగ్గించి
బాధ్యతలు పెంచనీడి
యువతకు కష్టార్జితం కానుకగ నీయండి
బావి భారత భవిష్యత్తుకు
బాటగా నిలిచి
అందరికీ ఆమోదయోగ్యంగా
చైత్ర శుద్ధ పంచమినాడు
వసంతనీలా వచ్చి
ఆమనిలాగా అందరికీ
అనందాలని పంచనీడి.
-కందుకూరి మనోహర్

ఆగం కావొద్దు

యుగం నాంది!
సృష్టి ఆది!
ఉగాది -యుగ ఆది!!.
కాల ధర్మం విడువక
ప్రకృతి ఆకృతి పట్టించుకోక
కోకిలలు
లేత చిగుళ్ళు
నులివెచ్చని గ్రీష్మాలు
ఉహూ...
వచ్చేసింది
బ్రహ్మ ఆదేశించినట్లు
శ్రీ -క్రోధి పేరుతో
కోపం
తాపం
పాపం
పర్యాయ పాదాలు
వల్లిస్తూ...
శ్రీ శోభకృతును
చూస్తూ నవ్వేస్తూ
జాతిపై ఉరిమి..ఉరిమి
చూస్తూ...
తన ప్రతాపాన్ని
పూర్తి ప్రవేశం కాకుండానే
మొదలెట్టింది
క్రోధ క్రీడ
తనకు వినోదం
అయితేనేమి!
పంచాంగం
జాతక బ్రహ్మ విజ్ఞాన స్వరం
చెబుతునే ఉన్నరు
శాంతి.. విచక్షణ.. క్షమా...
శుభ ఆయుధాలు
సమకూర్చుకోమని
క్రోధిలో క్రోధంగా
మారకుండా
జీవన సమరం చేయమని
గెలుపును చేపట్టమని./
-జె.నరసింహారావు

చక్ర సంచయనం

అమావాస్య చీకట్లు
కమ్ముకొస్తున్నాయ్
ఇది కృష్ణపక్షమే మరి !!
ఆ నిశిధిలోనే కదా!!
నక్షత్రాలు పోటీపడేది
వెలుగుల విలువ తెలిసేది !!
దీపపు పురుగులోలే
దీపం చుట్టూ ఒక్కటై మూగేది.
ఆనందబాష్పాలని
తెలియాలంటే....!!
హృదయపు గట్లు
తెంచుకొని పొంగే కన్నీళ్ళు
తెలియాలి కదా !!
సుఖాన్నంటుకొనే దుఃఖం
బాధని పట్టుకొనే సంతోషం..
బొమ్మాబొరుసే కదా జీవితం...!!.
నింగినేలని గుర్తిస్తేనే కదా!!
నేలమీద నిలబడేది
దేహం మట్టిముద్దని ప్రేమించేది.
నిన్న, రేపు అర్థమైతేనే కదా!!
నేడు జీవించేది
చుట్టూ నలుగురితో నడిచేది
స్వప్నంలో చూసేది స్వర్గం కాదు,
నీవే సాక్షిగా స్వర్గం దించటమే
సత్యం.
ఈ సంచయన చక్రంలో
నీ పుట్టుకతో పాటు ప్రతీదీ...
పరివర్తన చెందుతూనే ఉంది.
మరి
ఏది నూతనం..?
ఏది పురాతనం...?
ఏది గతం..??
ఏది భవిష్యత్తు..??
గతిస్తున్న దాన్ని గమనించటం....
గమనించిన దాన్ని గుర్తించటం...
ప్రకృతికి నీవే ప్రతిబింబంగా
ప్రవర్తించటం జీవితం .
ష్లవలో పరిమళించిన వత్సరం
శోభకృత్ లో శోభాయమానమై
క్రోధి నామ సంవత్సరంగా
నీ పాపాల లెక్క తేల్చి,
క్రోధాన్ని కుమ్మరించ వస్తుందా !!
క్రోధం వల్ల కలిగె
నష్టాలను, కష్టాలను
వివరించ వస్తుందా...!!
రావమ్మా!! రావమ్మా!! క్రోధి
అజ్ఞానాన్ని తొలగించగ
నీవే మా బోధి.
కమ్మని కోయిల కూతలా..
స్వచ్ఛమైన శ్వేత వర్ణ వేప పూతలా..
షడ్రుచుల సమదృష్టితో స్వీకరించమనే
పసందైన పండుగ పచ్చడిలా....
అచ్చంగా రావమ్మా!!
క్రోధి వత్సరమా!!
క్రోధి నామ సంవత్సరమా.....!!!.
-పద్మ ఉప్పల

మమతలతో మనసు మార్చుకో
మంచి మార్గాలు అన్వేషించుకో
మానవ ధర్మాలను నేర్చుకో
మన ఉగాది పచ్చడి చేసుకోనే ఉగాది.
-గుండవరం కొండల్ రావు

నేల గుండె ఎండిన తాటి బుర్రలా ఉంది!

-మహాకవి డా॥ కత్తి పద్మారావు
9849741695

నేల బీటలు వారుతోంది.
సూర్యుడు భూమి పొరల్లోకి జొరబడి వేడెక్కిస్తున్నాడు.
జనం గొంతులెండి చుక్క నీటి కోసం
తపన పడుతున్నారు.



కుండ నెత్తిన పెట్టుకుని
మైళ్ళు మైళ్ళు గిరిజన స్త్రీలు
ప్రయాసతో నడుస్తున్నారు.
భూమి పొరల్లో నీటి చుక్క లేక
నేల గుండె
ఎండిన తాటి బుర్రలా ఉంది.
ముళ్ళ పొదల్లో ఆమె పాదాలు నెత్తురు స్రవించాయి.

ఆ తల్లి తన బిడ్డ కోసం
రక్తం చెమటగా మార్చి చదివించింది.
ఆమెకు నడివయసులోనే
ముసలితనం రావడానికి
కారణం ఎవరు ?
దానికి మూలమైన వారే
ఆమెను ఇంటి మూలల్లోకి నెట్టారు.
పుట్టినోడు ఎండు కట్టె అవుతున్నాడు.
వారికి మనస్సు లేదు.
కొడుకులు పునాదులు మరిచిపోతున్నారు.
ఎత్తైన భవంతులు కట్టుకొని

కుక్కల్ని పెంచుకుంటున్నారు.
తల్లులకు అందులో చారెడు
జాగా లేదు!
కరుణ, ప్రేమ లేని
సుతులు, కోడళ్ళు
కృతజ్ఞతా శూన్యులు.
దేశంలో నదులు శుష్కించి పోతున్నాయి.
ఎండిన చేపలతో తీరం నిండిపోతుంది.
నీటి చరియలు ఇంకిపోతున్నాయి.
విత్తనం పురుడుకు చోటు లేదు.
పొదిగిట్లో శిశువు తన్యము అందక
నీటి చుక్క లేక ఆర్తితో...!?

అడవులు కుచించుకుపోతున్నాయి.
చిగురు మీద వేడి కిరణం కాటు.
తేనె తొట్టిలోని తేనె ఇగిరిపోతుంది.
కొండలు తరిగిపోతున్నాయి.
గ్రానైట్ దేశాంతరం వెళ్తుంది.
దేశాన్ని దోచిన వాళ్లంతా
జెండాలు పట్టుకు తిరుగుతున్నారు.
బ్యాంకులు లూటీ చేసిన
బడా చోరులు,
నల్ల డబ్బుతో ఓడల్లో
దేశాలు దాటించిన తాబేదారులు,
కొత్త అవతారాలెత్తారు.
దేశంలో నల్ల డబ్బు ఏరులై పారుతుంది.
మద్యం తాగి తాగి యువకులు
గుండె కాయకు రంధ్రాలు!?
మూడు పదులకే కాటికి పయనం.
యవ్వనంలో యువతులకు వైధవ్యం !
స్మశానాల భూములు
ఇవ్వలేని ప్రభువులు
బీరాలు పలుకుతున్నారు.
పగిలిన రాతి ముక్కలా వారి ముఖం.
నాయకులు కులాన్ని కించపరుస్తున్నారు.
కులం ఎప్పుడు పుట్టింది ?
ఎక్కడ పుట్టింది ?

కులానికి మనుషులు పుట్టరు కదా !
ఋషులందరూ కులాంతరులే !
సామాజిక పరిణామాన్ని అర్థం
చేసుకోలేని వాడు.
ఇప్పుడు దళితవాడల్లోని
మరియమ్మ పాదాలు తాకుతున్నారు !
ఓటేయమని బిక్షం అడుగుతున్నారు.
దేశం మూలాలు తెలియని వాళ్లు
దేశానికి పాలకులా ?
ఒకడు కల్తీ మద్యమే అమ్ముతానంటాడు!
నిజమే !
కష్టపడి చదువుతున్న
ఆ పిల్లాడి ఆశలు అడియాశలయ్యాయి!
ఉద్యోగాలన్నీ మార్కెట్లో అమ్ముకున్నారు.
గుండెల్లేని రాతి బొమ్మలు వీళ్లు!
ముఖ వర్చస్సులేని
అనృత భాషకులు.
సూర్యుడు వీరి మాటలకు మరీ మండుతున్నాడు!
ఆ కాలుతున్న క్వారీలో
పరీక్ష మానేసి
రాళ్లు కొడుతున్న
ఆ బుడ్డోడు ఏ కులంలో పుట్టాడు?
వాడి తండ్రి అర్థాంతరంగా
జీవితాన్ని ముగించడానికి ఎవరు బాధ్యులు?
ఆ పత్తి చేలో నడెండ లో
పత్తి తీస్తున్న ఆ సువార్త
కూతుర్ని వెంటబెట్టుకుని
నిప్పుల కుంపటి మీద నడిపిస్తుంది.
చంద్రబింబం వంటి ఆ పిల్ల ముఖం
మాడు చెక్కయ్యింది.
ఆ పిల్ల బుక్కులు అటకెక్కాయి.
ఆ నాయకుల పిల్లలు కోట్లకు పడగలెత్తారు.
ఏ.సీ. కారుల్లో తిరుగుతూ,
చేసిన నేరాలను తప్పించుకుంటున్నారు.
ఏ నేరం చేయని పిల్లలు
తల్లిని, తండ్రిని కోల్పోయి
అనాథలవుతున్నారు.
ఆఫిడెవిట్ ల్లో బంగారం, వెండి,
భూములు, నల్ల డబ్బు, తెల్ల డబ్బు
రాశులు రాశులుగా కనిపిస్తున్నాయి!
మా పిల్లలకు తినడానికి కడుపునిండా తిండి లేదు.
నేను అది ఇస్తా ఇది ఇస్తా అంటున్నారు.
ఎవరి సొమ్ము ఎవరికి ఇస్తున్నారు?
మీరు ఇస్తూ వెళ్తే
మీ ఆస్తులు ఎలా పెరుగుతున్నాయి?
మీకు నేరమే జీవితం.
మాకు నిజాయితీయే ఊపిరి.
అదిగో! అతడు పుట్టి
ముప్పైమూడు ఏళ్లు అయింది.
ప్రపంచమంతా ఆయన వైపు చూసేటట్టు
నిలువెత్తు చారిత్రక గుర్తుగా నిలబడ్డాడు.
ఎవరూ వేలెత్తి చూపలేని జీవిత శిల్పం అది.
ఈ దేశంలో పుట్టాడు.
ఈ దేశానికి కీర్తి తెచ్చాడు.
జ్ఞానం ఉంటే ప్రపంచమంతా
విస్తరింపవచ్చని నిరూపించాడు.
విద్య సోపానం మీద
అందనంత ఎత్తుకు ఎదిగాడు.
సంపద పంచేవాడే పాలకుడన్నాడు.
రాజనీతికి కిరీటం అయ్యాడు.
అటువైపు చూసే ధైర్యం ఉందా?!
చూడండి! ఆయన పాదాలకు మొక్కండి!

ఈ దేశ భవితవ్యానికి
దిక్సూచి అతడు.
అతడే అంబేద్కరుడు.
ఆ వైపు నడుద్దాం.

మాతృత్వం దేవుడిచ్చిన ఓ అమూల్య వరం !

సృష్టికి మూలం అమ్మ. కనిపించే, కదిలే దేవత తల్లి. త్యాగానికి పరా కాష్ఠ మాతృమూర్తి. మాతృత్వం స్త్రీలకు దేవుడిచ్చిన అమూల్యమైన వరం, ఓ మధుర జ్ఞాపకం, ఓ సున్నిత భావోద్వేగ అంశం. కుటుంబ సభ్యుల గుండె చప్పుడు అమ్మ. తల్లి పాత్రలో అత్యంత త్యాగం దాగి ఉంటుంది. సంతానలేమి స్థితిని ఏ స్త్రీ అయినా శాపంగా భావిస్తుంది. తల్లి కాలేని స్త్రీని సమాజం గొడ్రాలను గేలి చేస్తూ చులకన భావనలతో చూస్తుంది. అమ్మ అన్ని పాత్రల్లో ఇమిడి ఉన్నప్పటికీ అమ్మ పాత్రలో ఇమడడం ఇతరులకు అసాధ్యం. ప్రసవం పునర్జన్మ అని తెలిసినప్పటికీ ప్రతి మహిళ అమ్మ కావాలని పూజలు చేస్తుంది.

జాతీయ సురక్షిత మాతృత్వ దినం-2024 నినాదం:

వైద్యశాస్త్రం ఎంత ప్రగతి సాధించిన ప్రసవ సమయంలో అనేక మంది తల్లులు మరణించడం విచారకరం. మాతృత్వపై ప్రాధాన్యాన్ని గుర్తించిన "వైట్ రిబ్బన్ అలియాన్స్" సంస్థ చొరవతో భారత ప్రభుత్వం జాతిపిత మహాత్మాగాంధీ సతీమణి కస్తూర్బా గాంధి జన్మదినం సందర్భం గా 2003 నుంచి ప్రతి ఏట 11 ఏప్రిల్ రోజున "జాతీయ సురక్షిత మాతృత్వ దినోత్సవం" పాటించుట ఆనవాయితీగా మారింది. జాతీయ సురక్షిత మాతృత్వ దినం - 2025 నినాదంగా "రిమెయిన్ ఎట్ హోం ఎమిడ్ కరోనా వైరస్, ప్రొటెక్ట్ మదర్ అండ్ ఇన్ఫాంట్" అనబడే అంశాల తీసుకొని అవగాహన కల్పిస్తున్నారు.

మాతాశిశు ఆరోగ్య సంరక్షణ:

ప్రసవ వేళల్లో అత్యంత ప్రమాదకరమైన దేశాల్లో భారత దేశం ప్రధానమైంది. ప్రపంచవ్యాప్త ప్రసూతి సమయ మరణాల్లో 15 శాతం వరకు భారత్‌లోనే జరుగుతున్నాయని, 99 శాతం అభివృద్ధి చెందుతున్న దేశాల్లో జరుగుతున్నాయని, మన దేశంలో ప్రతి ఏట 44,000ల వరకు తల్లులు మరణిస్తున్నారని తెలుస్తున్నది. 1990 - 2015 మధ్య 44 శాతం వరకు ప్రసవ మరణాలు తగ్గినట్లుగా వివరాలు తెలుపుతున్నాయి. గ్రామీణ మహిళల్లో ప్రసవ మరణాల రేటు అధికంగా ఉండడం గమనించారు. నివారించదగిన కారణాలతో ప్రతి రోజు 830 మందు గర్భిణి స్త్రీలు మరణిస్తున్నట్లు గణాంకాలు తెలియజేస్తు న్నాయి. ప్రసవానికి ముందు, ప్రసూతి వేళ, ప్రసవానంతరం తల్లి, పిల్ల ఆరో గ్య పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యాన్ని ఇవ్వడం ప్రభుత్వ కనీస భాధ్యత.

ప్రసూతి మరణాల రేటు :

మన దేశంలో ప్రసూతి మరణాల నిష్పత్తి లక్షకు 130 (2014-16) నుంచి 97 (2018-20) వరకు తగ్గింది. 2016లో 33,800 తల్లులు ప్రసవ వేళ మరణించగా, 2020లో 25,200లకు తగ్గడం గమనించారు. విశ్వవ్యాప్తంగా ఈ నిష్పత్తిని 70 లోపు వరకు తగ్గించుటకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. గర్భిణి స్త్రీలతో ముడి పడి ఉన్న అనారోగ్యాల్లో అంటువ్యాధులు, గ్రూప్ బి స్ట్రెప్టో కోకస్ బ్యాక్టీరియా, హైపెరెమెసిస్ గ్రావిడారమ్, అధిక రక్తస్రావం లాంటివి అతి ముఖ్యమైనవి. గర్భిణి స్త్రీల సురక్షిత ప్రసవాలకు, ప్రసవ పూర్వ వైద్య నదుపాయాల కల్పన, ప్రసవ సమయాల్లో అర్హత కలిగిన వైద్యుల అందుబాటు, ఆసుపత్రి ప్రసవాలు, అత్యవసర ప్రసవ సంరక్షణ, ప్రసవానంతర సంరక్షణ, మాతృమూర్తులకు కనీస అవగాహన, తల్లుల త్యాగాలను గుర్తించడం లాంటివి మా తాశిశు ఆరోగ్యానికి దోహదపడతాయి.

నా ఉనికికి మూలం అమ్మ. తల్లి ప్రేమకు తత్సమానమైనది లేదు. అమ్మ త్యాగానికి నిర్వచనం లేదు. అమ్మ తనం అమృతానందమయం. మాతృత్వం దేవుడిచ్చిన అద్భుత అవకాశం. ప్రసవ దశలో మాతృ మూర్తులు, నవజాత శిశువుల ఆరోగ్యాలు దేశాభివృద్ధికి గీటు రాళ్లుగా మారాలి. మాతృమూర్తిని నిర్లక్ష్యం చేసిన సమాజం రాక్షస మూకతో సమానమని నమ్మాలి. మాతృత్వాన్ని, తల్లి త్యాగ నిరతిని నిత్యం మనసులో పూజించుకోవాలి. తల్లి తనానికి తలవంచి దండం పెట్టుకోవాలి.

(11 ఏప్రిల్ "జాతీయ సురక్షిత మాతృత్వ దినోత్సవం"సందర్భంగా)

-డా: బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

ధరూరు మండల పార్టీ అధ్యక్షులుగా శ్రీకాంత్ రెడ్డి

హైదరాబాద్, ఏప్రిల్ 10:ధరూరు మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుని గా ఇబ్బనూరు మాజీ సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డిని నిర్మించినట్టు వికారాబాద్ జిల్లా బీహార్ అధ్యక్షుడు డాక్టర్ ఆనంద్ తెలిపారు. బుధవారం నాడు జరిగిన మండల పార్టీ సమావేశంలో శ్రీకాంత్ రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు ఆయన పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి, పి ఎసీ ఎన్ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి, సీనియర్ నాయకులు, రాజేందర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, వెంకటయ్య, రాజు గుప్తా, చంద్రమౌళి, అంజయ్య, అంజయ్య, బాలు నాయక్ హఫీజ్ తదితరులు పాల్గొన్నారు.

ఓ ఉగాదీ! ఉత్తమ ఆశయాలనుద్దీపించు!

క్రోధినామ సంవత్సరమా!
క్రోధంతో మాత్రం రాబోకు!
అసలే రాజకీయ కక్షలతో
రాష్ట్రాలు అట్టుడికి పోతున్నాయి!
పెరిగిన ఉష్ణోగ్రతల సెగలతో
పేట్రేగిపోతున్నాయి!
పొడసూపుతున్న అవినీతుల
వడగాడ్పులతో బేజారైపోతున్నాయి!
దాహార్తిని తీర్చే
మేలైన ప్రాజెక్టులన్నీ
'మేడిగడ్డ'తో సహా
గాడితప్పి గందరగోళాన్ని సృష్టిస్తున్నాయి!
ప్రత్యర్థుల 'ఫోను ట్యాపింగు'లు
గత్యంతరం లేక చేతులెత్తేస్తున్నాయి!
ఊహలకందని పార్టీల 'జంపింగు'లు
ఊయల లూగుతున్నాయి!
నిక్కర్లు వేసుకొని నిక్కిన్న
'లిక్కర్ల' లీకులు కాస్తా
ఈ.డి.ల వాతపడుతున్నాయి!
మావి చివురులు మేసి
మధురంగా స్వరమెత్తాల్సిన కోయిలలు కూడా
లిక్కర్ చుక్కల్ని ఆస్వాదించాయేమో
చక్కర్లు కొడుతూ తూలుతున్నాయి!
అవకాశవాదంతో కాకిమూకలు కూడా
'కావు కావు'మంటూ
కావుమనే వినతి ప్రణతులతో
అధికార ఆశ్రయాల్లోకి
అదే పనిగా దూరుతున్నాయి!
చిగురించిన చెట్లకన్నీ
హరిత పత్రాలు కూడా
జ్వలిత పత్రాలై వేలాడుతున్నాయి!
"బ్యాలెట్" పత్రాల్లా పారాడుతున్నాయి!
అనేక వాగ్దానాల 'కిచిడీ'తో రూపం మారిన
ఉగాది పచ్చడి కూడా
ఉనికిని కోల్పోయి
అరుచిగా ఊగిసలాడుతోంది!
కావున క్రోధనామ సంవత్సరమా!
కాస్త బోధి వృక్ష సాకారమై
మాకు జ్ఞానోదయం కలిగించు!
వత్సరమంతా బుద్ధులమై
ప్రగతి కార్య ప్రసిద్ధులమై
జీవించేలా దీవించు!
ఉత్తమ ఆశయాలనుద్దీపించు!!